RNI NO. TELTEL/2021/81092 Published from Jagtial Email: prajamantalu@gmail.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి (Volume) : 3 పేజీలు - 8

సంచిక (Issue) : 221 వెల - రూ 5:00

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు prajamantalu.com

బుధవారం 14, డిసెంబర్ 2022

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

## పార్లమెంట్‌లో ఇండియా-చైనా జవాన్ల మధ్య కాల్పుల దుమారం

**చైనా ప్రయత్నాలను భారత సైన్యం తిప్పి కొట్టింది**

**చైనా, ఇండియా సైనికులు గాయపడ్డారు**

**పార్లమెంట్ వేదికగా రాజ్‌నాథ్ సింగ్ కీలక ప్రకటన**



న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు): మరోసారి భారత్-చైనా మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. అరుణాచల్ ప్రదేశ్ తవాంగ్ లోని యాంగ్జ సమీపంలో భారత్, చైనా సైనికులు ఘర్షణ పడ్డారు. ఈ ఇరుదేశాల సైనికులు ఘర్షణ

మిగతా... 2లో

## ఒక్క అంగుళం కూడా కబ్జా కాలేదు..!

- మోదీ పాలనలో ఒక్క ఇంచు భూమి కూడా పోదు
- కాంగ్రెస్ సంస్థకు చైనా నుంచి డబ్బులు!
- కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు



న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు): కాంగ్రెస్ పార్టీపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్రస్థాయిలో ఫైర్ అయ్యారు. దేశ భద్రతకు సంబంధించిన అంశాలపై కాంగ్రెస్ రాజకీయాలు చేయడం మానుకోవాలని అన్నారు.

మిగతా... 2లో

## అమెరికా భారతీయులకు వీసా కష్టాలు

**ఉద్యోగాలు కోల్పోతే రెండు నెలల్లో ఉద్యోగం సంపాదించాల్సిందే**




న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు): ఆర్థిక సంక్షోభం, ఉద్యోగాల కోత కారణంగా అమెరికాలో ఉన్న భారతీయుల అవస్థలు రెట్టింపయ్యాయి. హెచ్-1 బీ వీసా ఉన్న వాళ్లు ఉద్యోగాలు కోల్పోతే రెండు నెలల్లో ఉద్యోగం సంపాదించాల్సిందే. లేదంటే వాళ్ల వీసా స్టేటస్ మారుతుంది. హెచ్ -1 బీ వీసా టెంపరరీ విజిటర్ స్టేటస్‌కు మారిపోతుంది. అమెరికా చట్టాల ప్రకారం హెచ్-1 బీ వీసా కింద ఒక కంపెనీలో పని చేస్తున్నప్పుడు ఉద్యోగం కోల్పోతే

మిగతా... 2లో



## 450 కోట్ల రూపాయలతో తెలంగాణలో పెట్టుబడులు

- 450 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టనున్న డైపుక్
- సాధారణంగా ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్,డిసెంబర్13(ప్రజామంటలు): కరోనా తర్వాత తెలంగాణకు ముఖ్యంగా హైదరాబాద్ కు పెద్ద ఎత్తున పెట్టుబడులు రావడం సంతోషంగా వుందన్నారు మంత్రి కేటీఆర్. డైపుక్ తెలంగాణలో 450 కోట్ల రూపాయలతో పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చిందన్నారు. కరోనా తర్వాత అనేక మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెడుతున్నాయి. చైనాలో పెద్ద ఎత్తున మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్లు ఉన్నాయి అనేక దేశాలకు ఎగుమతులు చేస్తున్నారు. ఇండియాలో 28 రాష్ట్రాలు ఉన్నాయి. ఫెడరల్ స్ట్రక్చర్ ఉంటుంది. చైనా అలా కాదన్నారు. జపాన్ లో మ్యూజియం వెళ్ళినప్పుడు అక్కడ పెద్ద ఎత్తున యూనిఫాంలో ఉన్న పాఠశాల పిల్లలు కనిపించారు. అక్కడ ఉన్నవారిని అడిగాను.. కార్లు డిజైన్ చేస్తున్నారు కలర్స్‌తో అని చెప్పారు. అంటే అక్కడ పిల్లలు చిన్నతనం

మిగతా... 2లో



## కోవర్టులకు పదవులా?

- పార్టీలో కష్టపడిన వారికి పదవులు లేవు
- తెలంగాణ కాంగ్రెస్‌కు కోవర్టు రోగం పట్టుకుంది
- పీసీసీ కమిటీల ఎంపికలో అసలు ప్రాతిపదిక ఏమిటి?
- మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ తీవ్ర ఆరోపణలు

హైదరాబాద్,డిసెంబర్13(ప్రజామంటలు): తెలంగాణ కాంగ్రెస్‌లో జరిగిన పదవుల ఎంపికపై మాజీ డిప్యూటీ సీఎం దామోదర

మిగతా... 2లో




# బీఆర్ఎస్ జెండా పండగ

**నేడు పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్న ముఖ్యమంత్రి కేసీఆర్**

**ముహూర్తం మధ్యాహ్నం 12.37-12.47 గంటల మధ్య**

**నవ చండీయాగం తర్వాత పార్టీ జెండా ఆవిష్కరణ**

**హాజరు కానున్న పలు రాష్ట్రాల నేతలు, రైతు నాయకులు**

**యాగశాలను, పార్టీ కార్యాలయాన్ని పరిశీలించిన కేసీఆర్**



న్యూఢిల్లీ,డిసెంబర్13 (ప్రజామంటలు): దేశ రాజధానిలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) కార్యాలయాన్ని ప్రారంభించి సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాలకు శ్రీకారం చుట్టనున్నారు. ఢిల్లీలోని సర్దార్ పటేల్ మార్గ్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జాతీయ తాత్కాలిక కార్యాలయాన్ని కేసీఆర్ బుధవారం ప్రారంభించనున్నారు. ఉదయం నవచండీ యాగం నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 12.37 నుంచి 12.47 గంటల మధ్య కేసీఆర్ బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తారు. ఆ తర్వాత పార్టీ కార్యాల యాన్ని ప్రారంభిస్తారు. అనంతరం నేతలతో కలిసి తన ఛాంబర్‌లో చర్చిస్తారు. పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు తెలం గాణ నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు ఇతర ప్రజాప్రతినిధులు ఢిల్లీకి చేరుకున్నారు. పంజాబ్, హరియాణా, ఉత్తరప్రదేశ్, ఒడిసా, తమిళ నాడుకు చెందిన నేతలు, రైతు నాయకులు కూడా హాజరుకానున్నారు. మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కుటుంబ సభ్యులు పార్టీ ప్రాంరభోత్సంతోపాటు నవచండీ యాగంలో పాల్గొంటారు. గణపతి హోమంతోపాటు కొన్ని పూజలు నిర్వహించడంతో

మిగతా... 2లో



## ఘాట్ రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారా?

- కొండగట్టుకు రూ.100 కోట్లు ఎలా ఇస్తారు?
- కేసీఆర్ కుటుంబం ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరం
- ప్రభుత్వంపై బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం

కొండగట్టు,డిసెంబర్13(ప్రజామంటలు): కొండగట్టు బాధితులను ముఖ్యమంత్రి కేసీఆర్? ఆదుకుంటే ఆయన ఫ్లెక్సీలకు పాలభిషేకం చేస్తానని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నారు. మహాసంగ్రామ యాత్రలో భాగంగా జగి త్యాల జిల్లాలో పాదయాత్ర చేస్తోన్న బండి.. కొండగట్టు బాధితులను పరామ ర్శించారు. అనంతరం మాట్లాడిన ఆయన.. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. 'బాధితులను

మిగతా... 2లో



## రూ.2000 నోట్లను నిలిపివేయాలి

- రాజ్యసభలో బీజేపీ ఎంపీ సుశీల్ కుమార్ మోదీ డిమాండ్

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు): 2000 రూపాయల నోట్లను నేర కార్యకలాపాలు అక్రమ వ్యాపారంలో విస్తృతంగా ఉపయోగి స్తున్నారని, కాబట్టి ప్రభుత్వం దాని వినియోగాన్ని దశల వారీగా నిలిపివేయాలని బీజేపీ ఎంపీ

మిగతా... 2లో

## ఎస్సీ, ఎస్టీ సవరణ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

- రాజ్యసభలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ స్పష్టీకరణ
- రిజర్వేషన్ హక్కుల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని డిమాండ్



హైదరాబాద్,డిసెంబర్13 (ప్రజామంటలు): భారత రాష్ట్ర సమితి(బీఆర్ఎస్) ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ రాజ్యసభలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సవరణ బిల్లు 2022కు మద్దతు

మిగతా... 2లో

## శరతులు వర్తిస్తాయి!

**షర్మిల పాదయాత్రకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్**

**పాదయాత్రలకు అనుమతిని ఎలా నిరాకరిస్తారని ప్రశ్నించిన హైకోర్టు**

**తెలంగాణ ఏమైనా తాలిబాన్ రాజ్యమా? అని ప్రశ్న**




హైదరాబాద్,డిసెంబర్13(ప్రజామంటలు): వైఎస్ఆర్ టీపీ చీఫ్ వైఎస్ షర్మిల పాదయాత్రకు తెలంగాణ హైకోర్టు మంగళవారంనాడు అనుమతి ఇచ్చింది. గతంలో విధించిన షరతులు గుర్తుంచుకోవాలని సూచించింది. షర్మిల తరపున న్యాయవాది వరప్రసాద్ వాదనలు విన్న హైకోర్టు.. రాష్ట్రంలో షర్మిల చేపట్టిన ప్రజా ప్రస్థానం పాదయాత్రకు అనుమతి ఇచ్చింది. కోర్టు అనుమతి ఇచ్చిన తర్వాత కూడా పోలీసులు అనుమతి ఎలా నిరాకరిస్తారన్నారని హైకోర్టు ప్రశ్నించింది.

మిగతా... 2లో

## తమిళనాడులో వారసుడొచ్చాడు

**నేడు కేబినేట్‌లోకి ఉదయనిధికి చోటు**

చెన్నై,డిసెంబర్13(ప్రజామంటలు): తమిళనాడులో వారసత్వం కొనసాగుతోంది. కరుణానిధి తరవాత స్టాలిన్, ఇప్పుడు ఉదయనిధి రాజకీయాల్లో ఇక కీలకం కానున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తనయుడు ఉదయనిధి బుధవారం మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయ నున్నారు. ఈ విషయాన్ని రాజ్‌భవన్ వర్గాలు వెల్లడించాయి.



మిగతా... 2లో

## ప్రజానాడి




## బీఆర్ఎస్‌తో కొత్త చరిత్ర సృష్టిస్తాం

- చాలా రాష్ట్రాల నుంచి త్వరలో పార్టీలోకి చేరికలు
- బతుకమ్మను, మహిళలను బండి అవహేళన చేస్తున్నారు
- టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్,డిసెంబర్13(ప్రజామంటలు): "భారత్ రాష్ట్ర సమితి" ప్రకటనతో బీజేపీ బ్రెయిన్ డ్యామేజ్ అయిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. దేశంలో భారత్ రాష్ట్ర సమితితో కొత్త చరిత్ర సృష్టిస్తామన్న ఆమె.. రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని తెలిపారు. మీడియాతో ఇష్టాగోష్టిలో మాట్లాడిన కవిత.. బతుకమ్మను, మహిళలను బండి సంజయ్ అవహేళన చేస్తున్నారని ఆరోపించారు. దేశంలో భారత్ రాష్ట్ర సమితితో కొత్త చరిత్ర సృష్టిస్తామని



టీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. రానున్న రోజుల్లో చాలా రాష్ట్రాల నుంచి తమ పార్టీలోకి చేరికలు ఉంటాయని చెప్పారు. మీడియాతో ఇష్టాగోష్టిలో

మిగతా... 2లో

## ఐదేళ్లలో 10 కోట్ల లక్షల రుణాలు మాఫీ

- ఐదేళ్లలో 6.59 లక్షల కోట్ల రుణాలు రికవరీ
- రాజ్యసభలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడి

న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు): బ్యాంకులన్నీ కూడా బడా బాబులకు ఏటీఎం మాదిరిగా పని చేస్తున్నాయని చెప్పక తప్పదు. ఫార్మాలిటీ పేరుతో కొన్ని పత్రాలను తీసుకొని వేల కోట్ల రూపాయలను మంజూరు చేస్తున్నాయి. ఆ తర్వాత వీటిని మొండి బకాయిల పేరుతో రైటప్ చేస్తూ బడా బాబులను రుణాల నుంచి విముక్తి కనిపిస్తుండటం విమర్శలకు తావిస్తోంది. అయితే బ్యాంక్ అధికారుల కమిషన్ల పేరుతో పెద్ద మొత్తంలో బడాబాబుల నుంచి డబ్బులు తీసుకొని వారి నుంచి తిరిగి రుణాలు వసూలు చేయడం లేదనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇక తాజాగా గడిచిన ఐదేళ్లలో 10 లక్షల 9వేల 511 కోట్ల మేర మొండి బాకీలను బ్యాంకులు సాంకేతికంగా రద్దు చేసినట్లు రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి నిర్మలా




సీతారామన్ తెలియజేయడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. గతంలోనూ బ్యాంకులు పలుసార్లు లక్షల కోట్ల రుణాలను రైటప్ చేసి విజయ్ మల్యా లాంటి బడా బాబులకు ఊరట కల్పించాయి. నాలుగేళ్ల కాలంలో మొండి బకాయిలుగా ఉన్న రుణాలను బ్యాంకులు రైటప్ చేసినట్లు పేర్కొన్నారు.

మిగతా... 2లో

# ఒక్క అంగుళం కూడా కబ్జా కాలేదు..!

(మొదటి పేజీ తరువాయి)

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్ సెక్టార్ దగ్గర డిసెంబర్ 9,2022 భారత్- చైనా బలగాల మధ్య ఘర్షణ జరిగిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే.




ఈ అంశం ఇవాళ పార్లమెంట్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ క్రమంలోనే కేంద్రంలోని అధికార బీజేపీపై ప్రతిపక్షాలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నాయి. భారత్-చైనా సైనికుల మధ్య ఇటీవల చోటుచేసుకున్న ఘర్షణపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇవాళ లోక్‌సభలో ప్రకటన చేసి, వివరణ ఇచ్చారు. ఆ వెంటనే విపక్ష పార్టీల నేతలు లోక్‌సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీ పాలనలో భారతదేశంలో ఒక్క అంగుళం భూమిని కూడా కబ్జా కాలేదని స్పష్టం చేశారు. మోదీ ప్రభుత్వం ఉన్నంతకాలం ఏ ఒక్కరూ భారత్‌లో అంగుళం భూమిని కూడా ఆక్రమించలేదని అన్నారు. అసలు కాంగ్రెస్ నిరసనకు మరో కారణం ఉందని అమిత్ షా ఆరోపించారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్‌పై ఒక ప్రశ్న జాబితా చేయబడినప్పటీ నుంచి కాంగ్రెస్ ఎంపీలు ఉద్దేశపూర్వకంగా లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయాన్ని అంతరాయం కలిగించారని అన్నారు. రాజీవ్ గాంధీ ఫౌండేషన్ యొక్క ఎఫ్‌సిఆర్ఎ రద్దుపై ప్రశ్నను నివారించడానికి కాంగ్రెస్ పార్లమెంటులో సరిహద్దు సమస్యను లేవనెత్తిందని విమర్శించారు. " భారత్- చైనా బలగాల మధ్య ఘర్షణ అంశంపై రక్షణ మంత్రి (రాజ్‌నాథ్ సింగ్) ప్రకటన చేస్తారని చెప్పిన తర్వాత కూడా కాంగ్రెస్ దురదృష్టవశాత్తూ ప్రశ్నోత్తరాల సమయాన్ని అడ్డుకుంది. నేను ప్రశ్నోత్తరాల జాబితాను చూశాను. ప్రశ్న సంఖ్య 5ని చూసిన తర్వాత (కాంగ్రెస్) ఆందోళనను అర్థం చేసుకున్నాను. ఓ కాంగ్రెస్ సభ్యుడు ప్రశ్నించారు.. మేము సమాధానం సిద్ధంగా ఉంచాము.. అయినా సభకు అంతరాయం కలిగించారు. వారు అనుమతిస్తే, 2005-06, 2006-07 మధ్య కాలంలో సోనియాగాంధీ చైర్మన్ గా ఉన్న రాజీవ్ గాంధీ ఫౌండేషన్ చైనా రాయబార కార్యాలయం నుండి రూ.1.35 కోట్ల గ్రాంట్ పొందింది. ఇది ఖీజ=ూ ప్రకారం సరికాదని నేను పార్లమెంటులో సమాధానం ఇచ్చి ఉండేవాడిని. కాబట్టి నిబంధనల ప్రకారం, హోం మంత్రిత్వ శాఖ రెండు నెలల క్రితం ఆ ఫౌండేషన్ రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది"అని షా అన్నారు. చైనాపై కాంగ్రెస్ ద్వంద్వ వైఖరితో ఉందన్నారు. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూకు చైనాపై ఉన్న ప్రేమ వల్లనే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో భారత్‌కు శాశ్వత స్థానం దక్కకుండా పోయిందని అమిత్ షా అన్నారు. 1962లో చైనా వేల హెక్టార్ల భారత్ భూభాగాన్ని లాక్కుందని అన్నారు. తవాంగ్ సెక్టార్ ఘటనను ప్రస్తవిస్తూ.. భారత సైనికులు కొద్దిసేపటికే చైనా సైనికులను తరిమికొట్టారని, భారతదేశంలోని ఒక్క అంగుళం భూమి కూడా ఆక్రమించబడలేదన్నారు. డిసెంబర్ 8-9 మధ్య రాత్రి అరుణాచల్ ప్రదేశ్‌లో మన భారత ఆర్మీ దళాలు చూపిన పరాక్రమానికి నేను వందనం చేస్తున్నాను అని అమిత్ షా అన్నారు.

# 13 బ్యాంకులకు షాకిచ్చిన రిజర్వ్ బ్యాంక్

నియంత్రణ నిబంధనల ఉల్లంఘనపై చర్యలు

**న్యూఢిల్లీ,డిసెంబర్13(ప్రజామంటలు):** దేశంలోని 13 బ్యాంకులపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కీలక నిర్ణయం తీసుకుంది. ఈ బ్యాంకుల్లో మీకు కూడా ఖాతా ఉంటే అది కస్టమర్లను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకోండి. దేశంలో బ్యాంకింగ్ వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఆర్‌బీఐ పలు చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో దేశంలోని 13 సహకార బ్యాంకులపై ఆర్‌బీఐ జరిమానా విధించింది. అందులో ఏయే బ్యాంకుల పేర్లు చేర్చబడ్డాయో పూర్తి జాబితాను తనిఖీ చేయండి.



వివిధ నియంత్రణ నిబంధనలను ఉల్లంఘించినందున, ఈ బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఆర్‌బీఐ తెలిపింది. ఈ బ్యాంకులకు రూ.50 వేల నుంచి రూ.4 లక్షల వరకు జరిమానా విధించారు. శ్రీ కన్యకా నగరి సహకారి బ్యాంక్, చంద్రపూర్ (శ్రీ కన్యకా నగరి సహకారి బ్యాంక్, చంద్రపూర్)కి గరిష్ట జరిమానా విధించబడింది. ఈ బ్యాంకుపై ఆర్బీఐ 4 లక్షల జరిమానా విధించింది. ఇదే కాకుండా వైద్యనాథ్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ బీడ్‌పై కూడా ఆర్బీఐ రూ.2.50 లక్షల జరిమానా విధించింది. అలాగే వై అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్, సతారా, ఇండోర్ ప్రీమియర్ కో-ఆపరేటివ్ బ్యాంక్‌పై కూడా ఆర్‌బిఐ ఒక్కొక్కటి రూ.2 లక్షల జరిమానా విధించింది. అదే సమయంలో మేఘాలయలోని పటాన్ నాగ్రిక్ సహకారి బ్యాంక్, పటాన్, తురా అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్‌పై కూడా రూ. 1.50 లక్షల జరిమానా విధించబడింది. ఈ బ్యాంకులే కాకుండా, నాగ్రిక్ సహకరి బ్యాంక్ మర్యాడిట్, జగదల్పూర్, జిజౌ కమర్షియల్ కోఆపరేటివ్ బ్యాంక్ అమరావతి, తూర్పు, ఈశాన్య సరిహద్దు రైల్వే కో-ఆప్ బ్యాంక్ కోల్‌కతా, డిస్ట్రిక్ట్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్, ఛతర్పూర్, నాగ్రిక్ సహకారి బ్యాంక్ మర్యాడిట్, రాయ్‌ఘర్ జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ బిలాస్పూర్, జిల్లా సహకార సెంట్రల్ బ్యాంక్ మర్యాడిట్ షాడోల్‌లకు కూడా భారీగా జరిమానా విధించబడింది. రిజర్వ్ బ్యాంక్ ఈ బ్యాంకులన్నింటిపై చర్య తీసుకోవడానికి ప్రధాన కారణం వివిధ నియంత్రణ నిబంధనలు లేకపోవడమేనని, ఈ కారణంగా ఆ బ్యాంకులపై కఠిన చర్యలు తీసుకున్నట్లు ఆర్బీఐ తెలిపింది.అంతే కాకుండా కస్టమర్లతో జరిపే లావాదేవీలకు ఈ జరిమానాకు ఎలాంటి సంబంధం లేదని ఆర్బీఐ స్పష్టం చేసింది.

# షరతులు వర్తిస్తాయి!

(మొదటి పేజీ తరువాయి)

పాదయాత్రకు హైకోర్టు పర్మిషన్ ఇచ్చినా కూడా పోలీసులు అనుమతి ఇవ్వడం లేదని షర్మిల కోర్టులో లంచ్ మోషన్ పిటీషన్ వేశారు. ఈ పిటీషన్ ను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు విచారణ జరిపింది. మరోవైపు లోటస్ పాండ్ వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొంది. లోటస్ పాండ్ వద్ద భారీగా పోలీసులు మోహరించారు. షర్మిలను గేటు వద్దే అడ్డుకున్నారు. దీనితో షర్మిల పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో షర్మిలకు పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొంది. ఈ ఏడాది నవంబర్ 28న నర్సంపేటలో బీఆర్ఎస్ శ్రేణులు వైఎస్ షర్మిల బస్సును దగ్ధం చేశారు. వైఎస్ఆర్‌టీపీ వాహనాలను ధ్వంసం చేశారు. నవంబర్ 27న నర్సంపేటలో నిర్వహించిన సభలో స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిపై విమర్శలు చేశారు. విమర్శలకు షర్మిల క్షమాపణ చెప్పాలని అప్పటి బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన నిర్వహించాయి. దీంతో వైఎస్ఆర్‌టీపీ వాహనాలను ధ్వంసం చేశారు. అంతేకాదు షర్మిలను పోలీసులను అదుపులోకి తీసుకొని హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లోని షర్మిల నివాసంలో వదిలివెళ్లారు.

# పార్లమెంట్‌లో ఇండియా-చైనా జవాన్ల మధ్య కాల్పుల దుమారం

(మొదటి పేజీ తరువాయి)

గాయపడినట్లు తెలుస్తుంది. ఈ ఘర్షణలో 30 మంది భారత జవాన్లు గాయపడినట్లు పలు వార్తా పత్రికల్లో కథనాలు వచ్చాయి. వీరిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. ఈ ఘర్షణపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ఉన్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహన్, ఆర్మీ చీఫ్ జనరల్ మనోజ్ పాండే, నేవి చీఫ్ అడ్మిరల్ ఆర్ హరి కుమార్, ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి పాల్గొన్నారు. ఈ ఘటనపై రాజ్ నాథ్ సింగ్ పార్లమెంట్ వేదికగా ప్రకటన చేశారు. చైనా సైనికులు మనం భూభాగంలోకి వచ్చేందుకు చేసిన ప్రయత్నాలను భారత సైన్యం తిప్పి కొట్టిందని రాజ్ నాథ్ సింగ్ ప్రకటించారు. తవాంగ్ ఘటనలో చైనా, ఇండియాకు చెందిన సైనికులు గాయపడినట్టు రాజ్ నాథ్ తెలిపారు. అరుణాచల్ ప్రదేశ్ తవాంగ్ లోని =ూజ సమీపంలో డిసెంబర్ 9న చైనా పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ తన బలగాలను మోహరించింది. చైనా సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని భారత ఆర్మీ సిబ్బంది సూచించింది. దీనితో తదుపరి పురోగతి గట్టిగా నిరోధించారు. ఈ క్రమంలో ఇరు జవాన్లు కాల్పులు జరపగా పలువురు గాయపడ్డారు. ఈ కాల్పుల్లో 30 మంది భారత జవాన్ల కాళ్లు, చేతులకు తీవ్ర గాయాలైనట్లు తెలుస్తుంది. అయితే భారత సైన్యానికి రెట్టింపు చైనా సైనికులు గాయపడినట్లు తెలుస్తుంది. ఈ నేపథ్యంలో డిఫెన్స్ మినిస్టర్ రాజ్ నాథ్ సింగ్ అత్యవసర సమావేశం నిర్వహించారు. గాల్వాన్ లోయ ఘటన తర్వాత.. లద్దాఖ్‌లోని గాల్వాయ్ లోయలో కూడా రెండేళ్ల క్రితం భారత్-చైనా సైన్యానికి మధ్య కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఎవరు మరణించారని నివేదికలు లేనప్పటికీ పలువురు గాయాలపాలయ్యారు. అయితే ఆ సమయంలో భారత ఆర్మీ చైనా అధికారులతో ఫ్లాగ్ మీటింగ్ నిర్వహించారు. ఇక తాజాగా మరోసారి ఇండియా-చైనా జవాన్ల మధ్య కాల్పులు చోటు చేసుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. భారత్-చైనా జవాన్ల మధ్య చోటు చేసుకున్న ఘటనతో పార్లమెంట్‌లో దుమారం రేగింది. ఈ అంశంపై ఎందుకు చర్చించడం లేదని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. సరిహద్దుల వద్ద చోటు చేసుకున్న పరిణామాలపై కేంద్రం ఎందుకు వివరణ ఇవ్వడం లేదని, ప్రధాని మోదీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాజ్ నాథ్ సింగ్ కీలక ప్రకటన చేశారు.

# తమిళనాడులో వారసుడొచ్చాడు

(మొదటి పేజీ తరువాయి)

బుధవారం ఉదయం 9 గంటల 30 నిమిషాలకు ఉదయనిధి ప్రమాణస్వీకార కార్యక్రమం జరగనుంది. క్యాబినెట్ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉదయనిధికి మంత్రి పదవి లభించనుంది. డీఎంకే అధికారంలోకి వచ్చిన సంవత్సరం తర్వాత ముఖ్యమంత్రి స్టాలిన్ మంత్రివర్గ విస్తరణ చేయడం ఇదే తొలిసారి. 45 ఏళ్ల ఉదయనిధి స్టాలిన్..గతంలో తన తాత కరుణానిధికి చెందిన చేపాక్ తిరువల్లికేణి నియోజకవర్గం నుంచి తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు. ఉదయనిధి ప్రస్తుతం పార్టీ యువజన విభాగానికి నేతృత్వం వహిస్తున్నారు. ఆయనకు యువజన సంక్షేమ, క్రీడాశాఖ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని తెలుస్తోంది.

# ఘాట్ రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించారా?

**మొదటి పేజీ తరువాయి..**

పరామర్శించని సీఎం.. అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తాన నడం హాస్యాస్పదం' జగిత్యాల జిల్లా కొండగట్టు బాధితులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ముఖ్యమంత్రి కేసీఆర్?తో పాటు ఎమ్మెల్సీ కవితపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కొండగట్టు నుంచి పాదయాత్రను ప్రారంభించిన బండి.. ఘాట్ రోడ్డు వద్ద ప్రమాద స్థలాన్ని పరిశీలించారు. ఆ దుర్ఘటనలో చనిపోయిన వారి ఫ్లెక్సీలను పరిశీలించారు. ఆ దుర్ఘటన జరిగినప్పుడు ఎదుర్కొన్న ఇబ్బందులను బాధితులను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు ప్రమాదంలో 64 మంది చనిపోతే కనీసం పరామర్శించాలన్న విషయాన్ని నిర్లక్ష్యం చేయడం పట్ల బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చని పోయిన వారిని పరామర్శించని కేసీఆర్ కొండగట్టు అభివృద్ధికి రూ.100 కోట్లు ప్రకటిస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ కుటుంబం ప్రజా స్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు. "కొండగట్టు బాధితులను సీఎం ఆదుకుంటే పాలాభిషేకం చేస్తా.. కొండగట్టు ప్రమాద బాధితులకు ఇప్పటికీ ఆర్థిక సాయం అందలేదు.

మరణించిన వారి కుటుంబాలను కేసీఆర్ పరామర్శించలేదు. కొండగట్టు వద్దప్రమాద నివారణకు చర్యలు శూన్యం. గోడ నిర్మాణం మినహా ప్రమాద నివారణకు చర్యలు తీసుకోలేదని అన్నారు.

# కెసిఆర్ వల్లనే మహిళలకు అవకాశాలు: మేయర్

**నిజామాబాద్,డిసెంబర్13:** గత ప్రభుత్వాల్లో మహిళలకు తగిన అవకాశాలు లేవని, తెలంగాణ వచ్చిన తరవాతనే అవకాశాలు పెరిగాయని నిజామాబాద్ మేయర్ నీతుకిరణ్ అన్నారు.

మహిళలు ఆకాశంలో సగం ఉన్నా..గత ప్రభుత్వాల తీరుతో అవకాశాల్లో అట్టడుగున ఉండాల్సి వచ్చిందన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చాక 70 ఏండ్లలో సాధ్యం కానిది సీఎం కేసీఆర్ ఏడేండ్లలో సుసాధ్యం చేశారని అన్నారు. మహిళలకు దక్కిన అవకాశాల గురించి చర్చించే అవకాశం ఏర్పడిందన్నారు. మహిళలకు జరిగే అభివృద్ధి వివరించడం వంటి పనులు చేపడుతామన్నారు. రాష్ట్రంలో మహిళల కోసం జరుగుతున్న అభివృద్ధిని వివరిస్తామన్నారు.

# బీఆర్ఎస్‌తో కొత్త చరిత్ర సృష్టిస్తాం

**మొదటి పేజీ తరువాయి..**

ఆమె మాట్లాడారు. మహిళలను భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ అవహేళన చేస్తున్నారని కవిత ఆరోపించారు. సరైన సమయంలో భాజపాకు బుద్ధి చెబుతామన్నారు. బతుకమ్మను కూడా బండి సంజయ్ అవమానించారన్నారు. యాగాలు చేయడం కేసీఆర్‌కు కొత్త కాదు.. "భారత్ రాష్ట్ర సమితి ప్రకటనతో భాజపా బ్రెయిన్ డ్యామేజ్ అయింది. ప్రధాని మోదీ.. మమతా బెనర్జీని, బండి సంజయ్ నన్ను అవహేళన చేశారు. పశ్చిమ్‌బెంగాల్ ఎన్నికల్లో భాజపాకు ప్రజలు బుద్ధి చెప్పారు. తెలంగాణలోనూ ఆ పార్టీకి బుద్ధి చెప్తారు. యాగాలు చేయడం సీఎం కేసీఆర్‌కు కొత్త కాదు. భారాసకు దైవశక్తి అవసరం కాబట్టే యాగాలు చేస్తున్నాం. రానున్న రోజుల్లో మా పార్టీలోకి చాలా రాష్ట్రాల నుంచి చేరికలు ఉంటాయి. జాతీయ స్థాయిలో భాజపాకు భారాస ప్రత్యామ్నాయం కాబోతోంది. భాజపా వ్యతిరేక కూటములను ఏకం చేస్తాం. ఇతర రాష్ట్రాల్లో అక్కడి పరిస్థితులను బట్టి వ్యూహాలను ఖరారు చేస్తాం. అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా వెళ్లి ఓడిస్తా.. భాజపా రణనీతిలో దర్యాప్తు సంస్థలు భాగమని ప్రజలకు తెలుసు. ఆ విషయంలో భయపడేది లేదు. భారత్ జాగృతి ద్వారా దేశవ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతాం. రాష్ట్రంలో తెలంగాణ జాగృతి యథావిధిగా కొనసాగుతుంది. ఏపీలో ఎన్నికలకు సమయం ఉన్నందున ఇంకా అక్కడ మా వ్యూహాలు ఆలోచించలేదు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ ఎక్కడ పోటీ చేయమంటే అక్కడ పోటీ చేస్తా. భాజపా ఎంపీ ధర్మపురి అర్వింద్ ఎక్కడ పోటీ చేసినా అక్కడికి వెళ్లి ప్రచారం చేసి ఆయన్ను ఓడిస్తా" అని కవిత వ్యాఖ్యానించారు. నిన్న పార్లమెంటులో భాష విషయంలో నిర్మలాసీతారామన్ చేసిన వ్యాఖ్యలపై కవిత స్పందించారు. నిర్మలా సీతారామన్ వీక్ హిందీ గురించి కాకుండా.. వీక్ రూపి గురించి స్పందిస్తే మంచిదని సూచించారు.

# అమెరికా భారతీయులకు వీసా కష్టాలు

(మొదటి పేజీ తరువాయి)

మరో రెండు నెలల్లో మరో ఉద్యోగం వెతుక్కోవాల్సిందే. కరోనా ప్రభావం , అధికధరల ప్రభావం , వడ్డీరేట్ల పెంపు కారణంగా ఆర్థికమాంద్యంగా దిశగా అమెరికా పయనిస్తోంది. చాలా టెక్ కంపెనీలు ఉద్యోగులను తొల గిస్తున్నాయి. ఇప్పటివరకు లక్షా 50 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. గత నవంబర్ లోనే 51 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారు. టెక్ కంపెనీలు మాత్రమే కాకుండా ఇతర కంపెనీలు కూడా ఉద్యోగాలకు కోత పెడుతున్నాయి. హెచ్ -1 బీ వీసా ఉన్న వాళ్లు 60 రోజుల్లో ఉద్యోగాలు వెతుక్కోవాల్సిందే . లేదంటే వాళ్ల వీసా స్టేటస్ వెంటనే మారిపోతుంది. వాస్తవానికి చాలా కంపెనీలు ఎంతమంది ఉద్యోగులను తొలగించారో వివరాలు వెల్లడించడం లేదు. అంతేకాకుండా కొత్త ఉద్యోగాలపై ఆంక్షలు విధిస్తున్నాయి. దీంతో హెచ్ 1-బీ వీసా ఉండి ఉద్యోగాలు కోల్పోయిన భారతీయుల పరిస్థితి దారుణంగా తయారయ్యింది. ప్రస్తుత పరిస్థితుల్లో టెక్ కంపెనీల్లో ఉద్యోగాలు కోల్పోయిన వాళ్లకు రెండు నెలల్లో కొత్త ఉద్యోగాలు లభించడం చాలా కష్టమని విశ్లేషకులు చెబుతున్నారు. అమెరికాలో ప్రస్తుతం 5 లక్షల మందికి హెచ్1-బీ వీసాలు ఉన్నాయి. వాళ్లలో ఎక్కువమంది ఇండియా , చైనా నుంచి వచ్చిన వాళ్లే. కొత్తగా అమెరికా ప్రభుత్వం జారీ చేసే 85 వేల హెచ్ 1-బీ వీసాల కోసం ఐదు లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు.

# ఐదేళ్లలో 10 కోట్ల లక్షల రుణాలు మాఫీ

**మొదటి పేజీ తరువాయి..**

అయితే ఈ రుణాలను రైటాఫ్ చేసినప్పటికీ తిరిగి రికవరీ చేయనున్నట్లు ప్రకటించారు. గడిచిన ఐదేళ్లలో 1.32 లక్షల కోట్లు సహా మొత్తం 6.59 లక్షల కోట్ల రుణాలను బ్యాంకులు రికవరీ చేసినట్లు వెల్లడించారు. అయితే మొండి బకాయిలు రికవరీ కాకపోవడానికి బ్యాంకు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని నిర్ధారణ అయిందన్నారు. గత ఐదేళ్లలో 3వేల 312 మంది బ్యాంకు అధికారులను మొండి బకాయిలకు జవాబుదారీగా చేస్తూ చర్యలు తీసుకోవడం జరిగిందని నిర్మలా సీతారామన్ తెలిపారు. ఏది ఏమైనా బ్యాంకులు మాత్రం బడా బాబుల విషయంలో ఒకలా.. సామాన్యుల విషయంలో మరోలా వ్యవహరిస్తున్న బ్యాంకులకు 'జోహర్లు' అర్పించాల్సిందేనంటూ పలువురు కామెంట్స్ చేస్తున్నారు.

# 450 కోట్ల రూపాయలతో తెలంగాణలో పెట్టుబడులు

**మొదటి పేజీ తరువాయి..**

నుంచి ఆలోచన విధానాన్ని పెంచుతారు. జపాన్ అద్భుతమైన టెక్నాలజీని ఉపయోగించుకునే ముందుకు వెళ్తుందన్నారు. ప్రపంచం ఇవాళ చైనా కాకుండా ఇతర దేశాల్లో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ల ఏర్పాట్లకు చూస్తున్నారు. మన దగ్గర బాసర IIT విద్యార్థులకు అద్భుతమైన టాలెంట్ ఉంది. IITతో ఒప్పందం చేసుకోండి. తెలంగాణ ఇండస్ట్రియల్ ఫెడరేషన్ తెలంగాణ ప్రభుత్వం కలిసి రాష్ట్రంలోని అతి పెద్ద పారిశ్రామిక పార్క్ దండుమైలారంలో తీసుకొచ్చిందన్నారు మంత్రి కేటీఆర్.



పరిశ్రమల శాఖ మంత్రిగా నేను ఒకటి చెప్తున్నాను..ఎందుకు మన దగ్గరనుంచి వరల్డ్ స్థాయి ప్రొడక్ట్స్ రాలేకపోతున్నాయి. మనం జపాన్, కొరియా, చైనా గురించి ఎందుకు మాట్లాడుకోవాలి? మీ దగ్గర మంచి ఐడియా ఉంటే క్యాపిటల్ అనేది పెద్ద కష్టం కాదు. తెలంగాణ ప్రభుత్వం సపోర్ట్ చేస్తుందని మంత్రి కేటీఆర్ భరోసా ఇచ్చారు. వరల్డ్ స్థాయి ప్రొడక్ట్స్ తీసుకొచ్చేందుకు మన పారిశ్రామిక వేత్తలు ప్రయత్నం చేయాలన్నారు మంత్రి కేటీఆర్.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం కుదిరింది. హైదరాబాద్లోని చందనవల్లిలో తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది దైఫూకు కంపెనీ. దీని ద్వారా ఎనిమిది వందల మందికి పైగా ప్రత్యక్ష ఉపాధి కలగనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున దైఫూకు సంస్థను సాదరంగా ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు మంత్రి కేటీఆర్.

# బీఆర్ఎస్ జెండా పండగ

**మొదటి పేజీ తరువాయి..**

బీఆర్ఎస్ తాత్కాలిక కార్యాలయంలో పండగ వాతావరణం నెలకొంది.

**యాగశాల పరిశీలన..**

బీఆర్ఎస్ కార్యాలయాన్ని సీఎం కేసీఆర్ మంగళవారం మధ్యాహ్నం పరిశీలించారు. హోమం వివరాలను, కార్యాలయ ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత యాగశాలను చూసి వెళ్లారు. సీఎం వెంట మంత్రి ప్రశాంత్‌రెడ్డి, మనవడు హిమాన్షు కూడా ఉన్నారు. అంతకుముందు వసంత విహార్‌లో బీఆర్ఎస్ పార్టీ శాశ్వత భవన నిర్మాణం పనులను కేసీఆర్ పరిశీలించారు. మంత్రి ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. చిల్లరమల్లర రాజకీయాల కోసం కాకుండా ఒక అజెండాతో సీఎం కేసీఆర్ దేశ రాజకీయాల్లోకి వస్తున్నారన్నారు.

**నేడే నవచండీ హోమం**

బుధవారం ఉదయం 10.20 గంటలకు యాగశాలలో నవచండీ హోమం ప్రారంభమై మధ్యాహ్నం 12 గంటలకు ముగియనుంది. లోక కల్యాణం, సువర్ణమయ భారతదేశం అనే సంకల్పంతోనే ఈ హోమాన్ని నిర్వహిస్తున్నట్లు వ్యాసోజుల గోపీకృష్ణశర్మ తెలిపారు. ఈ హోమంలో సీఎం కేసీఆర్ దంపతులు పాల్గొంటారని చెప్పారు. మంగళవారం ఉదయం యాగశాలలో సంకల్పం, మహా గణపతి పూజ, యాగశాల సంస్కారం, పుణ్యాహవచనం, కలశ స్థాపనతోపాటు సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు దుర్గాదేవి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. పార్టీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎవరెవరు వస్తున్నారు? ఎన్ని వాహనాలు వస్తాయనే వివరాలను ఢిల్లీ పోలీసులు ఆరా తీశారు. బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఉన్న రోడ్డు ఎయిర్ పోర్టుకు వెళ్లడానికి ప్రధాన మార్గం. ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రధాని మోదీ కూడా ఇదే మార్గంలో పర్యటనలకు వెళుతుంటారు. ఈ నేపథ్యంలో పటిష్ఠ బందోస్తు ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని, ట్రాఫిక్‌కు ఇబ్బందులు తలెత్తకుండా ముందే వివరాలు సేకరించారు. అంతకుముందు వీఐపీలు ప్రయాణించే మార్గంలో ఫ్లెక్సీ బ్యానర్లు, పోస్టర్లకు అనుమతి లేద ంటూ పార్టీ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను పోలీసులు తొలగించారు.



# ఎస్సీ, ఎస్టీ సవరణ బిల్లుకు బీఆర్ఎస్ మద్దతు

**మొదటి పేజీ తరువాయి..**

తెలుపుతున్నట్లు చెప్పారు. కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ సర్కార్.. ఎస్టీలకు పది శాతం రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో గతంలోనే తీర్మానం చేసినట్లు లింగయ్య యాదవ్ వెల్లడించారు. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ హక్కుల్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీల ప్రయోజనాల కోసం సీఎం కేసీఆర్ ఎన్నో పథకాలను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. దళిత బంధు పథకం కింద దళిత కుటుంబాలకు తమ ప్రభుత్వం పది లక్షల ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలో 17 లక్షల దళిత కుటుంబాలకు ఆ పథకాన్ని అందజేయాలని తమ ప్రభుత్వం భావిస్తున్నట్లు చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 600 కుటుంబాలకు దళిత బంధు పథకం అమలు అవుతోందన్నారు. మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీటిని అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి తండాకు, దళితవాడకు నీళ్లు అందిస్తున్నట్లు వెల్లడించారు.ప్రతి ఎస్సీ, ఎస్టీలకు ఆసరా ఫించన్ల ఇస్తున్నట్లు చెప్పారు. ఆసరా ఫించన్ల ఎంతో ఉపయోగపడుతున్నట్లు తెలిపారు. తెలంగాణ సర్కార్ ప్రవేశపెట్టిన అన్నీ స్కీమ్‌లను కేంద్ర ప్రభుత్వం దేశ ప్రజల కోసం అమలు చేయాలని లింగయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

# కోవర్టులకు పదవులా?

**మొదటి పేజీ తరువాయి..**

రాజనర్సింహ తీవ్ర ఆరోపణలు చేశారు. గాంధీభవన్‌లో మీడియా సమావేశాన్ని కొందరు ముఖ్య నేతలు అడ్డుకొన్నారు. దీంతో మెదక్ జిల్లాలో కొంత మంది నేతలతో మీడియా సమావేశం పెట్టి తదుపరి కార్యచరణపై చర్చించారు. తెలంగాణ కాంగ్రెస్?కు కోవర్టు రోగం పట్టుకుందని ఆ పార్టీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ తీవ్ర ఆరోపణలు చేశారు. ఏఐసీసీ ప్రకటించిన పీసీసీ కమిటీల ఎంపికలో అసలు ప్రాతిపదిక ఏమిటో అర్థం కావడం లేదని వ్యాఖ్యానించారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో డీసీసీ అధ్యక్షులు నియామకం, ఇతర పదవుల ఎంపికపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై తాడోపేడో తేల్చుకోవాలని సోమవారమే ఆయన గాంధీభవన్?కు వెళ్లారు. అక్కడ విలేకరులతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ముఖ్యనేతలు నిలువరించారు. దీంతో ఉమ్మడి మెదక్ జిల్లా నేతలతో సమావేశమయ్యారు. తిరిగి ఇవాళ నేతలతో ప్రత్యేకంగా సమావేశమైన రాజనర్సింహ తదుపరి కార్యాచరణపై చర్చించారు. పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదని కోవర్టులకు పదవులు వచ్చాయని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే లేనంతగా ఇంతమంది ప్రధాన కార్య దర్శులు, ఉపాధ్యక్షులు అవసరమా? అని ప్రశ్నించారు. దీనిపై అధిష్ఠానం స్పందించి ప్రక్షాళన చేయకుంటే పార్టీ మనుగడే కష్టమని స్పష్టం చేశారు.

# రూ.2000 నోట్లను నిలిపివేయాలి

మొదటి పేజీ తరువాయి..

డిమాండ్ చేశారు. పింక్ కలర్ రూ.2000 నోట్లు మార్కెట్‌లో కనిపించడం చాలా అరుదుగా మారింది. ఏటీఎం నుంచి ఈ నోటు బయటకు రావడం లేదని, ఇక చెల్లుబాటు కాదనే ప్రచారం జరుగుతోందని అన్నారు. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నవంబర్ 8, 2016న నోట్ల రద్దును ప్రకటించింది. దీని కింద 500 మరియు 1,000 రూపాయల నోట్లను చట్టవిరుద్ధమని ప్రకటించి, చెలామణి నుండి తొలగించారు. కొన్ని రోజుల తర్వాత ప్రభుత్వం వాటి స్థానంలో రూ.500, రూ.2000 కొత్త నోట్లను విడుదల చేసింది. గత మూడేళు ్లగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) రూ.2000 నోట్ల ముద్రణను నిలిపివేసిందని, నకిలీ రూ.2000 నోట్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నాయని బీజేపీ ఎంపీ మోదీ పేర్కొన్నారు. ప్రజలు 2000 నోట్లను పెద్ద ఎత్తున నిల్వ చేసుకున్నారని సుశీల్ కుమార్ మోదీ అన్నారు.

# కాలానికనువుగా కొన్ని రాజ్యాంగ సవరణలు

**సామాజిక తత్వవేత్త బి. ఎస్. రాములు మనోగతం**

హైద్రాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు): కాలం మారుతున్నది. కాలానికనువుగా కొన్ని రాజ్యాంగ సవరణలు కేంద్రంలో రాష్ట్రాల్లో చేసుకోవాల్సి ఉన్నది. రోజు రోజుకు తేదీలు మారినట్టే వయసు కూడా మారుతుంది. ఉద్యోగం ఉన్నా లేకపోయినా పని ఉన్నా లేకపోయినా వయసు పెరుగుతూనే ఉంటుంది. రోజు రోజుకు తేదీలు మారినట్టే ప్రభుత్వం రోజు కొంచెం మారుతున్నది. కొంచెం కొంచెం మార్చుతుంటే, కొంచెం కొంచెం మారుతుంటే మార్పు తెలియదు. దీన్ని తత్వ శాస్త్రంలో ఎవల్యూషన్ అని, పరిణామాత్మక మార్పు అంటారు. అకస్మాత్తుగా మారితే మార్చితే గుణాత్మక మార్పు , రెవల్యూషన్ అంటారు. ప్రజల నుండి తిరుగుబాటు రెవల్యూషన్ రాకుండా కొంచెం కొంచెం అలవాటు చేస్తారు. రోజు కొంచెం ధర పెరుగుతుంటే నొప్పి తెలియదు. అందుకు వ్యతిరేకంగా ఉద్యమం చేయలేరు. కొద్దిగనే గదా పెరిగింది అని భరిస్తారు. అలా ఆరు రూపాయలున్న లీటరు పెట్రోలు 120 రూపాయలు అయింది. 60 రూపాయలున్న విమానం టికెట్ రూ.లు 6000 అయింది. 30 రూ. తులం బంగారం రూ. ౖ 60 వేలయింది. 500 రూ.లకు ఎకరం ఉన్న భూమి 5 కోట్లకు ఎకరం అయింది. 50 రూపాయలున్న ఉద్యోగుల జీతం లక్ష యాభయి వేలు అయింది. అంబేద్కర్ ప్రాబ్లం ఆఫ్ రూపీ పుణ్యాన 1947 దాక ఒక డాలర్ కు ఒక రూపాయి ఒక పౌండు కొనసాగింది. సాగిల పడుడు మొదలయ్యాక రూపాయి డాలర్ పౌండు సమానంగా ఉన్న ధర ఇపుడు , 80 రూపాయలకొక డాలర్ అయింది. ఇట్ల రూపాయి ధర రోజు రోజుకు దిగుతునే వున్నది. ఇట్ల రోజు రోజుకు వయసు పెరుగుతున్నట్టే పౌండు ధరలు, డాలర్ ధరలు ధరలు పెరుగుతూ ఉన్నాయి. ఇందుభిన్నంగా పేదవారి బతుకులా వయసు పెరుగుతున్న కొద్దీ రూపాయి ధర, పేదవారి వయసులా వయసుడుగి పోయి శక్తి తగ్గి పోతున్నది. వయసు పెరిగి వృక్షాలు మహా వృక్షాలైనై. కొందరు మొలకలతీరు మొదలై పెరిగి పెరిగి కాండాలు, కొమ్మలు శాఖలు పెరిగి ఎవరు పట్టరానంత పెరిగి పోతున్నారు. వాళ్ల వలెనే, వారి వల్లనే ధరల కాండాల చుట్టు కొలత పెరిగి పోతున్నాయి. రోజు రోజుకు వయసు పెరిగి పెరిగి మనుషులు చని పోతున్నారు. ధరలు పెరిగి పెరిగి ఎందుకో చనిపోవడం లేదు. పెరిగిన వారు వయసు పెరిగి చనిపోవడం సహజ క్రమం. కానీ ఆ వర్గంవారు, ఆ సామాజికవర్గాలవారు వయసుడిపోయి రాలి పోవడం లేదు. వయసు పెరిగి పెరిగి, ధరలు పెరిగి పెరిగి చనిపోక పోవడం అసహజ క్రమం. అది అసహజ స్వభావం. మరోవైపు దశాబ్దాలుగా పని చేసుకొని బతికే పేదల ఆదాయం పొట్టకూటికే చాలడం లేదు. మరోవైపు ప్రత్యక్ష పన్నులు, కార్పోరేట్ పన్నులు, జియస్టీ పన్నులు కట్టే టాక్సు పేయర్ల ఆదాయం, ఉద్యోగుల, వ్యాపారుల, పారిశ్రామిక వేత్తల కాంట్రాక్టర్ల ఆదాయం రోజు రోజుకు పెరుగుతున్నది. ఇది ప్రత్యక్షంగా పరోక్షంగా ప్రభుత్వాల నుండి పేద ప్రజల నుండి , కార్మికుల నుండి, మధ్య తరగతి ప్రజల నుండి పరోక్షపన్నుల నుండి, లాభాల పేరిట, బ్లాక్ మనీ పేరిట, బ్లాక్ మార్కెట్, ధరల పెరుగుదల పేరిట రోజు కొంచెం దోపిడీ చేసిన సొమ్ము నుండి , వసూలు చేస్తున్న పన్నులనుండి చెల్లిస్తున్నదే. ఏమంటే ప్రజలిపుడు ఆదాయంలో 50 శాతం పైగా ప్రభుత్వాలకు వ్యాపారులకు, కాంట్రాక్టర్ లకు పారిశ్రామిక వేత్తలకు, బ్లాక్ మార్కెట్ వారికి చెల్లించడం వల్లనే ఆయా వర్గాలు దశాబ్దాలుగా బలిసిపోతున్నారు. ప్రజలు నలిగి పోతున్నారు. రాజరికాల్లో పూర్వం పంటలో నాలుగోవంతు, ఆరోవంతు మాత్రమే పన్ను చెల్లించేవారు. రాజులు



చెరువులు కట్టించారు. రోడ్లు వేయించారు. తక్షశిల, నలంద, విక్రమ శిల, శ్రీ పర్వత విశ్వ విద్యాలయాలను నడిపించారు. ఉచిత భోజనం, ఉచిత వసతి కల్పించారు. ఇప్పుడింతింత పన్నులు వేసి ప్రజల సగం ఆదాయం గోళ్లూడగొట్టి పన్నుల రూపంలో వసూలు చేస్తూ కూడా .నీ బతుకు నువ్వు బతుకాలె! ప్రభుత్వం నీకెందుకు సాయం చెయ్యాలె? అని అంటున్నారు. కొందరు ప్రత్యక్ష టాక్స్ పేయర్స్ మా ఆదాయం మా కష్టార్జితం ! మా వద్ద ప్రభుత్వం వసూలు చేసి నీకు ఉచిత పథకాలు ఇవ్వాలా? అని అంటున్నారు. నీవు స్వయంగా కష్టపడి బతకాలె సంపాదించుకోవాలె. నీకు దేశం సేవ చేయడం కాదు , నీవే దేశానికి సేవ చేయాలె ! అని కొందరు టాక్సు పేయర్సు అంటున్నారు. టాక్స్ పేయర్స్ కు పారిశ్రామిక వేత్తలకు, కాంట్రాక్టర్లకు అంత ఆదాయం ఎక్కడినుండి వచ్చింది ? ప్రజలనుంచి వచ్చిందే అని వారు మరిచి పోతున్నారు. టాక్సు పేయర్సు చెప్పే మాటలు ఎలా ఇన్నాయంటే ఇవి 60 ఏండ్ల క్రితం ఆర్ ఎస్ ఎస్, జనసంఘ్ చెప్పిన మాటలను గుర్తు చేస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక కూడా వీరు తమ ఐడియాలజీ ని ఇలాగే కొనసాగిస్తూ వస్తున్నారు. వీరు వ్యాపారులకు కాంట్రాక్టర్లకు పారిశ్రామిక వేత్తలకు , బ్యాంకులకు, కంపెనీలకు, ఉత్పత్తి దారులకు , ఎగుమతి దిగుమతి దారులకు లక్షలకోట్లు ఉచితాలు సబ్సిడీలు, గ్రాంటులు, అప్పులు రౌండర్ మాఫీలు , ప్రభుత్వ సంస్థలను చవకగా అమ్మి అప్పగించడం , బొగ్గు గనులు అప్పగించడం ద్వారా లక్షలకోట్లు కొందరే బిలియనీర్లు కావడాన్ని మాత్రం పాలసీగా కొనసాగిస్తున్నారు. 50 శాతం దాకా వేసిన వన్నుల ఆదాయమంతా ఏమైపోతున్నది? అది తిరిగి ప్రజలకు మాత్రం పెట్ట కూడదంటున్నారు. అనేక దేశాల్లో అందరికి ఉచిత విద్య ఉచిత వైద్యం ఉంది. ఇండియాలో అది కూడా లేదు! మండల్ కమిషన్ నివేదికలో కోరినట్టు చట్ట సభల్లో, విద్యా ఉద్యోగ వ్యాపార పారిశ్రామిక రంగాల్లో 50 శాతం రిజర్వేషన్ల ద్వారావారి జనాభాకు ప్రాతినిధ్యం కల్పించడం ఈనాటి అవసరం. బీసీలకు, మహిళలకు అన్ని రంగాల్లో యాభయి శాతం ప్రాతిధ్యం కల్పించడం అవసరం. 10 శాతం ఈడబ్ల్యు యస్ కు రిజర్వేషన్లు ఎలాంటి సర్వేలు అధ్యయనాలు లేకుండానే కెటాయించారు. దానివల్ల బీసీల జనరల్ కోటా 10 శాతం తగ్గిపోయింది. క్రీమీలేయర్ పరిమితి ఏటా పెంచి 50 శాతం బీసీ రిజర్వేషన్లు పెంచడం అవసరం. మరో రకమైన ఆదాయాన్ని , ప్జలనుంచి తిరిగి ప్రజలకు ప్రభుత్వానికి సమకూర్చాల్సిన అసరం ఉంది. . దేవుడికిచ్చే సొమ్మంతా పూజారులకు , యాజమాన్యానికి ఇచ్చినట్టు భావిస్తున్నారు కొందరు. అట్లా భావిస్తే అది దేవున్ని చూపి వ్యాపారం చేయడం అవుతుంది. అది ప్రజల సొమ్ము . దేవుల్లనుచూసి దేవుల్ల మీద భక్తితో ఇచ్చిందే తప్ప. పూజారులకు యజమానులకు ఇచ్చింది కాదు. చాలా మంది బ్లాక్ మనీని వైట్ మనీగా చెలాయించడానికి కూడా భారీగా వేసేస్తున్నారు. ప్రజలిస్తున్న ఆ సొమ్ము ఇన్కం టాక్సు పరిధిలోకి జీ ఎస్టీ పరిధిలోకి రావాలి. రోడ్లను కాంట్రాక్టుకిచ్చి టోల్ గేటు వసూలు చేస్తున్నట్టుగానే . గుళ్లను దేవాదాయ శాఖ కింద లేని వాటిని, దేవాలయాల శాఖ కింద లేని రాష్ట్రాల్లో గుళ్ల ను బొగ్గు గనులిచ్చినట్టు ట, టోల్ గేట్ లిచ్చినట్టు కాంట్రాక్టు కివ్వాలి. గుళ్ల ఆదాయం ప్రజలిచ్చేదే గనుక 50 శాతం ఆదాయం పన్ను , జీఎస్టీ కిందకు తీసుకు రావాలి. గుళ్లను కార్పోరేట్ చట్టాల పరిధిలోకి తేవాలి. పూజారికి సరైన జీతం ఇవ్వడానికి సమగ్ర చట్టం రూపొందించాలి. పెద్ద ఆదాయం ఉన్న గుళ్ల ప్రధాన పూజారులకు ఒకరిద్దరికి ఐ ఏ ఎస్ అధికారుల స్థాయి జీత భత్యాలు ఏర్పాటు చేసి అందుకు నియామకాలకు అర్హతలు కూడా నిర్ణయించడం అవసరం. కులాల మమధ్య వ్యత్యాసాలు తొలగించడానికి కులాల మధ్య పెళ్లి ల్లు చేసుకునేవారికి ప్రత్యేక ప్రోత్సాహకాలుండాలి. కులాల సమానత్వం కోసం అన్ని కులాలు సమాన గౌరవం పొందడం కోసం కులం మార్చుకునే చట్టం ఆవశ్యకత రోజు రోజుకు పెరుగుతున్నది. కులం మార్చుకున్న వారికి కుల రిజర్వేషన్లు వర్తించవు. ఈ డబ్లూ ఎస్ రిజర్వేషన్లు వర్తిస్తాయి. అనే విధంగా చట్టం తేవడం అవసరం. అలాగే ఇద్దరు కన్నా మించి కనేవారికి ఎన్నికల్లో పోటీచేసా హక్కు , ఉద్యోగం చేసే హక్కు లేకుండా సవరణలు చేయడం , ప్రదాని ముఖ్యమంత్రి వంటి పదవుల్లో అమెరికా వలె ఎనిమిదేల్ల పరిమితి ఖిదిణచడం అవసరం. తద్వారా ప్రతి తరం ఎదగడానికి అవకాశం ఉంటుంది. బీసీ ఎస్సీ ఎస్టీలు సామాజికంగా వెనకబడి వున్నారుగనుక వారు ఎన్నికల్లో పోటీ చేయడానికి, ఓడినా, గెలిచినా తిరిగి పాత ఉద్యోగంలో చేరడానికి అవకాశం కల్పించడం అవసరం. అట్లే కోటి రీపాయులు ఆదాయం పన్ను కట్టే భారతీయులకు ఎన్నికల్లో పోటీ చేసే హక్కు ఇవ్వకుండా ఓటు హక్కు పౌరసత్వం కల్పించాలి. ఇలా కాలానుగుణంగా మార్పులు చేసుకోవడం అవసరం.

బి. ఎస్. రాములు,సామాజిక తత్వవేత్త
91 8331966987

---

మున్నూరుకాపు ప్రతిభా పురస్కారాలకు

## ధరఖాస్తుల ఆహ్వానం

**జగిత్యాల డిసెంబర్ 13 (ప్రజామంటలు):** మున్నూరుకాపు ప్రతిభా పురస్కారాలకు (2022) దరఖాస్తులను తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి మున్నూరు కాపు వసతి గృహం ట్రస్ట్ బోర్డ్ (హైదరాబాద్) ఆహ్వానిస్తున్నారని తెలంగాణ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ హరి అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం పటెండ్లవాడ లోని పుప్పాల నారాయణ, హరి నర్సయ్య పటేల్స్ స్మారక భవన్ లో ఆయన మాట్లాడారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా డిగ్రీ, పిజి, ఇంజినీరింగ్, మెడిసిన్, ఫార్మసి, ఎం.బి.ఏ, ఎం.సి.ఏ, ఎల్ ఎల్.బి, ఎల్ ఎల్.ఎం. తదితర కోర్సుల్లో మొదటి ప్రయత్నంలో 80 శాతం పైగా మార్కులు సాధించిన మున్నూరుకాపు విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



అందజేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈనెల 12 నుంచి 2023 జనవరి లోగా మార్కుల పట్టిక తో మెయిల్ :mkvgtrust @gmail.com ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 040-24658160,24657404 సంప్రదించవచ్చని మున్నూరు కాపు విద్యార్థుల సమాచారం కోసం హరి అశోక్ కుమార్ తెలిపారు.

---

ఎస్ఎఫ్ఐ ఆల్ ఇండియా బహిరంగ సభకు

## బయలుదేరిన జనగామ జిల్లా నాయకులు

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ఎస్.ఎఫ్.ఐ. జనగామ జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లాలోని వివిధ మండలాల నాయకులు ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే బహిరంగ సభకు జనగామ నుండి వెళ్తున్న వాహనాలను ఎస్.ఎఫ్.ఐ. జిల్లా




కార్యదర్శి ధర్మభిక్షం మంగళవారం జెండా ఊపి ప్రారంభిచారు. అనంతరం ధర్మభిక్షం మాట్లాడుతూ.... అఖిల భారత మహాసభలు తెలంగాణలోని ఉస్మానియా యూనివర్సిటీ గడ్డ టాగూర్ ఆడిటోరియంలో డిసెంబర్ 13 నుండి 16 వరకు జరుగుతున్నాయని అన్నారు. బహిరంగ సభకు వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. జనగామ జిల్లా నుండి 800 మంది కార్యకర్తలు హాజరవుతున్నారు అని అన్నారు. దేశంలోనే విద్యారంగ సమస్యల మీద రాజి లేని పోరాటాలు చేస్తూ, దేశంలో ప్రతి ఒక్క విద్యార్థికి సమాన విద్య అందించాలని, శాస్త్రీయ విద్యా విధానం కోసం అలుపెరుగని పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సందీప్ నాయకులు దొడ్డి సురేష్ యాకు అఖిల్ అర్జున్ పాల్గొన్నారు.

---

సౌత్ జోన్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకు

## హుజూరాబాద్ కబడ్డీ క్రీడాకారులు ఎంపిక

**హుజూరాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** సౌత్ జోన్ యూనివర్సిటీ కబడ్డీ పోటీలకి జెఎన్టియూఎచ్ యూనివర్సిటీ కి ప్రాతినిధ్యం వహించిన కె. గౌతమ్ రెడ్డి, బెంగురులో జరిగిన టోర్నీలో ప్రతిభ కనబరిచారు. అలాగే శాతవాహన యూనివర్సిటీ



మహిళ విభాగంలో వి. రమ్య ప్రభుత్వ ఉమెన్స్ డిగ్రీ కళాశాల కరీంనగర్ మరియు ఎన్. రష్మిత ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూరాబాద్, వీరిద్దరూ ఈ నెల 21 న చెన్నయ్ లో జరగబోయే సౌత్ జోన్ క్రీడల్లో శాతవాహన యూనివర్సిటీ కి ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు అలాగే ఈ మధ్య కాలంలో తమిళనాడు లో జరిగిన అగ్నిపత్ ఆర్మీ రిక్రూట్మెంట్ లో కూడా వీరు పాల్గొన్నట్లు వీరిలో సిర్సపల్లి గ్రామానికి చెందిన బొల్లి శ్వేత , ఈవెంట్స్ లో సెలక్ట్ కావడం జరిగింది. త్వరలో వ్రాత పరీక్ష కి సన్నద్ధం అవుతున్నట్లు హుజూరాబాద్ కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి స్థానిక కౌన్సిలర్ తళ్ళపల్లి శ్రీనివాస్ క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాములో సీనియర్ క్రీడాకారుల అధ్యక్షులు మోటం రవీందర్, పిఈటి సొల్లు సారయ్య, కోచ్ మమునూరి అంజయ్య, పంజల కుమార్, తల్లా దామోదర్ తదితరులున్నారు.



---

ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ

## సభ్యుడిగా పొన్నాల రమేష్

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రాంత రాష్ట్ర మహాసభలు జగిత్యాల పట్టణంలో ఘనంగా పూర్తి అయ్యాయి. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 31 జిల్లాలకు సంబంధించిన కార్యకర్తలు, విద్యార్థులు, మేధావులు అనేక విషయాలపై చర్చించి కొన్ని తీర్మాలను ప్రవేశపెట్టి వాటిపై నిర్వహించాల్సిన ఉద్యమ కార్యచరణను రూపొందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు జానారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ నూతన తెలంగాణ ప్రాంత కార్యవర్గాన్ని ప్రకటించారు. ఈ నూతన కార్యవర్గంలో జనగామ జిల్లాకు చెందిన పొన్నాల రమేష్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో పొన్నాల రమేష్ మాట్లాడుతూ.... తమపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా ఎన్నిక చేసిన విద్యార్థి పరిషత్ నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జనగామ జిల్లా కేంద్ర ఏబీవీపీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



---

## ధర్మం గురించి మాట్లాడే బండి

## ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారు..?

**బండి సంజయ్ వ్యాఖ్యలు అసంబద్ధం**

**జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**

**జగిత్యాల డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ధర్మం గురించి మాట్లాడే బండి సంజయ్ కేంద్ర ప్రభుత్వం ఆలయాలకు ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలని, సీఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధమని, ఎమ్మెల్సీ కవిత పులిబిడ్డ అని, కరీంనగర్-జగిత్యాల రహదారిపై ఎందుకు మాట్లాడటం లేదని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... ప్రజాసంగ్రామ యాత్రలో భాగంగా జగిత్యాల జిల్లాలో రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ సీఎం కేసిఆర్, ఎమ్మెల్సీ కవితలపై చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగిత్యాలలో బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర సభ ప్రజలకు వెలవెల బోయిందని, జగిత్యాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి ఎన్ని నిధులు తెచ్చారో ఎందుకు చెప్పలేదన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలంగాణ జాగృతి ద్వారా తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రపంచవ్యాప్తంగా తెలిసేలా చేశారన్నారు. గత ప్రభుత్వాలు బతుకమ్మ పండుగను పట్టించుకోలేదని, తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామాల్లో బతుకమ్మ ఘాట్లను నిర్మించి బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహిస్తున్నాము అన్నారు. నిత్యం వ్యక్తిగత ఆరోపణలు చేయడం తప్పా అభివృద్ధి గురించి మాట్లాడటం బిజెపి నాయకులకు తెలియదన్నారు. ఎమ్మెల్సీ కవిత పులి బిడ్డనే అని, సిబిఐ అధికారులు 7 గంటల పాటు విచారణ చేసిన సహకరించారన్నారు. టిడిపికి చెందిన రాజ్యసభ సభ్యులు సీఎం రమేష్, సుజనాచౌదరి పై కేసులు పెట్టిన తర్వాత వారు బిజెపిలో



చేరితే కేసుల గురించి పట్టించుకోవడం లేదని, బిజెపితో ఉంటే ఓ నీతి లేకుంటే అవినీతా అని ప్రశ్నించారు. బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చి ఏనిమిదేళ్లు అవుతున్న కరీంనగర్ జగిత్యాల రహదారి అభివృద్ధికి ఎందుకు నిధులు తీసుకరావడం లేదో సమాధానం చెప్పాలన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ, అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు గట్టు సతీష్, పట్టణ బిఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, బాల ముకుందం, యూత్ అధ్యక్షుడు కత్రోజు గిరి, తదితరులు పాల్గొన్నారు.

---

## సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులు

**కలెక్టర్ రవి గుగులోతు**

**జగిత్యాల డిసెంబర్ 13 (ప్రజామంటలు):** సీనియర్ సీటీజన్స్ సమాజ మార్గదర్శకులని కలెక్టర్ రవి గుగులోతు అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్,పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖల ప్రతినిధులు ఆ సంఘాల రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్ రవిని కలిసి సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలో ప్రభుత్వ కార్యకలాపాలు ప్రారంభించిన సందర్భంగా కలెక్టర్ ను సన్మానించి,మెమోంటో అందజేసి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయం, మెడికల్ కాలేజీ,మాతా శిశుకేంద్రం అనుబంధ ఆసుపత్రి ఏర్పాటు తదితర పలు అభివృద్ధి పనులతో కలెక్టర్ రవి పేరు జగిత్యాల జిల్లా చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని ప్రశంసించారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్. లత ను, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మకరంద్ ను కలిసి సమీకృత కలెక్టరేట్ ప్రారంభము సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆల్ సీనియర్ సీటీజన్స్, పెన్షనర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, సీనియర్ సీటీజన్స్ జిల్లా గౌరవ సలహాదారు జీ.ఆర్. దేశాయ్, సీనియర్ సీటీజన్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,



ఉపాధ్యక్షులు పి.సి. హన్మంత్ రెడ్డి, బొల్లం విజయ్, ఎం.డి.యాకూబ్, నాయకులు ప్రకాష్ రావు, మానాల కిషన్, దేవేందర్ రావు, ఉప్పుగళ్ల మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

---

రోడ్ల నిర్మాణ అభివృద్ధికి

## రూ. 5 కోట్ల 07 లక్షల నిధులు మంజూరు

**ఇబ్రహీంపట్నం డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని పలు గ్రామాల్లోని పంచాయతీరాజ్ రోడ్లను బిటి రోడ్ల నిర్మాణం కోసం రూ. 5 కోట్ల 07 లక్షల నిధులు మంజూరైనట్లు ఇబ్రహీంపట్నం ఎంపీపీ జాజాల భీమేశ్వరి మంగళవారం తెలిపారు.



ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నుండి కోమటి కొండాపూర్ లింకు రోడ్ మెటల్ రోడ్డు చేసేందుకు రూ.74 లక్షలు, ఫకీర్ కొండాపూర్ నుండి నడికూడ వరకు రినివల్ బిట్ రోడ్ ల నిర్మాణం కోసం రూ.71 లక్షలు, డబ్బా గ్రామం నుండి వర్ష కొండ వరకు రూ.1కోటి 48 లక్షలు, తిమ్మాపూర్ నుండి రాఘవపేట వరకు రూ.1 కోటి 09 లక్షలు, గోధుర్ నుండి ముత్యంపేట వరకు 1కోటి 05 లక్షలు, మొత్తం రూ. 5 కోట్ల 7 లక్షల రూపాయల మెటల్ , బీట్ రోడ్ల నిర్మాణానికి నిదులు మంజూరైనట్లు ఎంపీపీ జాజాల భీమేశ్వరి తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో రోడ్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

---

చిందు కులస్తులకు

## దళితబంధు అమలుచేయాలి

**తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి**

**జిల్లా అధ్యక్షులు మధు**

**జగిత్యాల, డిసెంబర్ 13 ( ప్రజామంటలు):** మాదిగ కులస్తుల సంరక్షణలో బతుకుతున్న ఎస్సి ఉపకులమైన చిందు మాదిగ కులస్తులకు దళితబంధు పతకంలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ చిందు హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు గడ్డం మధు కోరారు. మంగళవారం మధు మాట్లాడుతూ మాదిగ కులస్తుల పోషణ తో చిందు మాదిగల జీవితాలు నడుస్తున్నాయన్నారు.




స్వాతంత్ర్యానంతరం చిందు కులస్తులకు విద్యా, ఉద్యోగ, ఉపాధి పరంగా ఎలాంటి ప్రయోజనం లేదన్నారు. ఆనాటి ఉంచి యక్షగాన కళను ప్రదర్శిస్తూ జీవనం సాగిస్తున్నామని నేటి బంగారు తెలంగాణలోను పంచన బాతుకుమారడం లేదన్నారు. దళితుల ప్రయోజనానికై ప్రవేశపెట్టిన దళితబంధు పథకంలో చిందు మాదిగ కులస్తులకు తొలి ప్రాధాన్యత ఇచ్చి మా బతుకులను మార్చాలని జిల్లా అధ్యక్షులు గడ్డం మధు అధికారులను, ప్రజాప్రతినిధులను కోరారు. ఆయన వెంట రాష్ట్ర చైర్మన్ గడ్డం అంజయ్య, గడ్డం శంకర్ ఉన్నారు.

# చైనా ఎప్పటికీ పక్కలో బల్లెమే!

చైనా ఎప్పటికీ నమ్మదగిన దేశంకాదు. చైనా సరిహద్దుల్లో నమ్మకంగా ఉండాల్సిన అవసరం ఎప్పుడూ రాదు. ఇతరదేశాల సరిహద్దులను ఆక్రమించుకోవడంలో అది ఎప్పుడూ కన్నేసిఉంటుంది. బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని మించి చైనా దూకుడుగా ప్రవర్తిస్తోంది. భారత సరి హద్దుల్లో ఎల్లవేళలా ఉద్రిక్తతలు సృష్టించడం అలవాటు చేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా అరుణాచల్ ప్రదేశ్ తూర్పుకొండల్లో నెత్తురు చిందించింది. భారత్ చైనా సరిహద్దుల్లో మరో గాల్వాన్ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. తాజా ఘటన తో తవాంగ్ సెక్టార్ రణక్షేత్రంగా మారింది. ఒక్కరో ఇద్దరో కాదు వందలాది మంది సైనికులు కలబడ్డారు. ఎక్కడైతే ఆయుధాలు నిషేధమో అక్కడే మరోసారి ఆయుధ ప్రయోగం చేసింది చైనా.. అయితే యుద్ధ రక్కసి డ్రాగన్ కుట్రలను ధీటుగా ఎదుర్కొన్నాయి భారత సైనిక సింహాలు. భారత్ చైనా సరిహద్దుల్లో మంచుకొండల్లో వేడి నెత్తురు పారింది. డిసెంబర్ 9న ఒకసారి డ్రాగన్ భారత సైన్యాన్ని రెచ్చగొట్టేయత్నం చేసింది. మరోసారి డిసెంబర్ 11న అదే తీరున డ్రాగన్ విఫలయత్నం చేసింది. భారత సైన్యాన్ని ఉసిగొల్పి.. దాడులకు పాల్పడింది. భారత్-చైనా సరి హద్దుల్లో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు దేశాల సైనికుల మధ్య ఈ నెల 9న జరిగిన ఘర్షణలో మన సైనికులు గాయపడ్డారని భారత సైన్యం ధ్రువీకరించింది. అటు చైనా సైన్యంలో భారీ సంఖ్యలో క్షతగాత్రులైనట్టు తెలుస్తోంది. దీని తరువాత రెండు వైపుల నుంచి ఫ్లాగ్ మీటింగ్ జరిగిందని.. ఆ తర్వాత చైనా దళాలు వెనక్కి తగ్గాయని పేర్కొంది. భారత్ చైనాల మధ్య సరిహద్దు సమరంలో.. ఏక్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉద్రిక్తత నెలకొంది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ సహా ఆయా పార్టీల నేతలు దీనిపై పార్లమెంట్లో చర్చకు పట్టుబట్టాయి. ప్రభుత్వం చైనాకు కఠినంగా సమాధానం చెప్పాలని డిమాండ్ దేశవ్యాప్తంగా వస్తోంది. భారత్-చైనా సరిహద్దు సమస్యను మోదీ ప్రభుత్వం అణిచివేస్తోందని, దీని కారణంగానే బీజింగ్ ధైర్యంగా వ్యవహరిస్తోందని ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. తవాంగ్ ఘటన గురించి ప్రభుత్వం పార్లమెంటుకు వివరించాలని కోరారు. ఇకపోతే జవాన్ల త్యాగాలను కీర్తిస్తూ అరవింద్ కేజ్రీవాల్ ట్విట్ చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 2020 జూన్‌లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. చైనా సైనికుల దుశ్చర్యకు దాదాపు 20 మందికి పైగా సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా భారీగానే ప్రాణ నష్టం వాటిల్లింది. ఈ భీకర ఘర్షణ తర్వాత భారతదేశం చైనాల మధ్య సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. అయితే తాజా ఘటనలు కూడా రెచ్చగొట్టేలా ఉన్నాయి. చైనా ఎప్పటికీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉంటుంది. సైనికంగా బాగా బలంగా ఉన్న చైనా అడపాదడపా ఇలాంటి హెచ్చరికలు చేస్తోంది. అయితే భారత్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. చర్చలతో లాభం




లేదని భారత్ గుర్తించాలి. సరిహద్దుల్లో గట్టి సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఇటీవలే చైనా యుద్ధం 60 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆ యుద్ధం గురించి దేశం ఎప్పుడూ మరవరాదు. ఆనాటి జ్వాలలు ఇప్పటికీ పూర్తిగా సమసిపోలేదని తాజా ఘటనలు పదేపదే రుజువుచేస్తూనే ఉన్నాయి. అప్పటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. యుద్ధచరిత్రను సమీక్షించుకోవడం అవసరమే. తప్పులు దిద్దుకుని కొత్త అధ్యాయం ఆరంభించటం అవసరం. రెండు దేశాల మధ్య పొడవైన సరిహద్దు వుంది. దాన్ని స్పష్టంగా గుర్తించ లేదు. నేటికీ నిర్వచించ లేదు. 1959- 62 మధ్య కాలంలో వివాదాస్పదమైన ప్రాంతాలలో ఒకటిగా వున్న పశ్చిమ సెక్టార్‌లోని గాల్వన్ లోయ వద్ద, నాలుగు దశాబ్దాల సాపేక్ష ప్రశాంతత తరువాత, 2020లో మళ్ళీ హింస చెలరేగింది. అంటే ఇన్ని సంవత్సరాల ప్రశాంత సమయంలో కూడా సరిహద్దులు నిర్ణయించు కోలేక పోయాము. తూర్పు సెక్టార్‌లో బ్రిటిష్ ఇండియా -టిబెట్‌ల మధ్య మెక్ మహోన్ గీసిన రేఖను, సిమ్లా కన్వెన్షన్‌ను చైనా ఎన్నడూ గుర్తించ లేదు. 1954లో నెహ్రూ ప్రభుత్వం చైనాతో 'టిబెట్ వాణిజ్య ఒప్పందం'పై సంతకం చేసింది. సరిహద్దు సమస్యను లేవనెత్తడానికి భారత దేశానికి ఇది ఒక అవకాశం, కానీ భారత్ ఆ ప్రస్తావన చేయలేదు. అప్పటికే మెక్ మహోన్ రేఖను భారత అంతర్జాతీయ సరిహద్దుగా బహిరంగంగా ప్రకటించామన్నది నెహ్రూ వైఖరి. దాన్ని చైనా ఏనాడూ ఒప్పుకోలేదు. కనుక సరిహద్దుల గురించి చర్చించడం ఎప్పటికైనా మంచిది. టిబెట్ చైనాలో అంతర్భాగం అని ప్రకటించిన తరవాత దానిని గుర్తించడం ద్వారా భారత్ పొరపాటు చేసింది. సరిహద్దు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవటానికి, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో చైనా ఏనాడూ చొరవ చూపడం లేదు. దాడులతో దారికి తెచ్చుకోవాలన్న ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. నెహ్రూ విదేశాంగ విధానం కూడా దెబ్బతీసింది. అక్సాయ్ చిన్ అని పిలువబడే 15,000 చదరపు మైళ్ళ ప్రాంతం నిర్వాసిత ప్రాంతం, అక్కడ ఒక్క గడ్డిపరక కూడా పెరగదు, వాస్తవానికి ఆ పర్వత ప్రాంతంలోకి భారతదేశానికి ప్రవేశం లేదని నెహ్రూ పలుమార్లు అంతకు ముందు పేర్కొన్నారు. దీనిని స్వాధీనం చేసుకునే అవకాశం కానరావడంలేదు. నెహ్రూ అహంభావం వల్ల, చైనాపై వున్న తప్పుడు అంచనాల వల్ల జరిగిందని వారు చెబుతున్నారు. కానీ అప్పటి అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలు, సోవియట్-చైనా విభేదాల నేపథ్యంలో సోవియట్, ఇండియా పాలకులపై చూపిన ప్రభావాల పాత్రను కూడా పరిగణించాలి. ఈ క్రమంలోనే ప్రాంతీయ ఆధిపత్య శక్తిగా ఎదగాలనే తాపత్రయంతో చైనా దుందుడుకు విధానాలను అనుసరిస్తున్నది. దేశంలో రాజకీయపార్టీలు కూడా చైనాతో సమస్య పరిష్కారం కంటే తమ రాజకీయ ప్రయోజనమే ముఖ్యం అని భావిస్తున్నాయి. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా వాస్తవాల ఆధారంగా కాకుండా భావోద్వేగాలతోను ఆడుకోవడం సరికాదు. ఇది రాజకీయ విజ్ఞతతో, శాంతికాంక్షతో తీర్చుకోవాల్సిన సమస్య. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య, రాజకీయ ప్రాబల్యాలలో అసమానతలు ఇరువురి మధ్య వున్న దురభిప్రాయాలు మరింతగా పెరిగేలా కూడా చూడరాదు.

సంబంధాలు సానుకూల పంథాకు తిరిగి రావాలంటే, అవి పరస్పర సున్నితత్త్వం, పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలపై ఆధారపడి ఉండాలని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా భారత సంబంధాలు రెండు ఇరుగు పొరుగు దేశాల సంబంధాలను మించి సమకాలీన అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన అంశం అని గుర్తించి, ఇరు దేశాలు స్నేహపూర్వకంగా మెలగవలసిన అవసరం కూడా వుంది. అలాగని చైనాను నమ్మడానికి లేదు. చైనా ఎప్పటికీ పక్కలో బల్లెంగానే చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నిరంతర కృషి

విశ్వనాథుడికి శిల్పకళ మీద మక్కువ ఎక్కువ.అతను కొన్ని దేవతా విగ్రహాలను,ప్రసిద్ధ కవుల విగ్రహాలను చెక్కాడు.వాటిని చూపడానికి పక్క ఊరి కళాకారుడు గోపాలుని పిలిచాడు. గోపాలుడు విగ్రహాలను నిశితంగా



పరిశీలించి "బాగానే ఉన్నాయి" అని క్లుప్తంగా చెప్పాడు.

శిల్పాలను గోపాలుడు ఎక్కువగా పొగడడమో, విమర్శించడమో చేయకపోయే సరికి విశ్వనాథుడు మనసులోనే నొచ్చుకున్నాడు.

ఐదు రోజుల తరువాత గోపాలుడు విశ్వనాథుని వద్దకు వచ్చి," విశ్వనాథా ఆళ్ళగడ్డ నగరంలో అమరుడనే శిల్పి ఉన్నాడు. అతని శిల్పాలను చూద్దాం శిల్ప కళపై మనకు మరింత అవగాహన కలుగుతుంది" చెప్పాడు గోపాలుడు.

శిల్పకళమీద ఉన్న ఆసక్తితో విశ్వనాథుడు అమరుడిశిల్పాలను పరిశీలించాలని గోపాలుడితో ఆళ్ళగడ్డకు వెళ్ళాడు.

అమరుడు చెక్కిన శిల్పాలు అత్యద్భుతంగా ఉన్నాయి! వాటిలో జీవకళ, శిల్పాల శరీరాకృతిలో సహజత్వం ఉట్టి పడుతున్నాయి.

గోపాలుడు ఆ శిల్పాలను చూసాక విశ్వనాథుడితో," చూసావా విశ్వనాథా శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోంది.ప్రతిశిల్పం అత్యద్భుతంగా ఉంది" అని అమరుడి శిల్పాలను పొగిడాడు.

శిల్పాలలోని ఆకర్షణ గోపాలుణ్ణి ఆ విధంగా ప్రభావితం చేసి,శిల్పాలను పొగిడేటట్లు చేసిందని విశ్వనాథుడు గ్రహించాడు.

ఇంటికి వెళ్ళి తన శిల్పాలను పరిశీలించి అమరుడి శిల్పాలతో పోల్చుకున్నాడు. నిజమే తన శిల్పాలలో శరీర ఆకృతిలో,శిల్పాల కళ్ళలో ఏదో లోపం కనబడసాగింది.

అమరుడి దగ్గరకు వెళ్ళి శిల్పకళలో మరిన్ని మెళకువలు తెలుసుకోవాలని విశ్వనాథుడు నిశ్చయించుకుని రెండోరోజే అమరుడి వద్దకు వెళ్ళి తనకు శిల్ప కళలో మరిన్ని మెళకువలు నేర్పమని కోరాడు.

అమరుడు విశ్వనాథుడికి చిరునవ్వుతో ఈవిధంగా చెప్పాడు, "విశ్వనాథా శిల్పకళే కాదు ఏవిద్యలోనైనా మనం నిరంతరం కృషి చేస్తే కళ లేక విద్య లో మరింత నిష్ణాతులం అవుతాము,ఇతరుల కళను పరిశీలించాలి,ఇతిహాసాలు,పురాణాలు,శిల్ప శాస్త్రాలు క్షుణ్ణంగా చదవాలి, ఎవరైనా సరే నాకు విద్య పరిపూర్ణంగా వచ్చు అని అనుకోకూడదు, నిరంతరం మనం కృషి చేసే విద్యార్థులుగా ఉన్నప్పుడే ఉత్తమంగా రాణించగలము. ఎప్పటికప్పుడు కళను మెరుగు పరచుకోగలం" అని వివరించాడు.

"మీరు చెప్పిన విషయాలు నాకు ఎంతో స్ఫూర్తి ఇచ్చాయి ఈరోజు నుండే మీరు చెప్పిన దిశగా కృషి చేస్తాను" అని చెప్పి నమస్కరించి వెళ్ళాడు.

ఈ సారి పూర్తి శ్రద్ధతో ఒక అత్యద్భుతమైన శిల్పాన్ని తయారు చేసి దానిని చూపించడానికి శిల్పి గోపాలుడిని ఆహ్వానించాడు.

ఈసారి గోపాలుడు విశ్వనాథుని శిల్పాన్ని ఎంతో పొగిడాడు.అతని ప్రగతిని కూడా పొగిడాడు.ఆ విధంగా విశ్వనాథుడు శిల్పకళలో మరింత కృషిచేస్తూ అద్భుత శిల్పాలను సృష్టించ సాగాడు.

మనంకూడా మన చదువులో నిరంతరం కృషిచేస్తూ తెలివైన వారినుండి మంచి విషయాలు గ్రహించి మన విద్యను వృద్ధి చేసుకొని ప్రగతి సాధించాలి.

-కంచనపల్లి వేంకట కృష్ణారావు
93486 11445

# మహా మహోపాధ్యాయ వెంకటరత్నం పంతులు

## డిసెంబర్ 14...కొక్కొండ వెంకటరత్నం పంతులు వర్ధంతి

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 - డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యాయులు, సంగీతజ్ఞులు. గ్రాంధికమే మాట్లాడేవారు. "మహా మహో పాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత వహించారు. "ఆంధ్రభాషా జాన్‌సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవ యుగ ప్రవర్తక త్రయం (చిన్నయ సూరి, వెంకట రత్నము, వీరేశ లింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు.

ఇరవై రెండు సంవత్సరాలు మద్రాసు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళా శాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడిపారు. చెన్నైలో ఆంధ్రులచే నడుపబడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర



భాషలో వక్తృత్వం, ఉప న్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు. శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్ష గానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నర కాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించబడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాంధ్రానువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది.

ఆయన 1843 మార్చి 24న నర సింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మిం చారు. తండ్రి 1845లో మరణించగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటి వద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది. 15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు.

1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణిం చింది. 1863లో సర్వే పార్టీ మూసి వేసిన తరువాత 1866లో చెన్న పట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమా జం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు.

1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాదకీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్థ ప్రదా యిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగు లోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సలేటర్ లెఫ్టనెన్టు కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమాచారమ"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రా యాలను కారణాలు ఉదాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు. ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సలేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పత్రముగా ఉంది. ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషా సంజీవనికి పోటీ పత్రికగా ఉండేది. 1871లో కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేక వర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్య వర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభిం చారు. ఆవిధంగా కొక్కొండ, కందు కూరిల మధ్య వ్యంగ్య వాదోప వాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసి డెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషా వర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహా మహోపా ధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు. ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజ మండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావే శాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావి స్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# వినాశకరంగా నూతన విద్యా విధానాలు

**ఉద్దేశ్యపూర్వకంగానే విద్యా రంగం నిర్వీర్యం**

**దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న అన్నిరంగాలు**

**దేశ ప్రయోజనాలకు భిన్నంగా బీజేపీ ప్రభుత్వం**

**త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్**

**ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహా సభలకు హాజరు**


**హైదరాబాద్,డిసెంబర్13:** హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహా సభల సందర్భంగా పీపుల్స్ ప్లాజా వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరయ్యారు. బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి వీపి. సాను, మయుక్ బిశ్వాస్, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్. ఎల్. మూర్తి, నాగరాజుతో పాటు.. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మానిక్ సర్కార్ మాట్లాడుతూ.. దేశంలో క్లిష్టమైన పరిస్థితుల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయని, విద్యారంగం నుంచి మొదలు అన్ని రంగాలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయన్నారు. దేశ ప్రయోజనాలకు భిన్నంగా అర్ఎస్ఎస్ చేతుల్లోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పథకం ప్రకారం ధ్వంసం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. పేదలకు విద్యను దూరం చేసి.. కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని, ఆర్ఎస్ఎస్, బీజేపీ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం స్వార్థం, విభజన తత్వాన్ని పెంపొందిస్తుందని ఆయన ఆరోపించారు. నూతన విద్యా విధానం వినాశకరమైందని, విశ్వ విద్యాలయాల్లోకి అర్ఎస్ఎస్ శక్తులు ప్రవేశించి విద్యార్థి సంఘాల నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. నూతన విద్యా విధానంపైన సమావేశాల్లో సమగ్రంగా చర్చించాలని, స్వాతంత్ర పోరాట




చరిత్రను కేంద్రంలోని బీజేపీ సర్కారు వక్రీకరిస్తుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానంకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని, దేశంలో నిరుద్యోగ సమస్య భయంకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నరేంద్ర మోదీ ఎన్నికలకు ముందే చెప్పారని, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చి ఆరేళ్ల పూర్తి అయ్యిందని, 12 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కనీసం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేదని, ఉద్యోగాల భర్తీ విధానాన్నే నరేంద్ర మోదీ ప్రభుత్వం మార్చేసిందన్నారు. దేశాన్ని కాపాడే సైనికులను కూడా అగ్నిపత్ పేరుతో తాత్కాలికంగా తీసుకుంటానంటుందని, విద్యా రంగమే కాదు.. వ్యవసాయ రంగం సంక్షోభం ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. సబ్సిడీలు, కనీస మద్దతు ధరలు లేకుండా పోయాయన్న మానిక్ సర్కార్.. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రజల జీవన స్థితగతులే వారిని పోరాటానికి పురిగొలుపుతున్నాయని, హిందూ, ముస్లిం అంటూ మతాల మధ్య చిచ్చు పెట్టి పాలిస్తున్నారన్నారు. కేంద్రం రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, లౌకిక శక్తులు దేశాన్ని కాపాడేందకు ముందుకు రావాలన్నారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేదుకు శంఖారావాన్ని పూరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# తెలంగాణ లక్ష్యంగా పావులు కదులుతున్న బిజెపి

టార్గెట్ తెలంగాణతో బిజెపి పావుతు కదుపుతోంది.బిజెపి తెలంగాణపై ప్రధానంగా దృష్టి సారించిందన్న విషయం ఇప్పుడు అర్థం అవుతోంది. గుజరాత్ ఫలితాల తరవాత ఇప్పుడు మరింత దూకుడు ప్రద్శించే అవకాశం ఉంది. ఈ ప్రయత్నంలో బిజెపి ఎంతవరకు సఫలీకృత



మవుతందన్నది ఎన్నికల్లో మాత్రమే తెలియగలదు. కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేయకుండా తెలంగాణకే పరిమితం చేయాలన్న సంకల్పం గట్టిగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఐటీ దాడులు, సిబిఐ విచారణ ఊపందుకున్నాయి. కవిత విషయంలో సిబిఐ దూకుడుతో కెసిఆర్ ప్రతిష్ట దిగాజర్చాలన్న కుట్ర ఉందని బిఆర్ఎస్ నేతలు వాదిస్తున్నారు. కవిత నిప్పు అంటూ వాదిస్తున్నారు. కెసిఆర్‌ను దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే ఇదంతా చేస్తున్నారని అన్నారు. మరోవైపు బిజెపి భారత రాష్ట్ర సమితి అంటూ హడావిడి చేస్తున్న కేసీఆర్‌ను ఇంటికి పంపడం పైనే వారు దృష్టి కేంద్రీకరించారని అర్థం అవుతోంది. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్న మోడీ ద్వయం రాజకీయంగా కెసిఆర్‌ను దెబ్బతీసే పనిలో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు షర్మిలకు అండగా నిలవడం కూడా ఇందులో భాగంగా చూడాలి. తెలంగాణలో ప్రస్తుతం దళితులు టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నారు. వివిధ పథకాలతో కెసిఆర్ అన్ని వర్గాలను దగ్గర చేసుకుంటున్నారు. దళితబంధు ద్వారా ఆ వర్గం విశ్వాసం చూరగొనడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. రెండు రాష్ట్రాలూ కలసిపోవాలనుకుంటున్నామని సజ్జల చేసిన ప్రకటనపై రాష్ట్ర బీజేపీ నేతలు స్పందించలేదు. ఈ అంశాన్ని పెద్దది చేయడం ద్వారా తెలంగాణ సెంటిమెంటును రగిలించే అవకాశాన్ని కేసీఆర్‌కు ఇవ్వకూడదని కమలదళం భావిస్తోంది. తెలంగాణలో జెండా పాతాలన్న విషయమై బీజేపీ పెద్దలు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోదలుచుకోలేదు. ఈ క్రమంలో షర్మిలను అరెస్టు చేయడంపై సాక్షాత్తూ ప్రధానమంత్రి స్పందించారు. ఇలాంటి అరెస్టులు దేశంలో సర్వసాధారణం. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం అమరావతికి భూములు ఇచ్చిన మహిళా రైతులను వేధించినా పట్టించుకోని ప్రధానమంత్రి షర్మిల విషయంలో మాత్రం ప్రత్యేకంగా స్పందించారంటే ఆయనకు తెలంగాణ ఎంత ముఖ్యమో స్పష్టమవుతోంది.

# చైనా పేరు చెబితేనే ప్రధాని మోదీ భయపడుతున్నారు

**ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శలు**

**హైదరాబాద్,డిసెంబర్13:** గల్వాన్ ఘర్షణలు జరిగిన 30 నెలల తరువాత ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ప్రస్తుతం ఈ ఘర్షణలపై పొలిటికల్ వివాదం రాజుకుంటోంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. డిసెంబర్ 6న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తలెత్తితే.. డిసెంబర్ 9న కేంద్ర రక్షణశాఖ మంత్రి ప్రకటన చేయడాన్ని తప్పుపడుతున్నాయి విపక్షాలు.

రాజకీయ నాయకత్వాన్ని ప్రదర్శించడంతో ప్రధాని నరేంద్రమోదీ విఫలం అవుతున్నారని..ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు. డిసెంబర్ 6న ఘర్షణ జరిగితే.. డిసెంబర్ 9న ప్రకటన చేశారని.. మీడియా రిపోర్ట్ చేయకపోతే మీరు దీనిపై మాట్లాడేవారు కాదని మండిపడ్డారు. అన్ని పార్టీలను ఘర్షణ జరిగిన ప్రదేశానికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. చైనా పేరు చెబితేనే ప్రధాని భయపడుతున్నారని.. చైనా గురించి మాట్లాడేందుకు ఆయన ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఈ ఘటనపై స్పందించారు. పొరుగు దేశాలతో భారత్ సత్సంబంధాలు కొనసాగించలేవకపోవడం విచారకరం అని అన్నారు. పాకిస్తాన్ తో మా సంబంధాలు బాగా లేవని.. కానీ చైనాతో కూడా మనకు మంచి సంబంధాలు లేవని అన్నారు.

# చైనా ఎప్పటికీ పక్కలో బల్లెమే!

చైనా ఎప్పటికీ నమ్మదగిన దేశంకాదు. చైనా సరిహద్దుల్లో నమ్మకంగా ఉండాల్సిన అవసరం ఎప్పుడూ రాదు. ఇతరదేశాల సరిహద్దులను ఆక్రమించుకోవడంలో అది ఎప్పుడూ కన్నేసుకుంటుంది. బ్రిటిష్ సామ్రాజ్య వాదాన్ని మించి చైనా దూకుడుగా ప్రవర్తిస్తోంది. భారత సరి హద్దుల్లో ఎల్లవేళలా ఉద్రిక్తతలు సృష్టించడం అలవాటు చేసుకుంది. ఈ క్రమంలోనే తాజాగా అరుణాచల్ ప్రదేశ్ తూర్పుకొండల్లో నెత్తురు చిందించింది. భారత్ చైనా సరిహద్దుల్లో మరో గాల్వాన్ ఘటన ఇరు దేశాల మధ్య ఉద్రిక్తత చోటుచేసుకుంది. తాజా ఘటన తో తవాంగ్ సెక్టార్ రణక్షేత్రంగా మారింది. ఒక్కరో ఇద్దరో కాదు వందలాది మంది సైనికులు కలబడ్డారు. ఎక్కడైతే ఆయుధాలు నిషేధమో అక్కడే మరోసారి ఆయుధ ప్రయోగం చేసింది చైనా.. అయితే యుద్ధ రక్కసి డ్రాగన్ కుట్రలను ధీటుగా ఎదుర్కొన్నాయి భారత సైనిక సింహాలు. భారత్ చైనా సరిహద్దుల్లో మంచుకొండల్లో వేడి నెత్తురు పారింది. డిసెంబర్ 9న ఒకసారి డ్రాగన్ భారత సైన్యాన్ని రెచ్చగొట్టేయత్నం చేసింది. మరోసారి డిసెంబర్ 11న అదే తీరున డ్రాగన్ విఫలయత్నం చేసింది. భారత సైన్యాన్ని ఉసిగొల్పి.. దాడులకు పాల్పడింది. భారత్-చైనా సరి హద్దుల్లో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. రెండు దేశాల సైనికుల మధ్య ఈ నెల 9న జరిగిన ఘర్షణలో మన సైనికులు గాయ పడ్డారని భారత సైన్యం ధ్రువీకరించింది. అటు చైనా సైన్యంలో భారీ సంఖ్యలో క్షతగాత్రులైనట్టు తెలుస్తోంది. దీని తరువాత రెండు వైపుల నుంచి ఫ్లాగ్ మీటింగ్ జరిగిందని.. ఆ తర్వాత చైనా దళాలు వెనక్కి తగ్గాయని పేర్కొంది. భారత్ చైనాల మధ్య సరిహద్దు సమరంలో.. ఏక్షణంలో ఏం జరుగుతుందోనన్న ఉద్రిక్తత నెలకొంది.

అరుణాచల్ ప్రదేశ్‌లోని తవాంగ్‌లో భారత్, చైనా సైనికుల మధ్య జరిగిన ఘర్షణతో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ సహా ఆయా పార్టీల నేతలు దీనిపై పార్లమెంట్లో చర్చకు పట్టుబట్టాయి. ప్రభుత్వం చైనాకు కఠినంగా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశాయి. భారత్-చైనా సరిహద్దు సమస్యను మోదీ ప్రభుత్వం అణిచివేస్తోందని, దీని కారణంగానే బీజింగ్ ధైర్యంగా వ్యవహరిస్తోందని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపించింది. తవాంగ్ ఘటన గురించి ప్రభుత్వం పార్లమెంటుకు వివరించాలని కోరారు. ఇకపోతే జవాన్ల త్యాగాలను కీర్తిస్తూ అరవింద్ కేజ్రీవాల్ ట్వీట్ చేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. 2020 జూన్‌లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. చైనా సైనికుల దుశ్చర్యకు దాదాపు 20 మందికి పైగా సైనికులు వీరమరణం పొందారు. చైనా వైపు కూడా భారీగానే ప్రాణ నష్టం వాటిల్లింది. ఈ భీకర ఘర్షణ తర్వాత భారతదేశం చైనాల మధ్య సంబంధాలు గణనీయంగా దెబ్బతిన్నాయి. అయితే తాజా ఘటనలు కూడా రెచ్చగొట్టేలా ఉన్నాయి. చైనా ఎప్పటికీ ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతూనే ఉంటుంది. సైనికంగా బాగా బలంగా ఉన్న చైనా అడపా దడపా ఇలాంటి హెచ్చరికలు చేస్తోంది. అయితే భారత్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. చర్చలతో లాభం



లేదని భారత్ గుర్తించాలి. సరిహద్దుల్లో గట్టి సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఇటీవలే చైనా యుద్ధం 60 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఆ యుద్ధం గురించి దేశం ఎప్పుడూ మరవ రాదు. ఆనాటి జ్వాలలు ఇప్పటికీ పూర్తిగా సమసిపోలేదని తాజా ఘటనలు పదేపదే రుజువుచేస్తూనే ఉన్నాయి. అప్పటి సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదు. యుద్ధచరిత్రను సమీక్షించుకోవడం అవసరమే. తప్పులు దిద్దుకుని కొత్త అధ్యాయం ఆరంభించటం అవసరం. రెండు దేశాల మధ్య పొడవైన సరిహద్దు వుంది. దాన్ని స్పష్టంగా గుర్తించ లేదు. నేటికీ నిర్వచించ లేదు. 1959- 62 మధ్య కాలంలో వివాదాస్పదమైన ప్రాంతాలలో ఒకటిగా వున్న పశ్చిమ సెక్టార్‌లోని గాల్వన్ లోయ వద్ద, నాలుగు దశాబ్దాల సాపేక్ష ప్రశాంతత తరువాత, 2020లో మళ్ళీ హింస చెలరేగింది. అంటే ఇన్ని సంవత్సరాల ప్రశాంత సమయంలో కూడా సరిహద్దులు నిర్ణయించు కోలేక పోయాము. తూర్పు సెక్టార్‌లో బ్రిటిష్ ఇండియా -టిబెట్‌ల మధ్య మెక్ మహోన్ గీసిన రేఖను, సిమ్లా కన్వెన్షన్‌ను చైనా ఎన్నడూ గుర్తించ లేదు. 1954లో నెహ్రూ ప్రభుత్వం చైనాతో 'టిబెట్ వాణిజ్య ఒప్పందం'పై సంతకం చేసింది. సరిహద్దు సమస్యను లేవనెత్తడానికి భారత దేశానికి ఇది ఒక అవకాశం, కానీ భారత్ ఆ ప్రస్తావన చేయలేదు. అప్పటికే మెక్ మహోన్ రేఖను భారత అంతర్జాతీయ సరిహద్దుగా బహిరంగంగా ప్రకటించామన్నది నెహ్రూ వైఖరి. దాన్ని చైనా ఏనాడూ ఒప్పుకోలేదు. కనుక సరిహద్దుల గురించి చర్చిం చడం ఎప్పటికైనా మంచిది. టిబెట్ చైనాలో అంతర్భాగం అని ప్రకటించిన తరవాత దానిని గుర్తించడం ద్వారా భారత్ పొరపాటు చేసింది. సరిహద్దు సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవ టానికి, ఇచ్చి పుచ్చుకునే ధోరణితో చైనా ఏనాడూ చొరవ చూపడం లేదు. దాడులతో దారికి తెచ్చుకోవాలన్న ప్రయత్నాలు కనిపిస్తున్నాయి. నెహ్రూ విదేశాంగ విధానం కూడా దెబ్బతీసింది. అక్సాయ్ చిన్ అని పిలువబడే 15,000 చదరపు మైళ్ళ ప్రాంతం నిర్వాసిత ప్రాంతం, అక్కడ ఒక్క గడ్డిపరక కూడా పెరగదు, వాస్తవానికి ఆ పర్వత ప్రాంతంలోకి భారతదేశానికి ప్రవేశం లేదని నెహ్రూ పలుమార్లు అంతకు ముందు పేర్కొన్నారు. దీనిని స్వాధీనం చేసుకునే అవకాశం కానరావడంలేదు. నెహ్రూ అహంభావం వల్ల, చైనాపై వున్న తప్పుడు అంచనాల వల్ల జరిగిందని వారు చెబుతున్నారు. కానీ అప్పటి అమెరికా ప్రభుత్వ అభిప్రాయాలు, సోవియట్-చైనా విభేదాల నేపథ్యంలో సోవియట్, ఇండియా పాలకులపై చూపిన ప్రభావాల పాత్రను కూడా పరిగణించాలి. ఈ క్రమంలోనే ప్రాంతీయ ఆధిపత్య శక్తిగా ఎదగాలనే తాపత్రయంతో చైనా దుందుడుకు విధానాలను అనుసరిస్తున్నది. దేశంలో రాజకీయపార్టీలు కూడా చైనాతో సమస్య పరిష్కారం కంటే తమ రాజకీయ ప్రయోజనమే ముఖ్యం అని భావిస్తున్నాయి. ఇన్ని సంవత్సరాల తరువాత కూడా వాస్తవాల ఆధారంగా కాకుండా భావోద్వేగాలతోను ఆడుకోవడం సరికాదు. ఇది రాజకీయ విజ్ఞతతో, శాంతికాంక్షతో తీర్చుకోవాల్సిన సమస్య. ఇరు దేశాల మధ్య పెరుగుతున్న ఆర్థిక, వాణిజ్య, రాజకీయ ప్రాబల్యాలలో అసమానతలు ఇరువురి మధ్య వున్న దురభిప్రాయాలు మరింతగా పెరిగేలా కూడా చూడరాదు.

సంబంధాలు సానుకూల పంథాకు తిరిగి రావాలంటే, అవి పరస్పర సున్నితత్వం, పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనాలపై ఆధారపడి ఉండాలని విదేశాంగ మంత్రి జై శంకర్ అన్నారు. చైనా భారత సంబంధాలు రెండు ఇరుగు పొరుగు దేశాల సంబంధాలను మించి సమకాలీన అంతర్జాతీయ వ్యవహారాలను ప్రభావితం చేసే ఒక ముఖ్యమైన అంశం అని గుర్తించి, ఇరు దేశాలు స్నేహ పూర్వకంగా మెలగవలసిన అవసరం కూడా వుంది. అలాగని చైనాను నమ్మడానికి లేదు. చైనా ఎప్పటికీ పక్కలో బల్లెంగానే చూడాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, "నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్

## నిరంతర కృషి

విశ్వనాథుడికి శిల్పకళ మీద మక్కువ ఎక్కువ.అతను కొన్ని దేవతా విగ్రహాలను,ప్రసిద్ధ కవుల విగ్రహాలను చెక్కాడు.వాటిని చూపడానికి పక్క ఊరి కళాకారుడు గోపాలుని పిలిచాడు. గోపాలుడు విగ్రహాలను నిశితంగా



పరిశీలించి "బాగానే ఉన్నాయి" అని క్లుప్తంగా చెప్పాడు.

శిల్పాలను గోపాలుడు ఎక్కువగా పొగడడమో, విమర్శించడమో చేయకపోయే సరికి విశ్వనాథుడు మనసులోనే నొచ్చుకున్నాడు.

ఐదు రోజుల తరువాత గోపాలుడు విశ్వనాథుని వద్దకు వచ్చి," విశ్వనాథా ఆళ్ళగడ్డ నగరంలో అమరుడనే శిల్పి ఉన్నాడు. అతని శిల్పాలను చూద్దాం శిల్ప కళపై మనకు మరింత అవగాహన కలుగుతుంది" చెప్పాడు గోపాలుడు.

శిల్పకళమీద ఉన్న ఆసక్తితో విశ్వనాథుడు అమరుడిశిల్పాలను పరిశీలించాలని గోపాలుడితో ఆళ్ళగడ్డకు వెళ్ళాడు.

అమరుడు చెక్కిన శిల్పాలు అత్యద్భుతంగా ఉన్నాయి! వాటిలో జీవకళ, శిల్పాల శరీరాకృతిలో సహజత్వం ఉట్టి పడుతున్నాయి.

గోపాలుడు ఆ శిల్పాలను చూసాక విశ్వనాథుడితో," చూసావా విశ్వనాథా శిల్పాల్లో జీవకళ ఉట్టిపడుతోంది.ప్రతిశిల్పం అత్యద్భుతంగా ఉంది" అని అమరుడి శిల్పాలను పొగిడాడు.

శిల్పాలలోని ఆకర్షణ గోపాలుణ్ణి ఆ విధంగా ప్రభావితం చేసి,శిల్పాలను పొగిడేటట్లు చేసిందని విశ్వనాథుడు గ్రహించాడు.

ఇంటికి వెళ్ళి తన శిల్పాలను పరిశీలించి అమరుడి శిల్పాలతో పోల్చుకున్నాడు. నిజమే తన శిల్పాలలో శరీర ఆకృతిలో,శిల్పాల కళ్ళలో ఏదో లోపం కనబడసాగింది.

అమరుడి దగ్గరకు వెళ్ళి శిల్పకళలో మరిన్ని మెళకువలు తెలుసుకోవాలని విశ్వనాథుడు నిశ్చయించుకుని రెండోరోజే అమరుడి వద్దకు వెళ్ళి తనకు శిల్ప కళలో మరిన్ని మెళకువలు నేర్పమని కోరాడు.

అమరుడు విశ్వనాథుడికి చిరునవ్వుతో ఈవిధంగా చెప్పాడు, "విశ్వనాథా శిల్పకళే కాదు ఏవిద్యలోనైనా మనం నిరంతరం కృషి చేస్తే కళ లేక విద్య లో మరింత నిష్ణాతులం అవుతాము,ఇతరుల కళను పరిశీలించాలి,ఇతిహాసాలు,పురాణాలు,శిల్ప శాస్త్రాలు క్షుణ్ణంగా చదవాలి, ఎవరైనా సరే నాకు విద్య పరిపూర్ణంగా వచ్చు అని అనుకోకూడదు, నిరంతరం మనం కృషి చేసే విద్యార్థులుగా ఉన్నప్పుడే ఉత్తమంగా రాణించగలము. ఎప్పటికప్పుడు కళను మెరుగు పరచుకోగలం" అని వివరించాడు.

"మీరు చెప్పిన విషయాలు నాకు ఎంతో స్ఫూర్తి ఇచ్చాయి ఈరోజు నుండే మీరు చెప్పిన దిశగా కృషి చేస్తాను" అని చెప్పి నమస్కరించి వెళ్ళాడు.

ఈ సారి పూర్తి శ్రద్ధతో ఒక అత్యద్భుతమైన శిల్పాన్ని తయారు చేసి దానిని చూపించడానికి శిల్పి గోపాలుడిని ఆహ్వానించాడు.

ఈసారి గోపాలుడు విశ్వనాథుని శిల్పాన్ని ఎంతో పొగిడాడు.అతని ప్రగతిని కూడా పొగిడాడు.ఆ విధంగా విశ్వనాథుడు శిల్పకళలో మరింత కృషిచేస్తూ అద్భుత శిల్పాలను సృష్టించ సాగాడు.

మనంకూడా మన చదువులో నిరంతరం కృషిచేస్తూ తెలివైన వారినుండి మంచి విషయాలు గ్రహించి మన విద్యను వృద్ధి చేసుకొని ప్రగతి సాధించాలి.


-కంచనపల్లి వేంకట కృష్ణారావు
93486 11445

# మహా మహోపాధ్యాయ వెంకటరత్నం పంతులు

## డిసెంబర్ 14...కొక్కొండ వెంకటరత్నం పంతులు వర్ధంతి

కొక్కొండ వెంకటరత్నం పంతులు (మార్చి 14, 1842 - డిసెంబరు 14, 1915) కవి, నాటక రచయిత, పత్రికా సంపాదకులు, ఉపాధ్యా యులు, సంగీతజ్ఞులు. గ్రాంధికమే మాట్లాడేవారు. "మహా మహో పాధ్యాయ" బిరుదు పొందిన ఆధునికాంధ్రులలో రెండవ వ్యక్తిగా ఘనత వహించారు. "ఆంధ్రభాషా జాన్సన్" అనే గౌరవం కూడా పొందారు. ఆంధ్ర వాఙ్మయంలో నవ యుగ ప్రవర్తక త్రయం (చిన్నయ సూరి, వెంకట రత్నము, వీరేశ లింగము) లో కొక్కొండ మధ్యమ స్థానాన్ని ఆక్రమించారు.

ఇరవై రెండు సంవత్సరాలు మద్రా సు రాజధాని కళాశాలలో, ఎనిమిది సంవత్సరాలు రాజమండ్రి కళా శాలలో తెలుగు పండితులుగా పనిచేసారు. అయన 1871 లో 'ఆంధ్రభాషా సంజీవిని'అనే పత్రికను స్థాపించి 20 సంవత్సరాలు నడి పారు. చెన్నైలో ఆంధ్రులచే నడుప బడిన పత్రికలో అదే మొదటిది పత్రిక. ఆ తర్వాత 'హాస్యవర్ధని' అనే పత్రికను నడిపారు. హిందూ శ్రేయోభివర్ధనీ సభను స్థాపించి, ఆంధ్ర



భాషలో వక్తృత్వం, ఉప న్యాస పద్ధతి నెలకొల్పి వాటిద్వారా ఆర్యమత ప్రచారం చేశారు. శ్రవ్యకావ్యాలను, 5 రూపకాలను, అజామీళోపాఖ్యానం అనే యక్ష గానమును రచించారు. ఆయన అనువదించిన ఐదు రూపకాలలో నర కాసుర విజయ వ్యాయోగం (1872), ధనుంజయ విజయ వ్యాయోగం (1894), ఆంధ్ర పసన్న రాఘవం (1897) కేవలం మూడు మాత్రమే ముద్రించ బడ్డాయి. 'పౌండరీకం' అనే భాణము, శ్రీమతి బాధవం అనే నాటకం ముద్రితం కాలేదు. సంస్కృత నాటకాలను అనువదించడంలో పద్యానికి పద్యం, గద్యానికి గద్యం వరుసగా వ్రాసే పద్ధతిని ఆయనే ఏర్పరచారు. ఈ పద్ధతి నేటికీ అవలంభించ బడుతోంది. నరకాసుర విజయ వ్యాయోగం రెండవ సంస్కృతాంధ్రనువాదమైనా, లభ్యమైన వాటిలో నరకాసుర విజయ వ్యాయోగమే మొదటి సంస్కృతాంధ్రానువాదంగా పేర్కొన బడుతుంది.

ఆయన 1843 మార్చి 24న నర సింగరావు పంతులు, రామాంబ దంపతులకు వినుకొండలో జన్మిం చారు. తండ్రి 1845లో మరణించగా, వెంకటరత్నం సంస్కృతాంధ్ర గ్రంథములు ఇంటి వద్దనే చదువుతూ ఇంగ్లీషు పాఠశాలలో చదివారు. 1855లో మేనరిక వివాహం జరిగింది. 15వ ఏటనే గుంటూరు కలెక్టరు కచ్చేరీలో గుమాస్తాగా ఉద్యోగంలో చేరారు.

1856లో మొదటిసారి చెన్న పట్టణం వెళ్ళారు. 1856 కంపెనీ సర్కారు సర్వే పార్టీలో ఉద్యోగానికి దరఖాస్తు చేయగా సేలంలోని సర్వే పార్టీలో ఉద్యోగం వచ్చింది. తరువాత కోయం బత్తూరు దగ్గరలోని పాల్ఘాట్ వెళ్లి అక్కడ తెలుగు పాఠశాల పెట్టారు. అందులో కన్నడం, తమిళం కూడా బోధించేవారు. కోయంబత్తూరులో నారాయణ అయ్యర్ వారి వద్ద సంగీతం నేర్చుకున్నారు. 1864లో ఉడుపి యాత్రలో తల్లి మరణిం చింది. 1863లో సర్వే పార్టీ మూసి వేసిన తరువాత 1866లో చెన్న పట్టణం రెవెన్యూ బోర్డులో ఉద్యోగం చేశారు. 1870లో చెన్న పట్టణంలో హిందూ ప్రొప్రయటరీ స్కూలులో తెలుగు పండితులుగా చేరారు. 1870 సంవత్సరములో "హిందూ శ్రేయోభి వర్ధనీ సమా జం"ను స్థాపించి దానిలో విద్యార్థులను, ఉపాధ్యాయులను, ఉద్యోగస్తులను సమావేశ పరచి ఒకొక్కసారి ఒకొక్క విషయంపై ఉపన్యాసం చేసేవారు.

1871లో "ఆంధ్ర భాషాసంజీవని" పత్రిక స్థాపించారు. అందులో పత్రికా లక్షణాల గురించి, పత్రికా సంపాదకుల లక్షణాల గురించి పద్యాలు వ్రాసేవారు. ఆ పత్రికలో ఇంగ్లీషు పత్రికల లాగా సంపాద కీయాలు ప్రారంభించారు. 1871 నుండి 1883 వరకూ, తరువాత మళ్ళీ 1892 నుడీ 1900 వరకూ ఆ పత్రిక నడిచింది. బందరు నుండి ప్రచురించ బడే "పురుషార్ధ ప్రదా యిని" పత్రిక 1872 జూలై సంకలనంలో కొక్కొండ స్థాపించిన ఆంధ్ర భాషా సంజీవని గూర్చి ప్రశంసిస్తూ ఇంగ్లీషులోను తెలుగు లోనూ సమీక్షలు రాశారు. పత్రికలో ప్రచురించ బడిన ముఖ్య విషయాలను ఇంగ్లీషు ప్రభుత్వ ట్రాన్సలేటర్ లెఫ్టనెన్టు కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రతినెలా మద్రాసు ప్రభుత్వానికి నివేదికలు పంపించే వారు. 1874 నవంబరులో ఆంధ్రభాషా సంజీవని పత్రికలో "సంజీవిని సమాచారమ"నే పేరుతో దేశ పరిపాలన వ్యవహారాల గురించి 16 ప్రశ్నలు రాశారు. ఈ ప్రశ్నలు తమ పాఠకులు చదివి తమ అభిప్రా యాలను కారణాలు ఉదాహరణలు వ్రాసి పంపమని పత్రికాధిపతి కోరారు. ఆ 16 ప్రశ్నలనూ గూడా ప్రభుత్వ ట్రాన్సలేటర్ కర్నల్ లేన్ దొర ఇంగ్లీషులోకి తర్జుమా చేసి ప్రభుత్వానికి పంపారు. ఆ 16 ప్రశ్నలు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య చరిత్ర 1874 నవంబర్ మొదటి సంకలనములో 58వ చారిత్రక పత్రముగా ఉంది. ఆంధ్రభాషా సంజీవిని గూర్చి తిరుమల రామచంద్ర వ్యాసం 1986లో వ్యాసం రాశారు. 1874 అక్టోబరులో స్థాపించిన కందుకూరి వీరేశలింగం వివేకవర్ధని పత్రిక ఆంధ్ర భాషా సంజీవనికి పోటీ పత్రికగా ఉండేది. 1871లో కందుకూరి వీరేశలింగం, కొక్కొండ వెంకటరత్నంను ప్రశంసిస్తూ వ్రాసిన లేఖ 1951, జూలై నెల భారతి ప్రచురణలో నిడదవోలు వెంకటరావు ప్రచురించారు. కానీ 1874 నుంచీ వివేక వర్ధనిలో కందుకూరి వీరేశలింగం కొక్కొండ సంజీవని పత్రికపై విమర్శలు ప్రచురించటం ప్రారంభించారు. 1875లో వెంకటరత్నం "హాస్య వర్ధని" స్థాపించారు. 1876లో కందుకూరి వీరేశలింగం "హాస్య సంజీవని" ప్రచురణ ప్రారంభిం చారు. ఆవిధంగా కొక్కొండ, కందు కూరిల మధ్య వ్యంగ్య వాదోప వాదాలు కొనసాగుతూ వుండేవి. 1877లో కొక్కొటండ వెంకటరత్నం మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో తెలుగు పండితుడిగా నియమింప బడ్డారు. 1890లో ప్రెసి డెన్సీ కాలేజీలో కొక్కొండ ఆంధ్రభాషా వర్ధని స్థాపించారు. బ్రిటిష్ ప్రభుత్వం కేవలం సంస్కృత పండితులకే ఇచ్చే "మహా మహోపా ధ్యాయ" బిరుదును 1907లో కొక్కొండ వెంకటరత్నం అందుకున్నారు. ఆ బిరుదు అందుకున్న "ప్రప్రథమ ఆంధ్ర పండితుడు" ఆయనే. రాజ మండ్రిలో జరిగిన ఆంధ్ర సాహిత్య పరిషత్తు సమావే శాలలో 1912 ఏప్రిల్ 23వ తేదీన, 1913 ఏప్రిల్ 22 తేదీన జరిగిన సమావేశాలకు కొక్కొండ వెంకట రత్నం అధ్యక్షత వహించారు. ఆయన రచించిన మహాశ్వేత (1867) తెలుగులో తొలి నవలగా కొంతమంది భావి స్తున్నారు. కొక్కొండ 1915, డిసెంబర్ 14వ తేదీన మరణించారు.



-ఆర్కె సంగనభట్ల
9440595494

# వినాశకరంగా నూతన విద్యా విధానాలు

**ఉద్దేశ్యపూర్వకంగానే విద్యా రంగం నిర్వీర్యం**
**దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్న అన్నిరంగాలు**
**దేశ ప్రయోజనాలకు భిన్నంగా బీజేపీ ప్రభుత్వం**
**త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్**
**ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహా సభలకు హాజరు**




**హైదరాబాద్,డిసెంబర్13:** హైదరాబాద్‌లో ఎస్ఎఫ్ఐ 17వ జాతీయ మహా సభల సందర్భంగా పీపుల్స్ ప్లాజా వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ హాజరయ్యారు. బహిరంగ సభలో ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్ష, ప్రధానకార్యదర్శి వీపి. సాను, మయుక్ బిశ్వాస్, రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు ఆర్. ఎల్. మూర్తి, నాగరాజుతో పాటు.. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు తరలివచ్చారు. ఈ సందర్భంగా మానిక్ సర్కార్ మాట్లాడుతూ.. దేశంలో క్లిష్టమైన పరిస్థితుల్లో ఈ సమావేశాలు జరుగుతున్నాయని, విద్యారంగం నుంచి మొదలు అన్ని రంగాలు దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నాయన్నారు. దేశ ప్రయోజనాలకు భిన్నంగా అర్ఎస్ఎస్ చేతుల్లోని బీజేపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం విద్యా రంగాన్ని పథకం ప్రకారం ధ్వంసం చేస్తుందని, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగానే విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. పేదలకు విద్యను దూరం చేసి.. కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని, ఆర్ఎస్ఎస్, బీజేపీ తీసుకువచ్చిన నూతన విద్యా విధానం స్వార్థం, విభజన తత్వాన్ని పెంపొందిస్తుందని ఆయన ఆరోపించారు. నూతన విద్యా విధానం వినాశకరమైందని, విశ్వ విద్యాలయాల్లోకి అర్ఎస్ఎస్ శక్తులు ప్రవేశించి విద్యార్థి సంఘాల నాయకులపై దాడులకు పాల్పడుతున్నారన్నారు. నూతన విద్యా విధానంపైన సమావేశాల్లో సమగ్రంగా చర్చించాలని, స్వాతంత్ర పోరాట చరిత్రను కేంద్రంలోని బీజేపీ సర్కారు వక్రీకరిస్తుందన్నారు. జాతీయ నూతన విద్యా విధానంకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ఉద్యమం చేపట్టాలని, దేశంలో నిరుద్యోగ సమస్య భయంకరంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నరేంద్ర మోదీ ఎన్నికలకు ముందే చెప్పారని, నరేంద్ర మోదీ అధికారంలోకి వచ్చి ఆరేళ్ల పూర్తి అయ్యిందని, 12 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. కనీసం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేదని, ఉద్యోగాల భర్తీ విధానాన్నే నరేంద్ర మోదీ ప్రభుత్వం మార్చేసిందన్నారు. దేశాన్ని కాపాడే సైనికులను కూడా అగ్నిపత్ పేరుతో తాత్కాలికంగా తీసుకుంటానంటుందని, విద్యా రంగమే కాదు.. వ్యవసాయ రంగం సంక్షోభం ఎదుర్కొంటుందని ఆయన అన్నారు. సబ్సిడీలు, కనీస మద్దతు ధరలు లేకుండా పోయాయన్న మానిక్ సర్కార్.. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ప్రజల జీవన స్థితగతులే వారిని పోరాటానికి పురిగొలుపుతున్నాయని, హిందూ, ముస్లిం అంటూ మతాల మధ్య చిచ్చుపెట్టి పాలిస్తున్నారన్నారు. కేంద్రం రాష్ట్రాల హక్కులను కాలరాస్తోందని, లౌకిక శక్తులు దేశాన్ని కాపాడేందకు ముందుకు రావాలన్నారు. ఎస్ఎఫ్ఐ జాతీయ మహాసభలు నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించేదుకు శంఖారావాన్ని పూరించాలని ఆయన పిలుపునిచ్చారు.

# చైనా పేరు చెబితేనే ప్రధాని మోదీ భయపడుతున్నారు

**ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శలు**

**హైదరాబాద్,డిసెంబర్13:** గల్వాన్ ఘర్షణలు జరిగిన 30 నెలల తరువాత ఇరు దేశాల మధ్య ఘర్షణలు తలెత్తాయి. ప్రస్తుతం ఈ ఘర్షణలపై పొలిటికల్ వివాదం రాజుకుంటోంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు విమర్శిస్తున్నాయి. డిసెంబర్ 6న ఇరు దేశాల సైనికుల మధ్య ఘర్షణ తలెత్తితే.. డిసెంబర్ 9న కేంద్ర రక్షణశాఖ మంత్రి ప్రకటన చేయడాన్ని తప్పపడుతున్నాయి విపక్షాలు.

రాజకీయ నాయకత్వాన్ని ప్రదర్శించడంతో ప్రధాని నరేంద్రమోదీ విఫలం అవుతున్నారని..ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీ విమర్శించారు. డిసెంబర్ 6న ఘర్షణ జరిగితే.. డిసెంబర్ 9న ప్రకటన చేశారని.. మీడియా రిపోర్ట్ చేయకపోతే మీరు దీనిపై మాట్లాడేవారు కాదని మండిపడ్డారు. అన్ని పార్టీలను ఘర్షణ జరిగిన ప్రదేశానికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. చైనా పేరు చెబితేనే ప్రధాని భయపడుతున్నారని.. చైనా గురించి మాట్లాడేందుకు ఆయన ప్రభుత్వం భయపడుతోందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్ మాజీ సీఎం ఒమర్ అబ్దుల్లా కూడా ఈ ఘటనపై స్పందించారు. పొరుగు దేశాలతో భారత్ సత్సంబంధాలు కొనసాగించలేవకపోవడం విచారకరం అని అన్నారు. పాకిస్తాన్ తో మా సంబంధాలు బాగా లేవని.. కానీ చైనాతో కూడా మనకు మంచి సంబంధాలు లేవని అన్నారు.

# తెలంగాణ లక్ష్యంగా పావులు కదులుతున్న బిజెపి

టార్గెట్ తెలంగాణతో బిజెపి పావుతు కదుపుతోంది.బిజెపి తెలంగాణపై ప్రధానంగా దృష్టి సారించిందన్న విషయం ఇప్పుడు అర్థం అవుతోంది. గుజరాత్ ఫలితాల తరవాత ఇప్పుడు మరింత దూకుడు ప్రద్శించే అవకాశం ఉంది. ఈ ప్రయత్నంలో బిజెపి ఎంతవరకు సఫలీకృత



మవుతందన్నది ఎన్నికల్లో మాత్రమే తెలియగలదు. కేసీఆర్ జాతీయ రాజకీయాలు చేయకుండా తెలంగాణకే పరిమితం చేయాలన్న సంకల్పం గట్టిగానే ఉన్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఐటీ దాడులు, సిబిఐ విచారణ ఊపందుకున్నాయి. కవిత విషయంలో సిబిఐ దూకుడుతో కెసిఆర్ ప్రతిష్ట దిగాజర్చాలన్న కుట్ర ఉందని బిఆర్ఎస్ నేతలు వాదిస్తున్నారు. కవిత నిప్పు అంటూ వాదిస్తున్నారు. కెసిఆర్‌ను దెబ్బతీయాలన్న కుట్రలో భాగంగానే ఇదంతా చేస్తున్నారని అన్నారు. మరోవైపు బిజెపి భారత రాష్ట్ర సమితి అంటూ హడావిడి చేస్తున్న కేసీఆర్‌ను ఇంటికి పంపడం పైనే వారు దృష్టి కేంద్రీకరించారని అర్థం అవుతోంది. ప్రతిపక్షాల మధ్య ఐక్యత లేకుండా చేస్తున్న మోడీ ద్వయం రాజకీయంగా కెసిఆర్‌ను దెబ్బతీసే పనిలో ఉన్నారని అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు షర్మిలకు అండగా నిలవడం కూడా ఇందులో భాగంగా చూడాలి. తెలంగాణలో ప్రస్తుతం దళితులు టిఆర్ఎస్‌కు అనుకూలంగా ఉన్నారు. వివిధ పథకాలతో కెసిఆర్ అన్ని వర్గాలను దగ్గర చేసుకుంటున్నారు. దళితబంధు ద్వారా ఆ వర్గం విశ్వాసం చూరగొనడానికి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. రెండు రాష్ట్రాలూ కలిసిపోవాలనుకుంటున్నామని సజ్జల చేసిన ప్రకటనపై రాష్ట్ర బీజేపీ నేతలు స్పందించలేదు. ఈ అంశాన్ని పెద్దది చేయడం ద్వారా తెలంగాణ సెంటిమెంటును రగిలించే అవకాశాన్ని కేసీఆర్‌కు ఇవ్వకూడదని కమలదళం భావిస్తోంది. తెలంగాణలో జెండా పాతాలన్న విషయమై బీజేపీ పెద్దలు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోదలుచుకోలేదు. ఈ క్రమంలో షర్మిలను అరెస్టు చేయడంపై సాక్షాత్తూ ప్రధానమంత్రి స్పందించారు. ఇలాంటి అరెస్టులు దేశంలో సర్వసాధారణం. ఆంధ్రప్రదేశ్‌లో జగన్ ప్రభుత్వం అమరావతికి భూములు ఇచ్చిన మహిళా రైతులను వేధించినా పట్టించుకోని ప్రధానమంత్రి షర్మిల విషయంలో మాత్రం ప్రత్యేకంగా స్పందించారంటే ఆయనకు తెలంగాణ ఎంత ముఖ్యమో స్పష్టమవుతోంది.

## సినీ నటుడు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ప్రముఖ సినీ నటుడు విక్టరీ వెంకటేష్ పుట్టినరోజు సందర్భంగా జనగామ విక్టరీ వెంకటేష్, రానా బాబు ప్యాన్స్ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలోని రాజరాజేశ్వరి వృద్ధాశ్రమంలో మహా అన్నదానం, పండ్లు



పంపిణి. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజ్ , ఫౌండేషన్ ప్రతినిధి బింగి నరసింహులు విక్టరీ వెంకటేష్ రానా జనగామ జిల్లా అధ్యక్షులు పెండ్లి రాజు ఉపాధ్యక్షులు కాముని మహేష్ ప్రధాన కార్యదర్శి గడ్డం నరేష్, ముఖ్య సలహాదారులు సాంబ శ్రీనివాస్ (చోనీ) కామిని వరప్రసాద్, నరేష్, రాజేష్ పాల్గొన్నారు

## విదేశాల్లో ఫార్మసీ రంగంలో విద్య, ఉద్యోగ అవకాశాలు

**హన్మకొండ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** విదేశాలలో ఫార్మసీ రంగంలో విస్తృత స్థాయిలో ఉద్యోగ, విద్య అవకాశాలు ఉన్నాయని యతపు కన్సల్టింగ్ లిమిటెడ్ ప్రతినిధి డెవిడ్ ఫాలన్ అన్నారు. మంగళ వారం కరీమాబాద్ ఉర్సులోని తాళ్ల పద్మావతి ఫార్మసీ కాలేజీలో విదేశాలలో విద్య, ఉపాధి, ఉద్యోగ అవకాశాలపై




అవగాహన సదస్సు జరిగింది. సభకు తాళ్లపద్మావతి విద్యా సంస్థల ఛైర్మన్ తాళ్ల మల్లేశం అధక్ష్యత వహించగా డేవిడ్ ఫాలన్ ముఖఅధితిగా పాల్గొని ప్రసంగించారు. తమ దేశాల్లోని విశ్వవిద్యాలయాలతో ఫార్మసీ కోర్సులను చదవడానికి పరస్పర అవగాహన ఒప్పందాలు చేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా అవకాశాలని అందించే సంస్థలలో చదువుకునే విద్యార్దులకు అంతర్జాతీయ స్థాయిలో ఫార్మసీలో అవకాశాలు పుష్కలంగా లభిస్తాయని తెలిపారు. బ్రిటన్, ఐర్లాండ్‌లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై వివరంగా డేవిడ్ ఫాలన్ పేర్కొన్నారు. తాళ్ల పద్మావతి విద్యా సంస్థల ఛైర్మన్ తాళ్ల మల్లేశం మాట్లాడుతూ తమ కాలేజీలో చదివిన విద్యార్దులు పెద్ద ఎత్తున క్యాంపస్ రిక్రూట్మెంట్లలో ఉద్యోగ అవకాశాలను పొందుతున్నారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో తాళ్ల పద్మావతి ఫార్మసీ కళాశాల డైరెక్టర్ తాళ్ల వరుణ్, ప్రిన్సిపాల్ డాక్టర్ జే.వెంకటేశ్వర్ రావు, సత్యనారాయణ పట్నాయక్, కల్పన, పుష్ప, ఏ.ఓ. అశ్వాపురం మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.





డా. యం. సంజయ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యేగా గెలిచి 4 సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరం లోకి అడుగుపెట్టిన సందర్భంగా ఎమ్మెల్యేను సన్మానించి, కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపిన చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. పాల్గొన్న వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు తదితరులు

## మొగిలిపేటలో ఉచిత వైద్య శిబిరం

**మల్లాపూర్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** పద్మపాణీ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, లింక్ వర్కర్స్ స్కీమ్ ప్రాజెక్ట్ లో భాగంగా, మంగళవారం మొగిలిపేట గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం జరిగింది. ఇందులో భాగంగా రక్త పరీక్షలు చేసి



మరియు మెడిసిన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపేట గ్రామ సర్పంచ్ నాగరాజు, ఎంపీటీసీ సత్తమ్మ-రాజారెడ్డి ఉప సర్పంచ్ రవీ, మల్లాపూర్ ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ రాకేష్, డాక్టర్ వరలక్ష్మి, సూపర్ వైజర్ శ్రీనివాస్, హెల్త్ అసిస్టంట్ శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమాదేవి, పద్మపాణీ సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రమేష్, సూపర్వైజర్ సత్యనారాయణ, లింక్ వర్కర్స్ లక్ష్మణ్, లక్ష్మిరాజం, రాణి, మరియు ఏఎన్ఎం కవిత, ఆశా వర్కర్లు లలిత, ప్రేమలత, విజయ లక్ష్మి, నవ్య, కార్యదర్శి సౌజన్య, కారోబార్ పవన్ కుమార్ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థి, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ఎన్నికల హామీగా మిగిలిన కేజీ టూ పిజి**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ వెల్లడి**

**జగిత్యాల డిసెంబర్ 13 (ప్రజామంటలు):** విద్యారంగ, నిరుద్యోగ సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి చింతకాయల ఝాన్సీ అన్నారు. మంగళవారం జగిత్యాలలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... ఈనెల 9,10,11 తేదీలలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏబీవీపీ 41వ రాష్ట్ర మహాసభలను విజయవంతంగా నిర్వహించామన్నారు. ఈ మహాసభలలో రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి 1500 మంది ప్రతినిధులు పాల్గొని రాష్ట్రంలో విద్యార్థి, నిరుద్యోగ, శాంతిభద్రతల సమస్యలపై చర్చించామన్నారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు గడిచాయని, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పాఠశాల నుండి యూనివర్సిటీ స్థాయి వరకు విద్యారంగాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యఅనే నినాదం ఎన్నికల హామీగానే మిగిలిందని విమర్శించారు. రూ.7 వేల కోట్లతో మన ఊరు మనబడి పథకం ప్రవేశపెడుతున్నామని హడావుడి చేసిన ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో పూర్తిగా విఫలమైందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి తూట్లు పొడుస్తూ సకాలంలో విడుదల చేయకపోవడంతో దాదాపు రు. 2,200 కోట్ల బకాయిలు ఉన్నాయని, దీంతో కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను ఫీజుల కోసం వేధించడంతో ఎంతో మంది విద్యార్థులు విద్యకు దూరమవడమే కాకుండా ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు కూడా రాష్ట్రంలో జరిగాయన్నారు. యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల పేరుతో లక్షలాది రూపాయల ఫీజులను పెంచి పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేశారని ఝాన్సీ మండిపడ్డారు. వీసీలను నియమించకుండా యూనివర్సిటీలను నిర్వీర్యం చేసి తమ అనుచరులకు ప్రైవేట్ యూనివర్సిటీలను కట్టబెట్టి విద్యా వ్యాపారానికి ప్రభుత్వం తెర తీసిందని ఆరోపించారు. హాస్టళ్లకు పక్కా భవనాలు లేవని కనీసం టాయిలెట్ సౌకర్యం లేక విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. హాస్టల్లలో నాణ్యమైన ఆహారం అందించకపోవడంతో కలుషిత ఆహారం తిని 20 మంది విద్యార్థులు మృతి చెందారని ఆమే ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు బాగుపడతాయని భావించి విద్యార్థులు, నిరుద్యోగులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది బలిదానాలు చేశారని, అయితే స్వరాష్ట్రంలో కూడా నిరుద్యోగులకు నిరాశ మిగిలిందన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల వరకు నిరుద్యోగ ఖాళీలు ఉండగా రేపు మాపు నోటిఫికేషన్ అంటూ నిరుద్యోగుల ఆశలను అడియాశలు చేస్తున్నారని మండిపడ్డారు. ఉద్యోగ నోటిఫికేషన్ అంటూ ఊరించడంతో లక్షలాది రూపాయల ఫీజులు చెల్లించి పట్టణాల్లో కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు అప్పుల పాలు అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో శాంతి




భద్రతల పరిస్థితి పూర్తిగా అధ్వానంగా మారిందన్నారు. ఆడపిల్లలకు భద్రత లేకుండా పోయిందని, స్వయంగా హోం మినిస్టర్ మనవడే సామూహిక అత్యాచారానికి పాల్పడితే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రం ఉగ్రవాదులకు అడ్డగా మారిందని పిఎఫ్ఐ లాంటి ఉగ్రవాద సంస్థలు హైదరాబాద్ నడిబొడ్డున తిష్ట వేసుకొని తమ కార్యకలాపాలు సాగిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరైంది కాదన్నారు. పీజీలు, పిహెచ్డీలు చేసిన యువతను మత్తులో ముంచి రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. విచ్చలవిడిగా గంజాయి, డ్రగ్స్ అమ్మకాలు ఒకవైపు సాగిస్తూ మరో వైపు బెల్ట్ షాపులు ప్రోత్సహిస్తూ నిరుద్యోగ యువతను మత్తుకు బానిసలుగా చేస్తుందన్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ హాస్టలకు పక్క భవనాలు నిర్మించాలని, మెస్ చార్జీలను పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని ఝాన్సీ డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేసి, నిరుద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయడానికి నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యారంగ, నిరుద్యోగ సమస్యలను పరిష్కరించేందుకు దశలవారీగా ఉద్యమాన్ని చేస్తామని, మార్చిలో లక్ష మంది విద్యార్థులతో శక్తి ప్రదర్శన నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏబీవీపీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు రాపాక సాయికుమార్, మల్యాల రాకేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాడవేణి సునీల్, నవీన్, పట్టణ కార్యదర్శి నందు తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముళ్లకు ప్రత్యేక హెూదా మాత్రమే కనీస ఆత్మ గౌరవం?

కేసీఆర్ సార్ అయితే, అనుకుంటే ఏమైనా ఇస్తాడు లేదా ఇప్పిస్తాడు. ఉద్యమం నకు మారుపేరుగా నిలిచిన మన కేసీఆర్ సార్ బిఆర్ఎస్ ద్వారా దేశ నాయకుడు గా మళ్ళీ ఉద్యమమే పంథాగా ఎంచుకుంటున్నారా ??? అంటే అవుననే అంటున్నాయి మేధావి వర్గాలు.

సమైక్య ఆంధ్ర రాష్ట్రం నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో ఆయన చూపిన దార్శనికత ఖగోళ శాస్త్రం లో ఉన్న బ్లాక్ హోల్స్ విషయం కన్నా లోతైనది దాని విజయ బాట సాహసమయినది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయి 2014 సం. మొదటి సారి ముఖ్యమంత్రి హోదాలో అసెంబ్లీ సాక్షిగా తెలంగాణ లో నివసిస్తున్న ఆంధ్రా ప్రజలకు భయాందోళనలు కలిపిస్తున్న అప్పటి ఆంధ్రా పాలకులు, మీడియా, కుహూన మేధావులను ఎండగడుతూ తను ఇచ్చిన భరోసా ఎనలేనిది. అన్నదమ్ములుగా విడిపోదాం కానీ కుటుంబంగా కలిసి ఉందాము అలాగే మీ (ఆంధ్రా ప్రజలకు) కాలికి ముల్లు కుచ్చుకుంటే నా (కేసీఆర్ సార్) పంటితో ఆ ముల్లును తీస్తాను అని అనడం వెనుక ఆయనకు ప్రజలపై ఉన్న ప్రేమ అనిర్వచనీయం మరియు వారిని కాపాడడం లో తనకున్న భాధ్యత స్థాయి. ఇప్పుడు తను కేంద్రం లో ఉన్న అధికార బిజెపి కి వ్యతిరేఖంగా బిఆర్ఎస్ గా పార్టీ పేరు మార్చి రాజకీయాలలో అల్టర్నేట్ టు బిజెపి అని చూసే దేశంలోని అన్ని రాష్ట్రాలకు ప్రత్యేక వూతం ఇచ్చిన వాడుగా అవబోతున్నాడా ??? కాగా ఇప్పుడు మరీ ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలలో తన రాజకీయ చతురత, దార్శనికత ప్రత్యేక చర్చనీయాంశంగా మారింది.

ఈ మధ్య కాలంలో ఆంధ్ర రాష్ట్రం నుండి కొందరు నాయకులు కూడా తిరిగి సమైక్యాంధ్ర ఏర్పాటు గురించి కోరుకుంటూ మీడియా లో తెలపడం లోనే కేసీఆర్ సార్ వ్యూహ ప్రతివ్యూహాలు నచ్చిన అభిమానులుగా పేర్కొనవచ్చు. కాగా దేశ ప్రయోజనాల దృష్ట్యా కేసీఆర్ సారు ముందుకు ముందు అన్నదమ్ములు గా పేర్కొన్న పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ కు కేంద్ర ప్రభుత్వం విభజన హామీలు సంతృప్తిగా నెరవేర్చలేకపోయిన విషయాన్ని ఎత్తుకుని నా తమ్ముడు కు ప్రత్యేక హెూదా కావాలి అది మాత్రమే తన పట్ల ధర్మ బద్ద న్యాయంగా డిమాండ్ చేస్తే ????

రెండు తెలుగు రాష్ట్రాల్లో ఏర్పడే రాజకీయ ప్రకంపనలు ఏ రిక్టర్ స్కేల్ కు అందలేనిది. ఎందుకనగా ఎప్పటికీ కేసీఆర్ సార్ కు రాజకీయ నాయకులు వారి పార్టీలు ఉద్దేశ్యాలు కాకుండా ప్రజలు వారి సంక్షేమమే ధ్యేయం.

ఇప్పుడిప్పుడే రాజకీయ సమీకరణాలు చేసుకుంటున్న ఆంధ్ర నాయకులకు మాత్రము ఈ కెసిఆర్ ఎత్తుగడ గొడ్డలిపెట్టులా మారనుంది అని విశ్లేషకుల అంచనా.

ప్రత్యక్షంగా కలిసిన పవన్ కళ్యాణ్, బిజెపి లు మరియు పరోక్షంగా బిజెపి కి మద్దతు తెలిపే వైఎస్ఆర్ జగన్ రెడ్డి పార్టీకి గొప్ప అవరోధంగా మరియు అవకాశం కోసం ఎదురుచూస్తున్న చంద్రబాబు నాయుడు కు బిఆర్ఎస్ పార్టీ రూపంలో కేసీఆర్ సార్ ఒక వూత కర్రగా నిలవనున్నాడ అని విశ్లేషకుల అభిప్రాయం. ఈ రాజకీయ సమీకరణాలు ఎలా ఉన్నా ఒకవేళ ఆంధ్ర రాష్ట్రం కు ప్రత్యేక హెూదా నినాదం కేసీఆర్ సార్ ఎత్తుకుంటే తిరిగి ఆంధ్ర ప్రాంత




ప్రజలుకు మేలు చేకూరుస్తుంది అనేది ఇతిమిద్దంగా అర్ధమవుతున్న విషయం అంటే... వైఎస్సార్ సిపి పార్టీని తిరిగి అధికారం లోకి తెచ్చుకునే లా జగన్ రెడ్డి కేంద్రం కు పరస్పర అవగాహన డిమాండ్ గా ఏర్పరచుకోవడం వలన జరుగుతుందా ??? లేదా అలానే స్వంతంగా బిజెపి పార్టీ పవన్ కళ్యాణ్ సంయుక్తంగా ప్రత్యేక హెూదా ప్రకటించడం వలన జరుగుతుందా ??? లేదా ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగంగా చంద్రబాబు నాయుడు కేసీఆర్ కు మద్దతు తెలిపితే అనుభవాలు, రాజకీయ చతురత కలిగిన సమకాలీన రాజకీయ యోధుల వ్యూహ రచనతో ప్రత్యేక హెూదా జరుగుతుందా ??? లేదా ?? ఎవరితో కల్వకపోయినా అవసరం అయితే కేసీఆర్ సారే ఆంధ్రా తమ్ముళ్ళ ప్రజల గొంతుకగా మారి ప్రత్యేక హెూదా కల్పన ఉద్యమం కొరకు కావాలిస్తే రాజ్యాంగ సవరణ ద్వారా ప్రత్యేక హెూదా కల్పన సాకారం చేయగలడా కావచ్చు అనేది బిఆర్ఎస్ మద్దతుదార్ల ప్రగాఢ విశ్వాసం. ఏది ఏమైనా వచ్చే అసెంబ్లీ ఎన్నికలు ఎన్నో మెలికలు, మలుపులు, క్లిష్ట తరం, రసవత్తరంగా ఉండబోతున్నాయి అనేది రాజకీయ నాయకుల ఓపెన్ డిస్కషన్. కలిసి నడవకపోతే ఒంటరైపోతారు అనేది కేసీఆర్ ఉవాచ...

కేసీఆర్ సారుకు ప్రజలపై ఉన్న ప్రేమ అనిర్వచనీయం మరియు వారిని కాపాడడం లో తనకున్న భాధ్యత స్థాయికి ఆలవాలంగా నిలుస్తుంది. ఏది ఏమైనా కేసీఆర్ సార్ రాజకీయాల అంశం వరకు అతని అభిమానులకు మరియు రాజకీయ ప్రత్యర్థులకు ఒక అంతుచిక్కని ఆసక్తిని పెంచి ప్రభావితం చేసే ఒక బ్రహ్మ పదార్థం.

## 'పేదింటి పెళ్ళి' కి మంజులక్క చేయూత

**హుస్నాబాద్ 13 నవంబర్ (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణం గణేష్ నగర్ లో నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన మూర్తుజా-సఖీ నాభి ల నాలుగవ కుమార్తె పర్వీన్ బేగం వివాహం చేయటానికి ఆర్థిక స్థోమత లేక ఇబ్బంది



పడుతున్న విషయం సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి కి కాలనీ వాసులు తెలపగా వెంటనే స్పందించి ఈరోజు వారి నివాసానికి వెళ్లి వారి తల్లిదండ్రులను కలిసి వారి కుమార్తెకి వివాహానికి ఖర్చుగా 10,000/- రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కష్టాల్లో వెంటనే స్పందించి సహాయం అందచేసిన మంజులరెడ్డి కి కాలనీ వాసులు, కుటుంబ సభ్యులు ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో 17వ వార్డు కౌన్సిలర్ వల్లపు రాజు, మహేందర్, విశ్వతేజ మంజులక్క యువసేన సభ్యులు ఏగురి రవీందర్ రెడ్డి, దొడ్ల శ్రీధర్ రెడ్డి, పొన్నాల అశోక్, కవ్వ శ్రవణ్ రెడ్డి, వంశీ, శ్రీకాంత్, సిద్ధు రెడ్డి, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ జిల్లా పాలకుర్తి మండలం మంచిప్పుల గ్రామంలో చేస్తున్న భూ పోరాట దీక్షలు 365 రోజులు పూర్తి అయిన సందర్భంగా వారిని కలసి సంఘీభావం ప్రకటించిన హైకోర్టు న్యాయ వాది, సాధిక్ ఫౌండేషన్ చైర్మన్ సాధిక్ అలీ

## ఎమ్మెల్యేగా గెలిచిన ఆల్ ఇండియా కోలీ సమాజ్ ప్రెసిడెంట్

**సంబరాలు నిర్వహించిన ముదిరాజ్ నేతలు**

**సికింద్రాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ఆలిండియా కోలీ (ముదిరాజ్) సమాజ్ అధ్యక్షులు కువార్జీ బవాలియా ఇటీవల జరిగిన గుజరాత్ శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందగా, సికింద్రాబాద్ ముదిరాజ్ మహాసభ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బాణసంచా కాల్చి, మిఠాయిలను పంచిపెట్టారు. ఐక్యత తోనే సమస్యలను పరిష్కరించుకోవాలని, రాజకీయ పదవుల్లో రాణించాలని వారు ముదిరాజ్ లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆలిండియా కోలీ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ సంఘ నాయకులు నాగయ్య, పిట్ల మోహన్ రాజ్, మర్రి ప్రభాకర్ పాల్గొన్నారు.



## అక్జోనోబుల్ కంపెనీ ఆధ్వర్యంలో పరివర్తన్ ప్రాజెక్ట్

**సికింద్రాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ లోని మడ్ ఫోర్ట్ సిక్ విలేజ్ లోని ప్రభుత్వ హైస్కూల్ లో మంగళవారం అక్జోనోబుల్ కంపెనీ సీఎస్ఆర్



నిధులతో పరివర్తన్ ప్రాజెక్ట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్కూల్ స్థాయి పోటీలను ఈసందర్భంగా నిర్వహించగా, విజేలతకు బహుమతులను అందచేశారు. ఈసందర్భంగా సిట్ మేనేజర్ సురేశ్ మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు చదువు కోవాలని, నాణ్యమైన విద్యను పొందాలని, కష్టపడి చదివితేనే భవిష్యత్ బాగుంటుందన్నారు. కార్యక్రమంలో కంపెనీ మేనేజర్ జాన్, స్కూల్ హెడ్మాస్టర్ సుప్రజ, పరివర్తన్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ బస్వరాజ్ బుగ్గయ్య పాల్గొన్నారు.

భీమదేవరపల్లి మండలం కొత్తపెల్లి స్టేజ్ వద్ద స్పీడ్ బ్రేకర్ వద్ద హనుమకొండకు చెందిన వెంద్రి స్వప్న స్కూటీ స్కిడ్ అయి తల్లి, కుమార్తెలకు తీవ్ర గాయాలు. హుస్నాబాద్ నుండి హన్మకొండ వెళ్తుండగా ఈ ఘటన. వారిని అంబులెన్స్ లో 108 సిబ్బంది ఈఎంటి ద్వారా రవి, పైలట్ నాగరాజ్ లు ఎంజీఎం తరలించినట్లు తెలిపారు.



## చేపల చెరువు పూడ్చకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీవోకు వినతి

**మెట్ పల్లి డిసెంబర్ 13 (ప్రజామంటలు):** ఆర్డిఓ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మెట్టు సాయికుమార్ చైర్మన్ ఫిషర్మెన్ కాంగ్రెస్ టీపీసీసీ పిషేర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ. తమకు జీవనాధారమైన



చేపల చెరువు ఎర్రకుంటను పుడ్చకుండా తమ పోరాటానికి మద్దతు ఇవ్వాలని మల్లాపూర్ మండలం వేంపల్లి. గంగపుత్ర మత్స్యకార సహకార సంఘ సభ్యులు పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించి, విన్నవించుకున్నారు. వేంపల్లి గ్రామంలోని ఎర్రగుంట చెరువును క్రీడ మైదానం కోసం పూర్చుతూ తమ ఉపాధికి గండి కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి టీపీసీసీ పిషేర్మేన్ రాష్ట్ర చెర్మేన్ మెట్టు సాయికుమార్ టీపీసీసీ పిషేర్మేన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ జిల్లా పిషేర్మేన్ చెర్మేన్ రజినీకాంత్ మెట్ పల్లి ఆర్డీవోను కలిసి మాట్లాడారు. మత్స్యకారులకు జీవనాధారమైన చేపల చెరువును క్రీడా మైదానం కోసం పుడ్చుతున్నారని, వెంటనే పనులు నిలిపివేసేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. క్రీడా మైదానం పేరిట చెరువు శిఖం ను పూడ్చడం సరికాదని జీవన్ రెడ్డి అన్నారు.

## గ్రామాల అభివృద్దే ధ్యేయంగా సిబ్బంది పని చేయాలి

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** గ్రామాల అభివృద్దే ధ్యేయంగా సిబ్బంది పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సమీక్ష



సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటూ అధిక నిధులు కేటాయిస్తుందన్నారు. అందులో భాగంగా గ్రామాల్లో ప్రతి వీధిలో విద్యుత్ పొదుపు చర్యల్లో భాగంగా ఎల్ఈడి బల్బులు బిగించే కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో రెడ్కో నిబంధనల మేరకు బల్బులు సరఫరా చేయాలని గ్రామాల్లో ప్రతి వీధుల్లో ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం బిగించాలని ఈనెల 20వ తేదీలోపు పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేయుటకు మండల పంచాయతీ అధికారులు సంబంధిత సిబ్బందితో కోఆర్డినేషన్ చేసుకుంటూ పనులను పర్యవేక్షించి వెంటనే పూర్తి చేయాలన్నారు. గ్రామాల వారీగా షెడ్యూల్ కేటాయించి దాని ప్రకారం విధులు నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ పనులపై ప్రత్యేక బృందం ఎప్పటికప్పుడు పర్యవేక్షించి నివేదిక సమర్పించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్పీడీసీఎల్ ఎస్సీ ఈ వేణుమాధవ్, డిపిఓ వసంత డిఎల్పిఓ ప్రార్ధసారధి, సంబంధిత రెడ్కో సిబ్బంది మహేందర్ రెడ్డి, హరి గోపాల్, జిల్లాలోని మండల పంచాయతీ అధికారులు పాల్గొన్నారు.

## దళిత బంధు లబ్ధిదారుల యూనిట్లను పరిశీలించాలి

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** జిల్లాలో అమలవుతున్న దళిత బంధు పథకంపై సమీక్ష సమావేశం జనగామ జిల్లా కలెక్టర్ సి. హెచ్. శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ.... జిల్లాలో (185)



యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని అందులో దాదాపుగా 90 శాతం గ్రౌండింగ్ పనులు పూర్తి చేసుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్నారని చెప్పారు. మిగిలిన యూనిట్లు పాడి పరిశ్రమకు సంబంధించినవి వెంటనే పూర్తి చేయాలని ప్రత్యేక అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుడు పొందుతున్న వ్యాపార లాభాల వివరాలు ఎప్పటికప్పుడు విజయగాధలు నిర్వహించాలని అన్నారు. లబ్ధిదారుడు దళిత బంధు పథకమును పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు వారికి అవగాహన కల్పించాలని అన్నారు. లబ్ధిదారుడి గత పరిస్థితి దళిత బంధు పొందిన తర్వాత అతని యొక్క స్థితిగతులను సిబ్బంది పర్యవేక్షించాలని ఏట్టి పరిస్థితుల్లో లబ్ధిదారుడు నష్టపోకుండా ఉండేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డాక్టర్ వెంకన్న, డిపిఓ వసంత, డిఏఓ వినోద్ కుమార్, హర్టికల్చర్ ఆఫీసర్ లత, జిఎం ఇండస్ట్రీస్ రమేష్, ఏపిడి నూరుద్దీన్, నరసయ్య, దళిత బంధు ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

# మోడీ వెంటే మేము

### సనత్ నగర్ మైనార్టీలకు అండగా మర్రి శశిధర్ రెడ్డి

### ఆయనతో మేము బీజేపీ లో చేరిక

### డబుల్ బెడ్రూమ్ లు అని చెప్పి తమకు నీడ లేకుండా చేశారు

### బీఆర్ఎస్ నేతలపై మైనార్టీల ఆగ్రహం

**సికింద్రాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** సబ్ కా సాత్.... సబ్ కా వికాస్... సబ్ కా విశ్వాస్... సబ్ కా ప్రయాస్... అని చెప్పే భారత దేశానికి దిక్సూచి అయినటువంటి ప్రధాని నరేంద్ర మోడీ కి బాసటగా తాము ఉంటామని సనత్ నగర్ నియోజకవర్గ మైనార్టీలు ప్రకటించారు. గత దశాబ్దాల కాలంగా తమ బాగోగులను పట్టించుకుంటున్న మర్రి శశిధర్ రెడ్డి యే తమ నాయకుడని, ఆయన అడుగుజాడల్లోనే నడుస్తామని, అంటూ సనత్ నగర్ సెగ్మెంట్ లోని బన్సీలాల్ పేట, అమీర్పేట డివిజన్ ల్లోని జీవైఆర్ కంపౌండ్ , బల్కంపేట కు చెందిన 30 మందికి పైగా మైనార్టీ ముస్లిం సోదరులు మాజీ మంత్రి, బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీ లో చేరారు. ఈమేరకు మర్రి శశిధర్ రెడ్డి వారి మెడలో కాషాయ శాలువాలు కప్పి, బీజేపీ లోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా బన్సీలాల్ పేట డివిజన్ లోని జీవైఆర్ నగర్ ప్రాంతానికి చెందిన పలువురు ముస్లిం సోదరులు మాట్లాడుతూ.... జీవైఆర్ డబుల్ బెడ్రూమ్ కాంప్లెక్స్ సమీపంలోని వక్ఫోర్డు స్థలంలో తమకు డబుల్ బెడ్రూమ్ ఇండ్లు కట్టిస్తామని మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ తమను నమ్మించారని, కాని ఏండ్లు గడుస్తున్నా..డబుల్ బెడ్రూమ్ ఇండ్ల ఊసే లేదని వాపోయారు. డబుల్ బెడ్రూమ్ ఇండ్ల కట్టిస్తారన్న టీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి తమ పాత ఇండ్లు కూల్చివేశామని, దాంతో అటు కొత్త ఇండ్లు రాక, ఇటు పాత ఇండ్లు లేక రెండికి చెడిన రేవడిలా తమ పరిస్థితి తయారైందని, నిలువ నీడ లేక ప్రస్తుతం అద్దె ఇండ్లల్లో ఉంటున్నామని వాపోయారు. ఇప్పటివరకు వక్ఫ్ బోర్డు వారు సదరు స్థలం ఇండ్ల నిర్మాణానికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే ఖబరస్తాన్ కు స్థలం ఇస్తామని కూడ మోసం చేశారని వారు బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల్లో టీఆర్ఎస్ ను ఎదుర్కొనే దమ్ము, సత్తా



ఒక్క బీజేపీ కి మాత్రమే ఉందని, అందుకే తాము బీజేపీ లో చేరుతున్నామన్నారు. కాంగ్రెస్ హాయంలో తమ బస్తీల్లో మర్రి శశిధర్ రెడ్డి మురికి కాల్వల నిర్మాణం, మంచినీటి సరఫరా లాంటి పనులు ఎన్నో చేశారని వారు గుర్తు చేశారు. బీజేపీ లో చేరిన వారిలో మహ్మద్ జాఫర్, మహ్మద్ హబీబ్, గౌసియా బేగం, జమిల్లా బేగమ్, మహ్మద్ ఇస్మాయిల్, మట్టబీ, సర్దార్ బీ, మహ్మద్ రఫీక్, మహ్మద్ అస్గర్, జరీనా బేగమ్, సుల్తాన్ బీ, నవీన శుక్లా, అనురాజ్ తివారీ, మహ్మద్ అసీఫ్, మహ్మద్ హుస్సేన్, ఖాసీం బేగమ్, మహ్మద్ యూసుఫ్, ముజీర్ హనీఫ్ , సీనియర్ నాయకుడు వెంకట్ రాజ్ తదితరులు ఉన్నారు.

## గుల్లపేట్ లో డా. బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

**జగిత్యాల డిసెంబర్ 13 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండలం గుల్లపేట్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం దళిత బందు పథకం ద్వారా మెడపట్ల లక్ష్మన్ కు మంజూరైన పూజ సెంట్రింగ్ వర్క్స్ షాప్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రతి ఒక్కరూ నడవాల నీ అన్నారు. దళితుల ఆర్థిక అభివృద్ధి కోసమే దళిత బంధు పథకం... దేశంలో ఎక్కడా లేని విధంగా బడుగు బలహీవర్గాల కోసం గురుకులాల ఏర్పాటు ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. కుల, మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు పరుస్తున్నామని అన్నారు. తెలంగాణ నూతన సచివాలయం పేరు అంబేద్కర్ పేరు అని ముఖ్యమంత్రి ప్రకటించారని అన్నారు. డబల్ బెడ్ రూం ఇండ్ల మంజూరు లో దళితులకు ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపీ రాజేంద్ర ప్రసాద్, ఏఎంసి ఛైర్మెన్ నక్కల రాధ రవీందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సర్పంచ్ తిరుపతి, ఎంపీటీసీ సురేందర్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు జాన్, సీనియర్ నాయకులు రాజీ రెడ్డి, బాలే శంకర్, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్



కమిటీ సభ్యులు దుమాల రాజ్ కుమార్,అంబేద్కర్ సేవా సమితి సభ్యులు భీమా రావు, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సురేందర్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, అంబేద్కర్ సంఘం సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

### సర్వసభ్య సమావేశంలో అభివృద్ధి పనులపై పలు తీర్మానాలు

జగిత్యాల 13 డిసెంబర్ (ప్రజామంటలు): పట్టణ ప్రజలు అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, బల్దియా ఛైర్పర్సన్ భోగ శ్రావణి కోరారు. మంగళవారం బల్దియా కార్యాలయంలో బల్దియా ఛైర్పర్సన్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. పట్టణ బల్దియా ఛైర్పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ మాట్లాడుతూ.... చివరి వార్డులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పట్టణ వార్డులు ప్రధాన సమస్య వుండేదని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సారధ్యంలో పట్టణ వార్డులు అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్నాయని తెలిపారు. జిల్లా కేంద్రంలో రోజు రోజుకు విస్తరిస్తున్న దృష్ట్యా పలు అభివృద్ధి కార్యక్రమాలపై బల్దియా కౌన్సిల్లో తీర్మానం చేసి కలెక్టర్ కు పంపించారు. ఈసందర్భంగా పలు తీర్మానాలు బల్దియా లో ప్రవేశ పెట్టడం జరిగింది. అందులో ముఖ్యంగా: 1. నూతన పట్టణ బల్దియా కార్యాలయంకు 2 ఎకరాల స్థలం కేటాయించడం. 2. బుడగ జంగాలు, గోత్రాల కులస్తులకు స్మశానవాటికకు 1 ఎకరాల స్థలం, 3. క్రిష్టియన్ లకు 4 ఎకరాలు, 4. హిందూ స్మశానవాటికకు 5 ఎకరాలు, 5. ముస్లింలకు 4 ఎకరాలు గా మొత్తం 15 ఎకరాలు కేటాయించాలని తీర్మానం ప్రవేశపెట్టారు. 6. ఆటోనగర్ కు 20 ఎకరాలు కేటాయింపు, 7. జిల్లా కేంద్రంలో పార్కింగ్ స్థలానికి 10 ఎకరాల స్థలం కేటాయించాలని బల్దియా సాధారణ సర్వసభ్య సమావేశంలో బల్దియా కార్యాలయంలో కౌన్సిల్ తీర్మానం ప్రవేశపెట్టారు. జిల్లా కేంద్రం రోజు రోజుకు అభివృద్ధి చెందుతున్న దృష్టిలో పెట్టుకొని గతంలో కంటే ప్రస్తుతం వార్డులు పెరిగి జగిత్యాల విస్తీర్ణంలో 48 వార్డుల్లో ఎక్కడికి అక్కడ చెత్త సేకరణకు 67 వాహనాలు ఏర్పాటు చేసి స్వచ్ఛ జగిత్యాలకు కృషి చేస్తున్నామని, మార్కెట్లు, రొడ్లు, పార్కులు, టౌన్ హాల్, డ్రైనేజీలు, బతుకమ్మ గట్లు, సెంట్రల్ లైట్స్ ఏర్పాట్లు చేసి మెరుగుపరిచామని పేర్కొన్నారు. పట్టణ పలు ప్రాంతాల్లో మట్టి రోడ్లును సిమెంటు రోడ్లుగా మారుస్తున్నామని, ఎన్నో ప్రభుత్వాలు మారిన జగిత్యాల పట్టణ అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చొరవతో జగిత్యాల పట్టణాన్ని అభివృద్ధి పనులు చేసుకుంటున్నామని తెలిపారు. మరి కొన్ని రోజుల్లో పట్టణాన్ని అన్ని వార్డుల్లో అభివృద్ధి చేస్తామని చెప్పారు. కౌన్సిల్ సభ్యులు విన్నవించిన పలు సమస్యలకు సత్వరమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబందిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.... పట్టణాభివృద్ధి గతంలో మెరుగ్గా అభివృద్ధి చేసుకున్నామని జిల్లా కేంద్రంలో తెలంగాణ అమరవీరుల స్థూపం ఏర్పాటు చేశామని త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. స్వామి వివేకానంద మినీ స్టేడియంలో పలు అభివృద్ధి పనులు చేశామన్నారు. మహిళా డిగ్రీ కళాశాలలో ఆడిటోరియం నిర్మాణం చేపట్టడంతో పాటు నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని కేసిఆర్ కాలనికి డ్రైనేజీ, సెప్టిక్ ట్యాంక్లు, కరెంట్, నీటి సదుపాయాల నిమిత్తం, మంత్రి ప్రశాంత్ రెడ్డి రూ. 25 కోట్లు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సీసీ రోడ్ల నిర్మాణం కోసం రూ.10 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. బల్దియా కార్యాలయంలో కంప్యూటర్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కె. సంతోష్ భార్య బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతుండగా బల్దియా ఛైర్పర్సన్ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి





తీసుకువచ్చారు. ఈసందర్భంగా వారి ఆర్థిక పరిస్థితి బాగాలేనందున ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే రూ.5 లక్షల ఎల్ఓసిధ మంజూరి చేయుటకు కృషి చేస్తానన్నారు. అలాగే స్వంతంగా రూ.50 వేలు ఇస్తానని ఎమ్మెల్యే తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు బల్దియా చైర్ పర్సన్, వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్ల మరియు కో-ఆప్షన్ సభ్యుల కృతజ్ఞతలు తెలిపారు. అలాగే బల్దియా ఛైర్పర్సన్ తో పాటు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యుల యొక్క డిసెంబర్-22 మాసం వేతనంను కె. సంతోష్ కు అందజేస్తామని ఏకగ్రీవముగా ప్రకటన చేశారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఇంచార్జ్ కమిషనర్ రాజేశ్వర్, అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జాతీయ స్థాయి హస్తకళా కళాకారుడు రాంమోహనా చారికి

## పెంబర్తి కళాకారుల ఘన సన్మానం

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** జనగామ జిల్లా పెంబర్తి హస్తకళాకారులు విశ్వకర్మ సాంస్కృతిక చైతన్య వేదిక గౌరవ అధ్యక్షులు కొల్లోజు శ్రీనివాసా చారి, రాష్ట్ర అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి అధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రముఖ హస్తకళాకారుడు రుద్రోజు రాంమోహనాచారి షష్టి పూర్తి సందర్భంగా మంగళవారం ఘనంగా





సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాంమోహనా చారిని భారీ సన్మాన పత్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పెంబర్తి హస్తకళలలో మొట్టమొదటి రాష్ట్ర అవార్డు 1983 సం.లో అందుకున్న రాంమోహనాచారి హస్తకళా వైభవానికి శ్రీకారం చుట్టారన్నారు. దేశవ్యాప్తంగా శతాధిక దేవాలయాల్లో రాంమోహనాచారి హస్తాలతో తయారైన వెండి, బంగారు తాపడ కళాకృతులు ప్రఖ్యాతి గాంచిన అనేక దేవాలయాలలో కొలువు దీరాయన్నారు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో అద్భుతమైన కళాకృతులు రాంమోహనాచారి పెంబర్తి హస్తకళలకు మరింత ప్రాశస్త్యం కలిగించాయని అన్నారు. ఎన్టీ రామారావు లాంటి ఎంద రో ప్రముఖులతో ఎన్నో సత్కారాలు పొందారన్నారు. శ్రీశైలం, వేములవాడ, భద్రాచలం, ధర్మపురి, బాసర సరస్వతీ మాత దేవాలయాల్లో రాం మోహనాచారి హస్తకళా ప్రతిభ నిత్యం చూపరులకు కనువిందు చేస్తున్నాయ న్నారు. పెంబర్తిలో 80వ దశకంలో క్రీడా,సాంస్కృతిక,సామాజిక కార్యక్రమాలు విరివిరిగా నిర్వహించి యువతలో స్ఫూర్తిని ఉత్సాహాన్ని ఇనుమడింప చేసారన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ లో స్థిరపడినా పెంబర్తి హస్తకళాకారులకు సహకారాన్ని అందిస్తూ అనేక సేవాకార్యక్రమాలకు చేయూనందిస్తున్న గొప్ప మానవతా వాది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సాంస్కృతిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు అయిలా సోమనర్సింహా చారి, ప్రధాన కార్యదర్శి కొండోజు రాజేష్ చారి, ప్రముఖ హస్తకళాకారులు అయిలా అనంతాచారి, కీర్తనాచారి, రంగు లక్ష్మణా చారి, బుచ్చయ్య చారి, పాండురంగా చారి,శివరామాచారిపాల్గొని రాంమో హనాచారి - భాగ్యరేఖ దంపతులకు షష్టి పూర్తి శుభాకాంక్షలు తెలిపారు.

### కొత్త రేషన్ కార్డులు

## వెంటనే జరీ చేయాలి

### ఉపాధి హామీ పథకం అమలు చేయాలి

**హుస్నాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** మంగళవారం హుస్నాబాద్ పట్టణంలోని 2వ వార్డులో ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన విలేఖరులతో పేద కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయినప్పటి నుండి పేదలకు రేషన్ కార్డులు, సవరణలు లేకపోవడం వల్ల రాష్ట్రంలో లక్షలాది మంది పేదలకు అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రభుత్వం వెంటనే అర్హులైన వారందరికి రేషన్ కార్డులు మంజూరు చేసి వివాహం



అయ్యి వెళ్లిపోయిన వారు రేషన్ కార్డుల్లో పేర్ల సవరణ, కొత్తగా పిల్లల పేర్లు మార్పులు చేర్పులు చేసి బియ్యం కోటాను వెంటనే మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్ కెసిఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పేద కూలీలకు ఉపాధి హామీ పథకం ద్వారా 2023 వచ్చే ఏడాది నుంచి మున్సిపల్ పట్టణ ప్రాంతాల్లో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు పనిని కల్పించేందుకు ఆదిశగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆలోచించాలని హుస్నాబాద్ పట్టణం మున్సిపల్ గా అయితే పట్టణంలో పేద ప్రజలు ఉండరా పాలకులకు పేద ప్రజలు కనబడడం లేదా ఓట్లప్పుడే ప్రజలు గుర్తుకొస్తారా? అంటు పాలకుల పనితీరుపై ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోతే భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో ప్రజలను చైతన్య పరిచేందుకు అవసరమైన ప్రజా ఉద్యమాలు నిర్వహించి ప్రభుత్వాన్ని స్తంభింప జేస్తామని గడిపె మల్లేశ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అయిలేని సంజీవరెడ్డి,భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు గూడ పద్మ, అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజు కుమార్,సిపిఐ మండల నాయకులు అయిలేని మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం హుస్నాబాద్ పట్టణ అధ్యక్షురాలు ఏలూరి స్వాతి, వార్డుకు చెందిన మహిళలు, వృద్దులు, యువతి, యువకులు తదితరులు పాల్గొన్నారు.

### రేపు రేణుకా ఎల్లమ్మ ఆలయ

## పునర్నిర్మాణ పనులు ప్రారంభం

సికింద్రాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు): పద్మారావునగర్ లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ దేవాలయ పునర్నిర్మాణ పనులను ఈనెల 15 గురువారం



ఉదయం 8 గంటల సుముహూర్తమున ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ ప్రెసిడెంట్ సాయిరామ్ చారి, సెక్రటరీ హరిచారి లు తెలిపారు. పద్మారావునగర్ వాసులు, ఆలయ భక్తులు ఈ కార్యక్రమానికి హజరై, అమ్మవారి కరుణ కటాక్షానికి పాత్రులు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జీ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఇటీవల మంత్రి తలసాని శ్రీనివాస్ ను కలిసి విజ్ఞప్తి చేయగా, వెంటనే స్పందించిన మంత్రి, ఆలయ పునర్నిర్మాణ పనులకు తన సొంత నిధులు ఇస్తానని హామినిచ్చారని పేర్కొన్నారు. మంత్రి తలసాని శ్రీనివాస్ కు, గుర్రం పవన్ కుమార్ గౌడ్ లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## గురుకుల పాఠశాల సమస్యలు
# పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి

**హుజూరాబాద్ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** హుజరాబాద్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పైన విచారణ చేసి శాఖపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మరియు గురుకుల పాఠశాల సమస్యలు పరిష్కరించాలని మంగళ వారం రోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం




జరిగింది. ప్రగతిశీల ప్రజాస్వామ్యం విద్యార్థి సంఘం పిడిఎస్‌యూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు అంగిడి కుమార్ మాట్లాడుతూ....డ్రైనేజీ మురికి నీరు హాస్టల్లోకి రావడంతో హాస్టల్లో ఉంటున్న విద్యార్థులు అనారోగ్యానికి గురి అవుతున్నారు మరియు 400 పైగా ఉన్నటువంటి విద్యార్థులకు మరుగుదొడ్లు సరిపోక చాలా అవస్థలు పడుతున్నారు మరియు బయట జరిగే ఫంక్షన్లలో మిగిలిన ఉన్నటువంటి అన్నని గురుకుల పాఠశాలలో ఉన్నటువంటి విద్యార్థులకు పెడుతున్నారు. దానివల్ల విద్యార్థులు అనారోగ్యాలకు గురి అవుతున్నారు. ఇంత జరిగినా ఈ సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ పైన శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకోవాలని మరియు గురుకుల పాఠశాల హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని అన్ని వసతులు ఉన్న భవనానికి బదిలీ చేయాలని మరియు సొంత భవనాలు నిర్మించాలని కలెక్టర్ కి వివరించడం జరిగింది. లేనిచో మేము చేసే ఆందోళన కార్యక్రమాలకు మీరే బాధ్యత వహించాల్సిందిగా వివరించడం జరిగింది.

# థై సొగసులతో కవ్వించింది

ఫ్యాషన్ చానెల్ చూసినట్టుందే అంటూ అల్లాడిపోయేంతగా యూత్ ని థై సొగసులతో కవ్వించింది ముంబై బ్యూటీ పూజా హెగ్డే. అందాల బుట్ట బొమ్మ మళ్లీ గుండెలు కొల్లగొట్టింది. తనదైన స్టైల్.. అల్ట్రా స్టైలిష్ లుక్ తో గుబులు పుట్టించింది. ప్రస్తుతం ఈ లేటెస్ట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. లైక్ లు క్లిక్ లతో సామాజిక మాధ్యమాలు హోరెత్తుతున్నాయ్. ఓవైపు సల్మాన్ భాయ్ తో లింకప్ వార్తల్లో నిలుస్తున్న ఈ బ్యూటీ మరోవైపు ఫ్యాషన్ ఈవెంట్లను అవార్డు వేడుకలను విడిచిపెట్టడం లేదు. తాను ఎక్కడ కనిపించినా ఆ వేదికకు ప్రధాన ఆకర్షణగా మారుతోంది. తాజాగా పూజా ఎంపిక చేసుకున్న డిజైనర్ మిరుమిట్ల గౌన్.. కుర్రకారు కళ్లలోకి వెలుగులు ప్రసరించింది. భాయ్ తో మూడు సినిమాల ఒప్పందం ఓవైపు ఫ్యాషన్ ఈవెంట్ల నడుమ మరోవైపు పూజా రకరకాల కారణాలతో హెడ్ లైన్స్ లోకి వస్తోంది. పూజా తన కోస్టార్ సల్మాన్ కి కేవలం స్నేహితురాలు మాత్రమే కాదు.. అంతకుమించి!! అనే గుసగుసలు ఓవైపు వినిపిస్తున్నాయి. ఇలాంటి పుకార్ల నడుమ మరో ఆసక్తికర విషయం బయటపడింది. తదుపరి రణవీర్ సింగ్ సరసన 'సర్కస్'లో కనిపించనున్న పూజా హెగ్డే 'కిసీ కా భాయ్ కిసీ కి జాన్' సహనటుడు సల్మాన్ ఖాన్ తో మూడు చిత్రాల ఒప్పందంపై సంతకం చేసిందని తెలిసింది. 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' ఈ జంటకు తొలి చిత్రం కాగా బ్యాక్ టు బ్యాక్ మూడు సినిమాలకు కలిసి పని చేసేందుకు సల్మాన్ ఖాన్ ఫిల్మ్స్ బ్యానర్ తో పూజా ఒప్పందం పూర్తయిందని గుసగుస వినిపిస్తోంది. సల్మాన్ 32 ఏళ్ల పూజాతో సన్నిహితంగా మెలగడంపైనా గుసగుసలు వైరల్ అవుతున్నాయి. అయితే ఆ ఇద్దరూ కేవలం స్నేహితులు మాత్రమేనని ఆన్ లైన్ లో వ్యాపిస్తున్న పుకార్ల సుడిగుండంలో చిక్కుకున్నారని ఒక సెక్షన్ అనుచరగణం వాదిస్తోంది. రిలేషన్ షిప్ పుకార్లు భాయ్ కి కొత్తేమీ కానప్పటికీ సోషల్ మీడియాలో ఒక సెక్షన్ ఫాలోవర్స్ ఈ పరిణామాన్ని స్వాగతించడం లేదు. భాయ్ గతంలో బాలీవుడ్ లో చాలా మంది కథానాయికలకు గురువుగా ఉన్నాడు. ఎందరికో లైఫ్ నిచ్చాడు. ఇప్పుడు పూజాతోను అదే బంధం కొనసాగుతోంది. భవిష్యత్ ప్రాజెక్ట్ ల కోసం పూజా సల్మాన్ తో చేతులు కలపడంతో ఎఫైర్ ఆరోపణలు చుట్టుముట్టాయంటూ విశ్లేషిస్తోంది. సల్మాన్ గతంలో తన డేటింగ్ లైఫ్ గురించిన పుకార్లను ధృవీకరించలేదు లేదా తిరస్కరించలేదు. ఇప్పుడు కూడా అదే పంథాను అతడు కొనసాగించే అవకాశం ఉంది.కిసీ కా భాయ్ కీ జాన్ ఒక అందమైన ఫ్యామిలీ డ్రామా. ఫర్హాన్ సామ్జీ దర్శకత్వం వహిస్తున్నారు. ఈద్ 2023 కానుకగా థియేటర్లలో ఈ సినిమా విడుదల కానుంది. పూజా కెరీర్ మ్యాటర్ కి వస్తే.. కిసీ కా భాయ్ కిసీ కీ జాన్ కంటే ముందు పూజ రణవీర్ సింగ్ సరసన 'సర్కస్'లో కనిపిస్తుంది. మరోవైపు సల్మాన్ 2023లో ఈద్ విడుదలతో పాటు 'టైగర్ 3'పైనా దృష్టి సారించారు. జనవరిలో థియేటర్లలోకి రానున్న షారుఖ్ ఖాన్ 'పఠాన్'లో కూడా సల్మాన్ అతిథి పాత్రలో కనిపిస్తాడు.

# చిక్కిపోయిన రకుల్ ప్రీత్

ప్రస్తుతం తెలుగులో పెద్దగా ఆఫర్స్ లేని రకుల్ ప్రీత్ హిందీలో తాజాగా ఛత్రివాలి అనే ఓ బోల్డ్ సినిమాను చేసింది. ఆ మధ్య ఈ సినిమాకు సంబంధించి ఫస్ట్ లుక్ కూడా విడుదలై మంచి రెస్పాన్స్‌ను దక్కించుకుంది. ఈ సినిమాలో రకుల్ కండోమ్ క్వాలిటీ చెక్ చేసే పాత్రలో నటిస్తోంది. ప్రముఖ నిర్మాత రోనీ స్క్రూవాలా నిర్మించారు. ఇక ఈ చిత్రం విడుదలపై మరో అప్ డేట్ వచ్చింది. ఈ సినిమా డైరెక్ట్‌గా %ుు%లో స్ట్రీమింగ్ కానుందని అధికారిక ప్రకటన విడుదలకానుంది. ఈ సినిమా జీ5 ఓటీటీలో జనవరి 20న స్ట్రీమింగ్ కానుందని సమాచారం. చూడాలి మరి ఈ సినిమా ఎలాంటి రెస్పాన్స్‌ను దక్కించుకోనుందో.. అది అలా ఉంటే రకుల్ ప్రీత్ సింగ్ పరిస్థితి ఏం బాగాలేదని అంటున్నారు. ప్రస్తుతం అవకాశాల్లేక ఆమె సతమతవ ౹వుతున్నారని తెలుస్తోంది. దీంతో రెమ్యూనరేషన్ ఓ వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.



విషయం ఏమంటే.. రకుల్ రెమ్యూనరేషన్ విషయంలో కాస్త సడలింపు ఇచ్చారట. ఒక్కసారిగా కాకుండా.. రోజురోజుకు.. అంటే డైలీ పేమెంట్స్ విధానంలోకి వచ్చారట. ఒకప్పుడు హీరోయిన్‌గా నటించడానికి ఆమె ఒక్కో సినిమాకు కోటి 50 లక్షల వరకు అందుకున్నారట. కాగా ప్రస్తుతం డైలీ పేమెంట్స్ విధానంలో భాగంగా.. రోజుకు మూడు లక్షలు వరకు తీసుకుంటున్నారట రకుల్.. అయితే ఈ విషయంలో అధికారిక సమాచారం తెలియాల్సి ఉంది. ఇక రకుల్ ప్రస్తుతం తెలుగులో ఎలాంటి సినిమాలు చేయడం లేదు. రకుల్ ప్రీత్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. తెలుగుతో పాటు అటు హిందీలోను తన సత్తాను చాటుతున్నారు. అందులో భాగంగా అక్కడ పలుచిత్రాల్లో హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఆమె తాజాగా అక్కడ అజయ్ దేవగన్, సిద్ధార్థ్ మల్హోత్రా ప్రధాన పాత్రలో వచ్చిన థాంక్ గాడ్‌లో నటించారు. ఈ సినిమా ఆ మధ్య విడుదలై పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక వీటితో పాటు ఓ తమిళ సినిమా, మరో హిందీ సినిమాలో నటిస్తున్నారు. రకుల్ నటించిన మరో లేటెస్ట్ సినిమా రన్ వే 34. ఈ సినిమా తాజాగా విడుదలై పెద్దగా ఆకట్టుకోలేకపోయింది. ఇక అది అలా ఉంటే రకుల్ తాజాగా తన సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు.

# గాజులబండ భౌద్ధ క్షేత్రం కాపాడండి

**చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ డిసెంబర్ 13 (ప్రజామంటలు):** రానున్న రోజుల్లో ప్రభుత్వం బౌద్ధ స్తూపాల రక్షణకు చర్యలు తీసుకోక పోతే పూర్తిగా కనుమరుగయ్యే ప్రమాదం ఉందని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్ అన్నారు. ఇటీవల సూర్యాపేట జిల్లా నాగారం మండలం , ఈటూరు గ్రామ శివారులో ఉన్న గాజుల బండ బౌద్ధ క్షేత్రాన్ని సందర్శించారు. ఈ విషయాలను జనగామలో రత్నాకర్ రెడ్డి విలేఖర్లకు వివరించారు. తెలంగాణాలో కొత్త జిల్లాలో ఏర్పడటం మూలంగా భౌద్ధ స్థూపాలున్న ఫనిగిరి, తిర్మలగిరి , గొల్లపల్లి, పర్యటించేలా పాఠశాలలకు,ప్రజలకు తెలిసేలా, పర్యాటక శాఖ రూట్ మ్యాప్ తయారుజేయాలి.

**గాజులబండ ప్రాముఖ్యత :**

గాజులబండను స్థానికులు గాజులబోడు లేదా లింగమంతుల గుట్ట అంటారు.గాజులబండ తిరుమలగిరికి 6 కి.మీ. దూరంలోను, ఫణిగిరికి 5 కి.మీ. దూరంలో ఉంది. తిర్మలగిరి నుండి 4 కిలో మీటర్ల దూరం వెలితే ఎస్సారెస్పీ కాలువ ఎదురు పడుతుంది. కాలువ మీదుగా కుడివైపు మలుపు తీసుకొని 2కి.మీ.ల దూరం వెలితే గాజులబండ గుట్ట కనిపిస్తుంది. ఈ











నాగారం, గాజుల బండ (ఈటూరు), అర్వపల్లి, వర్ధమానుకోట, చాడ మొదలైన గ్రామాలు సూర్యాపేట జిల్ల పరిధిలోకి వచ్చాయి. దీంతో సూర్యాపేట భౌద్ధ స్థూపాల జిల్లా అయ్యింది . ఇప్పటికే తిర్మలగిరి బౌద్ధస్థూపం సంపూర్ణంగా కనుమరుగైంది. ఫనిగిరి మినహా ఇతర భౌద్ధ క్షేత్రాలన్నీ సమీప గ్రామ ప్రజలకు, స్థానికులకు సైతం తెలియని దుస్థితి నెలకొంది. ఇందులో గాజుల బండ బౌద్ధ స్థూపం రోజు రోజుకు ధ్వంసం అవుతున్నది. స్తూపం మధ్యలో గుప్త నిధుల త్రవ్వకాలు జరిగాయి. స్థూపంపై చెట్లు పెరుగుతున్నాయి. గాజులబండ గుట్టను అన్ని వైపులా తొలిచి వేస్తున్నారు. దీంతో కొత్త రాతి యుగం నాటి శిలా యుగం నాటి ఆది మానవులు రాతి పనిముట్లను నురుకున్న జాడలు కనుమరుగవుతున్నాయి. పర్యటక శాఖ ఏర్పాటు చేసిన బోర్డ్ పడేశారు. స్థూపానికి ఉపయోగించిన ఇటుకలు గుట్టకు అన్ని వైపులా ముక్కలు ముక్కలై పడి ఉన్నాయి.

**గాజులబండ అంటే చిరునామా చెప్పరు.**

**లింగమంతుల గుట్ట అంటే చెబుతారు.**

అక్కడికి వెళ్ళడానికి రోడ్డు సౌకర్యం ఏర్పరచాలి. బౌద్ధ స్థూపం పైకి ఎక్కకుండా ఉండడానికి రక్షణ చర్యలు తీసుకోవాలి. ప్రసార సాధనాల ద్వారా గాజుల బండ చరిత్ర ప్రాముఖ్యతను తెలియజేయాలి. భౌద్ధ క్షేత్రాలన్నీ ఒకే రోజున గుట్టపైన 1970-71లో రాష్ట్ర పురావస్తు శాఖవారు పి.ఆర్. మూర్తి ఆధ్వర్యంలో జరిపిన చిన్నపాటి త్రవ్వకాలలో ఇటుకలతో కట్టిన స్తూపం, చైత్యం, విహారాలు బయల్పడ్డాయి. రెండు దశల్లో కట్టిన స్థూపం- మొదటి దశ (శాతవాహనుల కాలం క్రీ.పూ. 1వ శతాబ్ది)లో సైజు చిన్నగా ఉండగా, క్రీ. శ. 3వ శతాబ్దిలో ఇక్ష్వాకుల కాలంలో దాన్ని పెద్దగా చేసి, బండి చక్రం ఆకారంలో మధ్యలో కుండ చుట్టూ 16 ఆకులతో నిర్మించబడింది. ఇక్ష్వాకుల కాలం ప్రత్యేకత అయిన ఆయక వేదికలు లేకపోవడం గమనించాల్సిన విషయం. ధర్మచక్రం, లతలు, పద్మాలు చెక్కిన సున్నపురాతి శిల్పాలు అనేకం యొక్కడ లభించాయి. వీటితోపాటు అనేక జంతువుల 46 బొమ్మలు చెక్కిన స్టక్కో బొమ్మలు లభించాయి. 17 ఎనిమిది గదులున్న విహారం కూడా యిక్కడ 47 బయటపడ్డది, ఏనుగు, ఉజ్జయినీ గుర్తులున్న శాతవాహనులు, సీసపు నాణేలు, రాగి కొక్కెం, స్తూపం, శ్రీవత్సం, శంఖం, బొమ్మలుచెక్కిన చిన్నపాలరాతి ఫలకం, మెరిసే నల్లరంగు మట్టి మూకుళ్ళు లభించాయి. పరిశీలించగా ఈ స్థూప చైత్య విహారాలు క్రీ.పూ. ఒకటో శతాబ్ది నుండి క్రీ.శ. 3,4, శతాబ్దాల వరకు కొనసాగి తర్వాత ఆదరణ కోల్పోయాయని చెప్పవచ్చునని రత్నాకర్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

# సమంత లాగే నేనూ...

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం మయోసైటిస్‌తో బాధపడుతోంది. కొన్ని రోజుల క్రితమే ఈ విషయాన్ని బయటపెట్టి అందరికీ షాక్ ఇచ్చింది సామ్. ఆటో ఇమ్యూన్ సమస్య కారణంగా వచ్చే ఈ వ్యాధి వల్ల కండరాల నొప్పులు తీవ్రంగా ఉంటాయి. కొన్నిసార్లు కదల్లేని పరిస్థితి కూడా తలెత్తుతంది. ఆటో ఇమ్యూన్‌తో పాటు వైరస్‌ల ప్రభావం, అతిగా మందులు వాడడం వల్ల మయోసైటిస్ వస్తుంది. దీని కోసం కేరళ ఆయుర్వేద చికిత్స కూడా తీసుకుంటోంది సామ్. కాగా సామ్ తర్వాత మరో టాలీవుడ్ నటి కల్పికా గణేశ్ కూడా మయోసైటిస్‌తో బాధపడుతున్నట్లు తెలిపి షాక్ ఇచ్చింది. తాజాగా తాను కూడా మయోసైటిస్ వ్యాధితో పోరాడినట్లు రంగం ఫేమ్ హీరోయిన్ పియా బాజ్‌పేయ్ తెలిపింది. 'సమంత పరిస్థితిని అర్థం చేసుకోగలను. ఎందుకంటే నేను కూడా గతంలో మయోసైటిస్ బారిన పడ్డాను. చికిత్స లేని వ్యాధి బారిన పడితే వాళ్ల మానసిక స్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోగలను. దీని గురించిన ఆలోచనలు కూడా చాలా భయానకంగా ఉంటాయి. మనం వాడే మందులు దీనిని అదుపులో మాత్రమే ఉంచుతాయి' '2016లో అనుకుంటా.. ఒకసారి నా పాదంలో వాపు గమనించాను. జిమ్‌లో ఏదైనా దెబ్బతగిలిందేమో అనుకున్నాను. కానీ మరుసటి రోజు నిద్ర లేచే సరికి మరో పాదంలో కూడా వాపు వచ్చింది. కూర్చోలేక నిలబడలేక నొప్పితో విలవిల్లాడిపోయాను. వెంటనే డాక్టర్ వద్దకు వెళ్లాను. ఈ వ్యాధి గురించి మొదట డాక్టర్ నాకు అర్థమయ్యేలా చెప్పడానికి ప్రయత్నించారు. దీంతో నేను మొదట్లో భయపడలేదు. అయితే ఎప్పుడైతే ఆన్‌లైన్లో మయోసైటిస్ దాని లక్షణాలు, ఎఫెక్ట్ గురించి చదివానో పూర్తిగా భయపడిపోయాను. అప్పటికి నేను ముంబైలో ఒంటరిగా ఉన్నాను. భయపడతారేమోనని మా కుటుంబ సభ్యులకు కూడా ఈ విషయాన్ని తెలియజేయలేదు. ఢిల్లీలోని ఎయిమ్స్‌కు వెళ్లి మరోసారి పరీక్షలు చేయించుకున్నాక నాకు మయోసైటిస్ ఉందని నిర్ధారణ అయ్యింది. దీంతో నేను భయపడిపోయాను. భవిష్యత్‌లో ఏం జరుగుతుందోనని మనసులోనే కుమిలిపోయాను. అయితే ముంబైలో ఉండి చికిత్స తీసుకున్నా. సమంతకు మయోసైటిస్ ఉందని తెలియగానే



చాలా బాధపడ్డాను. ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను' అని చెప్పుకొచ్చింది పియా బాజ్‌పేయి పేర్కొంది. నిన్ను కలిశాక తో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన పియా బాజ్‌పాయ్ జీవా హీరోగా నటించిన రంగం తో మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆతర్వాత బ్యాక్‌బెంచ్ స్టూడెంట్, దళం ల్లో నటించి తెలుగు ప్రేక్షకులకు మరింత చేరువైంది. ప్రస్తుతం తమిళ్,మలయాళ ల్లో నటిస్తూ బిజీగా ఉంటోంది.

# తెలుగు రాష్ట్రాల్లో అవతార్ 2 హంగామా

ప్రపంచ వ్యాప్తంగా సినీ ప్రేమికులు వేయికళ్లతో ఎదురుచూస్తోన్న అవతార్ 2 (ది వే ఆఫ్ వాటర్) మరో మరో రెండు రోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. శుక్రవారం (డిసెంబర్16) ఈ విజువల్ గ్రాండియర్ థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. 250 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ చిత్రంలో ప్రతి ఫ్రేమ్ ఒక అద్భుతం అంటున్నారు మేకర్స్. జేమ్స్ కామెరూన్ డైరెక్షన్ లో ప్రపంచం లో మొదటిసారిగా అండర్ వాటర్ మోషన్ క్యాప్చర్ టెక్నిక్ ని ఈ అవుతార్ సీక్వెల్లో వాడారు. దీనికోసం 34



లక్షల లీటర్ల నీటి తో ఒక పెద్ద పూల్ క్రియేట్ చేసి అందులో చిత్రీకరించారు. ఈ చిత్రీకరణ కోసం సోని ఒక సరికొత్త కెమెరా ని తీసుకొచ్చింది. అవతార్ పార్ట్ వన్ చూసిన ప్రేక్షకులు అదే ఎక్స్‌పెక్టేషన్స్‌తో ఈ సీక్వెల్ కోసం వెయిట్ చేస్తున్నారు. ఇప్పటికే అడ్వాన్స్ బుకింగ్ కూడా పూర్తయ్యాయి. ఈ హాలీవుడ్ మూవీ ఇంగ్లిష్, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అవతార్2 విడుదల కానుంది. ఇదిలా ఉంటే విజయవాడ నగరంలో శైలజ థియేటర్లో ముంబై నుంచి ఈ కోసం ప్రత్యేకించి ఒక స్క్రీన్ ని తీసుకొచ్చారు..2.6 గైన్ నుండి 3.8 గైన్ స్క్రీన్ గా అప్డేట్ చేశారు శైలజ థియేటర్ నిర్వాహకులు. ఈ అవతార్ ని ఇలాంటి స్క్రీన్ లో చూస్తే మంచి థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్ వస్తుందని శైలజా థియేటర్ నిర్వాహకులు అంటున్నారు. ప్రమోషన్ లో భాగంగా అవతార్ వేషధారణతో వేసిన అవతారం చూపరులను ఆకట్టుకుంటుంది. కాగా జేమ్స్ కామెరూన్ దర్శకత్వం వహించిన అవతార్ 2009లో విడుదలైంది. ఇందులో జో సల్దానా, సామ్ వర్తింగ్టన్, సిగౌర్నీ వీవర్, లాజ్ అలోన్సో నటించారు. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా కనీవినీ ఎరుగని కలెక్షన్లు సాధించింది. ఇప్పుడు దీనికి కొనసాగింపుగానే అవతార్ 2 (ది వే ఆఫ్ వాటర్) రిలీజ్ కానుంది

## 'ఆర్ ఆర్ ఆర్' పై
# శేఖర్ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు!

ఆర్ ఆర్ ఆర్' చిత్రాన్ని అస్కార్ బరిలో దించేదుకు రాజమౌళి ఎంతలా శ్రమిస్తున్నాడో చూస్తునే ఉన్నాం. భారత్ నుంచి నామినేట్ చేయకపోయినా...జనరల్ కేటగిరి విభాగంలో రేసులో దించి సక్సెస్ దిశగా అడుగులేస్తున్నారు. ఆస్కార్ ముందు బహుకరించే అవార్డులు అందుకుంటూ ఆస్కార్ పై అంచనాలు అంతకంతకు పెంచేస్తున్నారు. ఈ అవార్డులు అం దుకున్న వారంతా ఆస్కార్ అవార్డు విన్నర్లగా నిలిచిన వారే. దీంతో రాజమౌళి ఆస్కార్ అందు కుంటాడని అభిమాను ఆశలు రెట్టింపు అవుతున్నాయి. ఆర్ఆర్ ఆర్ ఆర్ ఆస్కార్తో ఇండియాకి తిగిరి రావాలని అభిమానులు సహా ప్రేక్షకులంతా పూజలు చేస్తున్నారు. ఇలా ఓవైపు రాజమౌళి శక్తి వంచన లేకుండా కృషి చేస్తుంటే? మెచ్చుకోక పోగా పనిగట్టుకుని విమర్శించే వాళ్లెంతో మంది. యుద్ధం చేతగాని వాడే ధర్మం గురించి మాట్లాడుతాడు అని ఓ సినిమాలో డైలాగ్ లా చేతగాని వాళ్లంతా ఆర్ఆర్ఆర్‌ని ఎలా డీగ్రేడ్ చేయాలా ? అని కంకణం కట్టుకుని కూర్చున్నారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఓ రాయి వేసి వెళ్తున్నారు. ముఖ్యంగా బాలీవుడ్...కోలీవుడ్ నుంచి కొందరైతే ఆర్ ఆర్ ఆర్ విషయంలో కుచించకుపోతున్నట్లే కనిపిస్తుంది. ఈ నేపథ్యంలో తాజాగా బాలీవుడ్ దర్శకుడు శేఖర్ కపూర్ ఆర్ ఆర్ ఆర్ ని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. బాలీవుడ్ విమర్శకులకు ఆయన సమాధానం ఓ చెంపు పెట్టులా నిలిచింది. 'ఆర్ ఆర్ ఆర్' ని బెస్ట్ పిక్చర్స్ విభాగంలోనే అవార్డుకి ఎంపిక చేయాలని..నాన్ ఇంగ్లీష్ విభాగంలో కాదని అభిప్రాయపడ్డారు. దీంతో కొంత మంది బాలీవుడ్ ఉద్దండులు నోట్లో పచ్చి వెలక్కాయ పడినట్లు అయింది. డైరెక్టర్ గా రాజమౌళి పనితనాన్ని ప్రశంసించకపోయినా ఆర్ ఆర్ఆర్ రూపంలో బయట పెట్టిన ఆయన వ్యాఖ్యలకు కొంత మందికి సౌండ్ లేదు. పరోక్షంగా రాజమౌళిని చూసి మనోళ్లు కొంతైన నేర్చు కోవాలని చెప్పకనే చెప్పినట్లు అయింది. అమెరికాలో స్థిరపడిన ఆ బాలీవుడ్ ఉద్దండుడు శేఖర్ కపూర్ వ్యాఖ్యలపై ఎలా రియాక్ట్ అవుతాడో చూడాలి.

# జాన్వీ అందాల వెలుగులు

అతిలోక సుందరి శ్రీదేవి కూతురు జాన్వీ కపూర్ సినిమాలతో కంటే కూడా ఫొటో షూట్స్ తో ఎక్కువ పాపులారిటీ దక్కించుకుంది. బాలీవుడ్ లో వరుసగా సినిమాల్లో నటిస్తున్న జాన్వీ కి ఇప్పటి వరకు కమర్షియల్ గా ఏ ఒక్క సినిమా తో కూడా సక్సెస్ దక్కలేదు. హీరోయిన్ గా జాన్వీ కపూర్ కు వస్తున్న గుర్తింపు కంటే కూడా ఫొటో షూట్స్ తోనే ఎక్కువ అనడంలో సందేహం లేదు. తాజాగా జాన్వీ కపూర్ మాల్దీవ్స్ లో హాలీడేస్ ను ఎంజాయ్ చేస్తోంది. స్నేహితులు మరియు సన్నిహితులతో కలిసి అక్కడ



విహార యాత్రలో ఉన్న ఈ అమ్మడు అక్కడ నుండి ఫొటో షూట్స్ తో అందాలు ఆరబోసి తన అభిమానులకు షేర్ చేస్తూనే ఉంది.. ఎప్పటిలాగే తన ఫొటోలతో వైరల్ అవుతూనే ఉంది.తాజాగా జాన్వీ షేర్ చేసిన ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి. ముద్దుగుమ్మ జాన్వీ కపూర్ అందాల ఆరబోత కు మాల్దీవ్స్ లో ఉన్న చిమ్మ చీకటిలో కూడా వెలుగులు విరజిమ్ముతున్నట్లుగా అందంగా ఉంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. మినీ షార్ట్ వేసుకుని నడుము నాభి అందాలను చూపిస్తూ పర్పుల్ కలర్ టాప్ ధరించిన జాన్వీ కపూర్ లుక్ అదిరింది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. జాన్వీ కపూర్ ఇన్నాళ్లు బాలీవుడ్ సినిమాలకే పరిమితం అయ్యింది. హిందీ సినిమాలు మరియు వెబ్ సిరీస్ లో మాత్రమే నటిస్తూ ఉన్న ఈ అమ్మడు సౌత్ ఇండియన్ సినిమాల్లో నటించేందుకు ఓకే చెప్పింది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం రామ్ చరణ్ హీరోగా బుచ్చి బాబు దర్శకత్వంలో రూపొందబోతున్న సినిమాలో జాన్వీ కపూర్ ను హీరోయిన్ గా నటించేందుకు ఓకే చెప్పిందట. ముందు ముందు టాలీవుడ్ లో జాన్వీ కపూర్ చాలా సినిమాలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఎన్టీఆర్ సినిమాలో కూడా జాన్వీ కపూర్ నటించే అవకాశం ఉందంటూ గతంలో వార్తలు వచ్చాయి. కానీ రామ్ చరణ్ సినిమాకు జాన్వీ ముందు కమిట్ అయ్యిందనే వార్తలు వస్తున్నాయి.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com